శ్రీ చిరుమామిళ్ల-లక్ష్మీనారాయణప్రసాద్ గారు, బి.ఏ



తురగా-వేంకటాచలముగారు, బి.ఏ.

శ్రీ

సరోజిని

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ....
విభాగ సంఖ్య ....

శ్రీమాలతీవసంతాది గ్రంథకారులును గుంటూరు డిప్యూటీ కలెక్టరువారి
కచ్చేరీ హెడ్‌క్లర్కును నగు

తురగా వేంకటాచలము బి. యే. గారిచే

రచియింపఁబడి

గుంటూరు వాణీ ముద్రాక్షరశాలలో
ముద్రింపఁబడియె

మొదటికూర్పు 1,000 ప్రతులు.

గుంటూరు.

దీనివెల రు 0-12-0.

కాపీరైటు రిజిష్టర్డు.

1910.

శ్రీ

సర్వోజ్జిని
శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ....
[illegible] సంఖ్య ....

శ్రీమాలతీవసంతాది గ్రంథకారులును గుంటూరు డిప్యూటీ కలెక్టరువారి
కచ్చేరీ హెడ్‌క్లర్కును నగు

తురగా వేంకటాచలము బి. యే. గారిచే

రచియింపఁబడి

గుంటూరు వాణీ ముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడియె

మొదటికూర్పు 1,000 ప్రతులు.

గుంటూరు.

దీనివెల రు 0-12-0.

కాపీరైటు రిజిస్టర్డు.

1910.

ముచ్చటయ్యెలేఁబైరున
నచ్చుపువర్షంబుమాడ్కి ♦ నయ్యెన్నాకున్॥

సీ॥ ఈవిధమున గౌర ♦ వింపంగఁగడచిన
యక్టోబరునెలయం ♦ దఖిలహర్ష
మేఁబొందియపుడు ప ♦ రీక్షాసమయమహాటఁ
బ్రారంభమునుఁజేయ ♦ వలనుపడక
మాసాంతమందు స ♦ మారంభము నొనర్ప
నుద్యమింపఁగను ను ♦ ద్యోగవశత
వంగవ్రోల్పోవంగఁ ♦ బనివడెనాకప్డు
గాని శ్రీకృష్ణుని ♦ కరుణచేత
మరల గుంటూరికే ♦ మార్చిరియంత న
వంబరుతొమ్మిది ♦ వచ్చెనప్డు
ప్రారంభమునుఁజేసి ♦ పదపడి నేముఁగిం
చితిడిశంబరునెల ♦ చేరఁగానె

గీ॥ యంతరాయంబు లింకనే ♦ మగునొయంచు
నడరినారాయణప్రసా ♦ దాఖ్యుడప్పు
డచ్చువేయించె బాగుచే ♦ యక స్వకీర్తి
ధరణివెలయంగ నాచంద్ర ♦ తారకముగ॥

చ॥ సరసుఁడమూల్యసద్గుణవి ♦ శాలుఁడు శాంతుఁడురాజబాంధవ్రా
త్రుఁడును మిత్రమానసల ♦ తానవకమ్రవసంతుఁడున్ గళా
కరుఁడును నాప్రసాద సఖు ♦ గారవమారఁగఁ గృష్ణుఁడొ ముతన్
జిరతరసౌఖ్యభోగముల ♦ శేషయశస్సునుఁగూర్చుచున్ గృపన్॥

గీ॥ పానకములోని పుల్లలా ♦ వలకుఁద్రోసి
నలుసులనునేరి మధురపా ♦ నకముఁగ్రోలు
నరసులట్టులు దోషలే ♦ శములవిడిచి
రసమునేక్రోలుఁడీ కవి ♦ ప్రవరులిందు।

గుంటూరు,
20—1—1910.

ఇట్లు పండిత విధేయుఁడు,
తురగా వేంకటాచలము

పీఠిక.

విద్వత్కవివరులారా! మాన్యులారా!

నేనీ సరోజినీనాటకమును నాంగ్లేయ మహాకవియగు షేక్స్పియరుకృతమగు "యాజ్ యు లైకిట్" (As you like it) అను నొక సరసనాటకమును గథాసూత్రముగాఁగొని మనదేశపద్ధతులకును నభిప్రాయములకును ననుగుణముగాఁ గథనుమార్చి వ్రాసినాఁడను. దీనికిఁ బూర్వజమై యెనిమిదేండ్ల క్రిందట నాచే వ్రాయఁబడి 1908 వ సంవత్సరమునఁ బ్రకటీకృతమైన మందారవిజయమువలెఁగాక యీ నాటకము శుభలగ్నమున జన్మించుటచేఁ గాఁబోలు సద్యస్స్ఫూర్తితో దేశమునఁ బ్రకాశించు నోమునోచుకొనెను. ఇది 1909 వ సంవత్సరము నవంబరు 9 వ తేదీని నాచేఁ బ్రారంభింపఁబడి యస్మత్పరమాప్తులును రాజబంధువులును బ్రొబేషనరీ డిప్యూటీ తహశ్శీలుదారును నగు శ్రీ చిరుమామిళ్ళ లక్ష్మీనారాయణ ప్రసాదము బి. యే గారి యమితప్రోత్సాహముచే డిశంబరు 1 వ తేదీని ననఁగా నిరువదిమూఁడు దినములకు ముగింపఁబడి యానెలలోనే ముద్రాపణమున కీయఁబడియె. ఉత్సాహశక్తివలనఁ గదా యింతటి స్వల్పకాలమున నొకనాటకమును వ్రాయఁగలిగితినను సంతోషము మనస్సున నుప్పొంగినను నింతకుమున్ను పెక్కేండ్లు వృథాకాలయాపనముఁ జేసితినను విచారముకూడఁ బొడసూపినది. ధనవంతులును రసజ్ఞులునగు నిట్టి ప్రోత్సాహకారకులు శూన్యమైనందుననే యాంధ్రభాషాకన్యక క్రమక్రమముగా క్షీణించుచున్నదను నింకొక విచారముగూడ దీనికిఁదోడయ్యె. అయినను గతజలసేతుబంధనమువలనఁ బ్రయోజనములేదు గనుక భాషాభివృద్ధికై విద్వత్కవిసత్తములఁ బ్రోత్సాహపఱచు నాసక్తి ధనవంతులును బ్రాజ్ఞులునగు రసజ్ఞులమనస్సుల నంకురింపఁజేయ సదా భగవంతుని బ్రార్థించెదను. మఱియుఁ బాఠకులకుఁ గథావస్తువు సుబోధమగునటులఁ గ్లుప్తముగా నీక్రింద నుదాహరించెదను.

ప్రథమాంకము.

రాధికాపుర సామంతప్రభువగు ధృతకీర్తి జ్యేష్ఠపుత్రుఁడగు కలహంసుఁడు దనతండ్రి వ్రాసిన మరణశాసనపద్ధతులకు భిన్నముగాఁ దనసోదరుఁడైన ప్రభాకర కళానిధుల కేమియు భాగ మొసఁగకుండుటకై దురాలోచనలు సేయుటయు గృహారామమందున్న తనకనిష్ఠ సోదరుఁడగు ప్రభాకరునిఁ గలిసికొని యాతనిఁ దూలనాడి వంచింపఁబడుటయుఁ బిదపఁదన దుర్గతికిఁజింతించి యప్పటిమహారాజగు ధనవర్మచేతఁ గల్పింపబడిన మల్లయుద్ధమునందుఁ దనతమ్మునిఁ జంపింపనుద్యమించి రుద్రమల్లుఁడను మల్లుని పైనాతనిఁ బురికొల్పుటయుఁ దనతమ్ముఁడద్దాని కంగీకరించి మల్లయుద్ధమునందు మల్లునిఁజంపుటయుఁ దమ్ముఁడగు ధనవర్మచేఁ బదభ్రష్టుఁడై యరణ్యములందున్న కీర్తివర్మ మహారాజుగారి పుత్రికయు ధనవర్మచేఁ జెఱఁ బెట్టఁబడియున్న లతాంగియునగు సరోజినిని మల్లయుద్ధమున సౌధముపైఁ జూచి ప్రభాకరుఁడు మోహించుటయు నాసరోజినియుఁ బ్రభాకరుని మోహించి వెడలిపోవునపుడు ముక్తాహారమును నొడిలోవైచి పోవుటయునను కథ గలదు.

ద్వితీయాంకము.

సరోజిని తన ప్రాణసమానయు ధనవర్మ పుత్రికయునగు కమలినితోఁ బ్రభాకరునిఁగూర్చి ముచ్చటించుచుండ ధనవర్మ ప్రవేశించి సరోజినిపై దేశబహిష్కరణాజ్ఞవిధించుటయు నట్లుచేయవలదని కమలిని దండ్రినిఁ బ్రార్థించుటయు దానికాతఁడంగీకరింపమి సరోజినిపురుషవేషముఁ దాల్చి కమలినితో రాచనగరువిడిపోవుటయు మల్లయుద్ధమునందు జయించెనను నసూయచేఁగలహంసుఁడు ప్రభాకరునిఁజంపింప గృహమునందుఁ బ్రయత్నములుసేయుచుండుట కృతజ్ఞసేవకుండగు సారంగుఁడు తెలిసికొని యన్ననుఁజూడ నింటిలోపలకుఁ బోఁదలంచివచ్చిన ప్రభాకరుని వారించి యుద్ధమునుఁగలిసి యరణ్యములకుఁబోవుటయు ధనవర్మ తనకూతురు కమలినిఁగూడఁ బోవుటచేఁ గోపించి ప్రభాకరునిఁగాని కలహంసునిఁ గాని పట్టితెప్పింపుమని మంత్రికాజ్ఞాపించుటయుఁగీర్తివర్మదనయవస్థనుఁగూర్చి

26119

చింతించుచుఁ గడకునీయరణ్యనివాసమే హాయిగా నున్నదని తన మంత్రులతోఁ జెప్పి వేఁటకుఁబోవుటయు సరోజినీకమలినులు మారువేషములతో నరణ్యము ప్రవేశించి గోవిందుఁడను నొక గొల్లవాని పరిచయమున మేకలునుఁ గుటీరమునుఁ గొనఁ బ్రయత్నించిపోవుటయు నాకలిచే బడలియున్న సారంగునితోఁ బ్రభాకరుఁ డాయరణ్యముననే ప్రవేశించి సారంగుని నొకచోటనిలిపి యాహారమునకై వెదకుచు విందారగించుటకు సిద్ధముగానున్న కీర్తివర్మగారి భోజనశాలఁ గృపాణధారియై ప్రవేశించి తనకు భోజనమిడినంగాని వారును వారిపరివారమునుఁ దినవలనుపడదని భయపెట్టుటయుఁ జివరకు వారితోసఖ్యపడి సారంగుని నక్కడకు మోసుకొనిపోయి యాకలిని దీర్చుకొని తాను ధృతకీర్తి పుత్రుఁడనని కీర్తివర్మప్రభువుతోఁ జెప్పి వారిదయ సంపాదించుకొనుటయు నను కథ వివరింపఁబడినది.

తృతీయాంకము.

ధనవర్మ యాజ్ఞాప్రకారము పట్టితెచ్చుటకుఁ బ్రభాకరుఁడు పట్టణమందు లేమి నాతనియున్న కలహంసునిఁబట్టి భటులు ధనవర్మ కప్పగింపఁగా నాతఁడు కలహంసునితోఁ బ్రభాకరునిఁ దక్షణమప్పగింపకున్న వాని స్వాస్థ్యమునంతయుఁ దా నాక్రమింతునని చెప్పుటయు నాకలహంసుఁడు ప్రభాకరునిజాడఁ దనకుఁదెలియదని చెప్ప ధనవర్మ యాతనిస్వాస్థ్యమునంతయు నాక్రమించుకొమ్మని యుత్తరువుచేసి కలహంసునిపైఁ బురబహిష్కారణాజ్ఞ విధించుటయు నరణ్యమునందున్న ప్రభాకరుఁడు సరోజినిపై మోహమున మనస్స్వాస్థ్యములేక యామెను వర్ణించుకొనుచు వృక్షచర్మములపైఁ బద్యములు లిఖించిపోవుటయు సరోజిని ప్రభాకరునిపై మోహమున నేమియుఁదోఁచక తనకుటీరమునుండి యొంటరిగా బయలువెడలి కమలాకర సమీపమునందు కదళీవనములోనియొక వృక్షముపైఁ దన్నుఁగూర్చి ప్రభాకరుఁడు వ్రాసిన పద్యమునుఁ జూచి చదువుకొని యబ్బురపడుచుండఁ గమలిని ప్రవేశించి ప్రభాకరుఁడు వ్రాసిన మరిరెండు పద్యములు సరోజినికడఁ జదివి ప్రభాకరుఁడీ యరణ్యమునకు వచ్చెననియుఁ దానుఁ జూచితిననియుఁ జెప్పి యానందింపఁ జేయుటయుఁ

గమలినీవాక్యమునుఁబట్టి ప్రభాకరుఁడు కమలాకరమునుఁ జేరి సూర్యనమస్కారములు సేయుచుండ మారు వేషములతో నున్న సరోజినీకమలినులాతనిఁ గలుసుకొనుటయుఁ బురుష వేషముతో నున్న సరోజిని ప్రభాకరునితో నాతనిఁగూర్చి ముచ్చటించుటయుఁ బ్రభాకరుఁడు దనకు సరోజినిపైఁగల మోహముచే మిక్కిలి తపించుచుంటినని చెప్పుటయు మిత్రభావముతో సరోజిని ప్రభాకరునితోఁ దన్ను సరోజినీయని పిల్చుచుండ నసహవాసము చేసినచో మోహవికారము క్రమక్రమముగాఁ దగ్గింతునని పల్కుటయు దానికాతఁడియకొనుటయు గొల్లవాండ్రగు నానంద సానందలొండొరుల ప్రేమలనుఁగూర్చి ముచ్చటించుకొనుటయు ననుకథ యున్నది.

చతుర్థాంకము.

కీర్తివర్మ మంత్రియగు సూక్ష్మబుద్ధి పురుష వేషమున రాజీవుఁడని పేరుతో నున్న సరోజినికడకువచ్చి వేదాంతమునుఁగూర్చి ముచ్చటించిపోవుటయు నంతఁ బ్రభాకరుఁడు ప్రవేశింప సరోజినీమోహవిషయమునుఁగూర్చి మారు వేషముతో నున్న సరోజిని ప్రశ్నించుటయు దానికాతఁడు బదులుపల్కిపోవుటయుఁ గీర్తివర్మ తనకూతురు సరోజినితకుఁగనఁబడునేని ప్రభాకరునకిచ్చి పెండ్లిచేసెదనని నిశ్చయించుకొనుటయుఁ బ్రభాకరుఁ డింకను రాకుండుటకయి వగచుచున్న సరోజినికడ కాతనియన్న కలహంసుఁడు ప్రభాకరుఁడు దన్ను సరోజినికడకుఁ బంపెనని చెప్పుచుఁ బ్రభాకరుని దగునొక రక్తవస్త్రమిచ్చుటయు దానినిఁజూచి సరోజిని విచారించి కారణమడుగుటయు దానికిఁ బ్రభాకరుఁ డీటనుండి పోవునపుడు దారిలో సర్పవృతకంధరుఁడయిన యొక మానవుని రక్షింపఁబోవఁగాఁ బొదలోదాగియున్న సింహమాతనిపై డీకొనెననియు దానినిఁగడకుఁ జంపుటలో గాయముతగిలి రక్తము వస్త్రమునకంటెననియు నామానవుఁడు ప్రభాకరుని యన్నయగు కలహంసుఁడనుపేరుగల తానే యనియుఁ జెప్పుటయు సరోజిని మూర్ఛిల్లి తేలుటయుఁ గలహంసుఁడు కమలిని మోహించుటయు ననుకథ గలదు.

పంచమాంకము.

ప్రభాకరుని గాయముమానుటతోడనే కలహంసునిఁ గలిసికొని యాతఁడా యరణ్యమునకువచ్చిన కతంబడిగి ధనవర్మ తమ స్వాస్థ్యము నాక్రమించుకొనుటయు సరోజినినిఁ దన్నునుఁ బురమునుండి వెడలఁగొట్టుటయు నాదిగాఁగల సమాచారము నన్నవలనఁ దెలిసికొనుటయుఁ బిదపఁ గలహంసుఁడు దానుగమలినిని మోహించితినని చెప్పి తన కామెతోఁ బెండ్లి సంఘటింపఁజేయవలసినదని కోరుటయుఁ బ్రభాకరుఁ డట్లకేలకియ్యకొని రేపే వివాహముఁ గావించెదనని చెప్పుటయుఁ గలహంసుఁడు సంతోషించిపోవుటయు నంతఁ బురుషవేషముతోనున్న సరోజిని ప్రవేశించి కలహంసుని పెండ్లిసంగతి ప్రభాకరునివలన విని సరోజినితో నతఁడుగూడ రేపే పెండ్లియాడవచ్చుననియుఁ దన మంత్రబలముచే నామెనుఁగొనివచ్చి సంతోషము ఘటింతుననియుఁజెప్పి యానందసానందలకుఁ గూడ వివాహము స్థిరపఱచిపోవుటయుఁ గమలిని తనకును సరోజినికిని రేపే పెండ్లియని సరోజినివలనఁ దెలిసికొని సంతోషించుటయుఁ బ్రభాకరునివలనఁ దనకూతురు సరోజినియెల్లియఁటకే తెంచుననివిని కీర్తివర్మ నమ్మఁజాలక సందేహించుచుండఁ బురుషవేషముతో సరోజిని ప్రవేశించి తన మంత్రబలముచే సరోజినినిఁ దెచ్చితినని చెప్పుచుఁ గీర్తివర్మవలన సరోజినినిఁ బ్రభాకరుని కీయవలెనను వాగ్దానమునుఁ బ్రభాకరునివలన నామెనుఁ బెండ్లియాడెదనను వాగ్దానమునుఁగొని సరోజిని నిదిగోఁ గొనివచ్చెదననియుఁ జెప్పుచుఁబోయి తిరిగి సరోజిని స్త్రీరూపమునఁ గమలినితోఁ బ్రవేశించుటయుఁ గీర్తివర్మ పరమాద్భుతపడి యామాంత్రికుఁడేడని సరోజినినడుగఁ గమలిని సరోజినియే పురుషవేషమునుఁదాల్చి యట్టులుచేసెననిచెప్పుటయు దానికిని సంతోషించి ప్రభాకరునికిసరోజినినిఁ గలహంసునకుఁగమలినిని నానందునకు సానందనునిచ్చి యచ్చటఁ బెండ్లిసేయుటయు నంతధృతకీర్తి ద్వితీయపుత్రుఁడగు కళానిధి ప్రవేశించితన యన్నదమ్ములనుఁ బెక్కేండ్లకుఁ గాంచినందులకయి పరమానందముఁబొంది కీర్తివర్మతోఁ బశ్చాత్తాపముగలిగి రాజ్యమతనికిచ్చుటకయి ధనవర్మ యరణ్యమునకువచ్చి సిగ్గుపడియున్నాఁడని చెప్పుటయుఁ గీర్తివర్మగారి

యనుమతి ప్రకారముగా ధనవర్మనచటికిఁ బలిపించుటయు ధనవర్మ దన్ను క్షమింపనన్నుఁగోరి రాజ్యమప్పగించుటయు నింద్రుఁడు ప్రత్యక్షమై వరములొసఁగుటయుఁ గీర్తివర్మ తన బంధుమిత్ర పరివారముతో సుఖముగాఁ బురప్రవేశ మొనరింపఁ జనుటయునను కథ గలదు.

ఈ నాటకమునందు శృంగారము ప్రధానరసమైనను రౌద్రము దానికిఁ బ్రధానాంగముగా నుండును. మఱియు నిత్యాది నవరసాశ్రయ మని చెప్ప నొప్పియున్నది.

గుంటూరు,
20—1—1910.

ఇట్లు బుధవిధేయుఁడు.

☞ తురగా వేంకటాచలము.

ఈ నాటకమునందు వచ్చు పాత్రములు

పురుషులు.

కీర్తివర్మ—పదభ్రష్టుఁడై యరణ్యాగతుఁడయిన మహారాజు.

ధనవర్మ—ఇప్పుడు పాలించుచున్న మహారాజు.

ప్రభాకరుఁడు—ధృతకీర్తి తృతీయపుత్త్రుఁడునుఁ గథానాయకుఁడును.

కలహాంసుఁడు—ప్రభాకరుని జ్యేష్ఠభ్రాత.

కళానిధి—ప్రభాకరుని ద్వితీయభ్రాత.

సూక్ష్మబుద్ధి—, సులోచనుఁడు— } కీర్తివర్మ మంత్రులు నాతనితో నరణ్యము చేరినవారును.

సరసబుద్ధి—ధనవర్మ మంత్రి.

సారంగుఁడు—ధృతకీర్తి కృతజ్ఞసేవకుఁడు.

దమనుఁడు—కీర్తివర్మ సేవకుఁడు.

వృద్ధుఁడు—ఒక పురవాసి

సువేగుఁడు—వృద్ధుని జ్యేష్ఠపుత్త్రుఁడును శూరుఁడును.

సుకాయుఁడు—వృద్ధుని ద్వితీయపుత్త్రుఁడును శూరుఁడును.

రుద్రమల్లు—మల్లయుద్ధముఁ జేయవచ్చిన శూరుఁడు.

ఆనందుఁడు—, గోవిందుఁడు— } ఇద్దఱు గొల్లవాండ్రు.

ఇంద్రుఁడు—దేవతల కధిపతి.

స్త్రీ లు.

సరోజిని—కీర్తివర్మ పుత్రికయుఁ గథానాయికయు.

కమలిని—ధనవర్మ పుత్రికయు సరోజిని నెచ్చెలియు.

సానంద——ఒక గొల్లపడఁతి.

(మఱికొందఱు స్త్రీలును బ్రవేశించుచున్నారు)

శుద్ధపత్రిక.

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
3	9	శాఖయు	శాఖుఁడు
22	2	లాయొగాఁబ్రియ	లాయొగాప్రియు
25	18	సుగంధి	ఉత్సాహా
44	26	విడుర-చో	వీడుచో
49	21	మఖ్యుర	మైర
59	15	లనూతన	లనూనత
60	6	వృద్ధుఁడ	వృద్ధుఁడు
67	20	సేనకుల వెంటరా	సేవకులు వెంటరా
76	24	గతినియ	గతిసీయ
99	20	ప్రియమైన	ప్రియయైన
100	2	సరోజినీకనులు	సరోజినీకమలినులు
105	4	మత్పృష్టము	మదృష్టము
106	23	దుష్టబుద్ధితన	దుష్టబుద్ధిఁదన
107	7	యూపయిల్	యూపయిన్
,,	8	ప్రాణముల్	ప్రాణమున్
,,	15	తరుణ	ప్రథిత
111	19	నుబ్బైయది	మబ్బైనది
122	26	పెండ్లైఁ	పెండ్లైనఁ

129	24	నిన్ను	నన్ను
137	6	వాంఛమయి	వాంఛమై
139	21	వాఁడయిన	వాఁడైన
140	3	ములుకులయి	ములుకులై
142	6	వయిరాగ్య	వైరాగ్య
144	3	ధార్మికులయి	ధార్మికులై

శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

సరోజినీ నాటకము

ప్రథమాంకము.

[నాంది]

శా. శ్రీరాధారమణీమణీమృదుతను ♦ శ్లేషాభిలాషన్ శుభా
కారుండై హరి సేరఁబోవఁ బొలయ ♦ ల్కన్ దూరమా రాధతోన్
దూరంబైనను హృద్గతుండఁజుమి య ♦ న్చున్ దేల్చి క్రీడించు నా
త్మారాముండు యదూద్వహుండిడుత మీ ♦ కానందకల్యాణముల్.

ఉ. పాండవులన్న న్యాయగుణ ♦ భాసితులంచుఁ దలంచి వారికిన్
భండనమందు నేర్పునన ♦ పారసహాయముఁ జేసి కౌరవప్రా
ద్దండుల న్యాయహీనులమ ♦ దంబడఁగించిన కృష్ణుఁడీసభా
మండనమౌచు మీకిఁటన ♦ మందశుభంబులొసంగి ప్రోచుతన్.

[నాంద్యంతమున]

సూత్రధారుఁడు-- కాలవిలంబనమేల?

గీ. సరసకవితావిలాసులై ♦ శశ్వదమల
కీర్తిఫలవృక్షపికములై ♦ యార్తిహరణు
లగుచు వెలుగొందినట్టి మ ♦ హాకవీశ్వ
రులను ధ్యానింతు వాక్సిద్ధి ♦ ఫలమిడంగ.

(ముఖమెత్తి) అదిగో! నాయిల్లాలిటు వచ్చుచున్నది.

క. తొలుకరిమెఱుపోయన ని
స్తులసౌందర్యంబుఁదాల్చి శోభనవతియై
కులకాంత యిటు లెవచ్చెడుఁ
గలువలచెలిఁబోలుముఖము గ్రాలుచునుండన్.

నటి-- (ప్రవేశించి) నాథా! నమస్కారము నన్ను సత్వరముగా రమ్మని సెలవిచ్చివచ్చితిరి. ఏమికారణము.

సూ-- కళ్యాణమస్తు. కాంతా! నీకుఁ బ్రతిదినమును గారణము చెప్పవలెనా? మన దైనందినవర్తకము మఱచిపోయితివా?

నటి— నాథా! అట్లనుచున్నారేమి? మనము వర్తకులమా? వర్తకులనఁబోయి యట్లంటిరేమో!

సూ-- ప్రేయసీ! కాదు. ఇదివినుము.

చం. కవిహృదయంబుపాదు; రస గర్భితసత్కృతి తీయమావి; సొం
పవురసపద్యరాజి సము దారమరందవిపాకమాధురీ
ద్రవవిలసత్ఫలంబులు; స దస్యులపారరసజ్ఞులౌ ధనుల్
నవకవితాగుణాసవము నారతమ్మె వారికిచ్చుటన్.

నటి-- (నవ్వుచు) బహుసరసముగావచించితిరి. అవునుగాని యాఫలాసవమందఱకు రుచించునా?

సూ-- చెలీ! అనూయారోగగ్రస్తులగువారికిఁదప్ప,

సీ. సహజమాధురిఁగ్రాలు సహకారసత్ఫలం,
బొకనోరఁదిక్తమై యొనరలేదె?
సహజశీతకరుండు చంద్రుండు నొకవేళఁ,
గొందఱికిని వేడి గూర్పలేదె?
సహజకర్ణావతం సముగాన మొకవేళఁ,
గొందఱికి విరక్తి గొల్పలేదె?
సహజసౌరభమిచ్చు చంపకాదిసుమంబు,
లొకవేళ వెగటుగా నుండలేదె?

గీ. యట్లె యీర్ష్యామయావేశు ♦ లైనజనుల
చెవులకుఁగటువుమాధురీ ♦ కవితకూడ
నంతమాత్రంబు చేతనా ♦ యాయివస్తు
వులకుఁగవితకుఁదగ్గునే ♦ వెలయొకింత.

నటి.- నాథా! మీరువచించినది సత్యమే. ఇప్పుడు మీరేరూపకము ను బ్రయోగింపనుద్యమించితిరి ?

సూ-- సఖీ!

చ అలఘుకవిత్వనుత్యతుర ♦ గాన్వయచారురసాలసాలస
ద్విలసితసారశాఖయు సు ♦ ధీనిలయుండునునైన వేంకటా
చలకవివ్రాసె సూరిజన ♦ సమ్మతమై తనరన్ సరోజినీ
సలలితరూపకంబు సఖి! ♦ సల్పెదనీసభఁ దత్ప్రయోగముᵾ.

నటి-- ప్రాణేశ్వరా? ఈరూపకనామము నేనెప్పుడు వినినట్లులేదే?

సూ-. నిజమే నీవు వినియుండవు. ఇది యాంగ్లేయ మహాకవియగు షేక్స్పియరుచే రచింపఁబడిన యొక సరసనాటకమును గథా సూత్రముగాఁగొని యభినవముగా నీరూపక మీయాంధ్రకవి వ్రాసె.

నటి-- నాథా! ఈనూతనకృతి వీరల రంజింపఁగలుగునా ?

సూ-- ప్రియా! ఏమి యట్టులంటివి ?

ఉ. ప్రాఁతరకంపుఁజీరలును ♦ బ్రాఁతరకంపు విభూషణంబులున్
బ్రాఁతరకంపుసంస్కృతుల ♦ భామినిమెచ్చునె యీశతాబ్దమం
దోతరుణీ! యగణ్యముగ ♦ నుద్భవమయ్యెను మార్పులన్నిటన్
బ్రాఁతపురాణగాథల స ♦ భాసదు లొల్లరు పూర్వమట్టులన్.

నటి-- నిజమే. తాముసెలవిచ్చిన మార్పులన్నియుఁ జూచుచునే యు న్నాను. అట్లైన నీ నవరూపక మీ సభాస్తారుల నానందింపఁ గలుగునని నమ్మెద.

సూ-- అవును. విస్తారమెందుకు?సభాసదులు కాలవిలంబమునకుసహిం పరు. కావున నీవిప్పుడు శరదృతువునుగూర్చి గానము సేయుము.

నటి-- చిత్తము. ఈశరదృతువునందు

ఉ. శారదచంద్రికాభయును ♦ స్వచ్ఛపయోధరశోభయున్ నిజో
దారయశంబుఁదెల్పఁగ వి ♦ యత్పదలక్ష్మి చెలంగెడుర్ సుఖా
హారమృణాళపఙ్క్తికయి ♦ హంసలు వ్రాలు జలాశయంబులన్
శారదమేఘముల్ స్వజన ♦ సంపదఁగాంచఁగవచ్చెనోయనన్.

సూ-- (నవ్వుచు) సఖీ! లెస్సగావర్ణించితివి. మొన్న టిదినమున మన గృహారామసరస్సునందు నేత్రానందముగ నేను జూచినవిషయమునకు నీవు వర్ణించిన రెండవయంశము తూచినట్లు సరిపోయినది.

నటి-- (నవ్వుచు) ఆవిషయమేమి?

సూ-- చెలీ! శరదృతువు లభించినదను నాతురతతోఁగాఁబోలు మొన్న యుదయమున నొక కలహంస మన సరస్సునఁజేరి నిశాదివవిచక్షణలేక యీయుదయమువర కచ్చటనేయున్నది.

చ. అరిధృతకీర్తిఁబోవఁ గమ ♦ లాకరసద్మముఁ జేరఁగాఁ బ్రభా
కరునిఁగళానిధిన్ గణన ♦ గాంచకయా కలహంసుడద్దిరా
చరచరబోవుచున్ స్వగృహ ♦ సామ్యముగా నివసించెనందులర్
దరుణముఁబక్షపాతులు స ♦ దాపరికించుచు నుందురేగదా.

(తెరలోపలఁ దిరస్కారముగా) ఓరి నటాధమా! పరరంధ్రాన్వేషణపరాయణా! వృథా నిందాగర్భప్రలాపా!

చ. గరువమొ పోతరంబొ కను ♦ గానక ప్రేలెదవేల? నాసహో
దరులగణింపకుండినను ♦ ద్రవ్యమునే గణియింపఁజూచినన్
జిరతరసౌఖ్యభోగములఁ ♦ జెందఁగనెంచిన నీకుభారమే
కరణినిగల్గె? సభ్యులడుగ ♦ న్వినిపించితె నాచరిత్రమున్.

ఇదిగో యిప్పుడేవచ్చి నాకరవాలమునకు నిన్నాహారముచేసెదను.

నటి-- (సాధ్వసముతో) నాథా! ఏమి యీయుపద్రవము. నాదేహమూ కంపమెత్తుచున్నది అమంగళము తొలఁగుఁగాక. (అని మగనిని గాగలించుకొనుచున్నది)

సూ-- (నటిని గట్టిగఁ బట్టుకొని)

క. అడుగులుతడబడనిటుభయ
పడియొడలిని ద్రఢిమయడఁగఁ బడఁతీ! నీవి
య్యెడనిట్లు వడఁక నేటికి
నడ రేటికి జడుని నుడుల కర్థముగలదే?

నీ నేత్రాంబుజముల వికసింపఁ జేయుము. భయము లేదు.

నటి-- అయ్యో! నాకు భయము వేయుచున్నది. ఆజడప్రాయుఁ డెవ్వఁడో నిష్కారణముగా మిమ్ము————చో నాకేమిగతి?

సూ-- ఓసి యబలా! వినుము. ధృతకీర్తి జ్యేష్ఠపుత్త్రుఁడగు కలహాంసుఁడు నేనుజడివినపద్యమున కపార్థముఁగల్పించి సాపరాధుఁడు గనుకఁ దనయం దారోపించుకొనుచున్నాఁడు. నాపద్యార్థమిదిగదా.

అరి=తన విరోధియైన, ధృత=ధరింపఁబడిన అనఁగా నిదివరకందున్న, కీర్తి=బురద, పోవ-ఎండిపోవఁగా, కమలాకరసద్మము-సరస్సనెడుగృహమును, చేరఁగా-ప్రవేశించుటకు, ప్రభాకరుని-సూర్యుని అనఁగాఁ బవలును, కళానిధి-చంద్రుని అనఁగా రాత్రిని, గణనగాంచక-పాటింపక, యాకలహాంసుఁడు-ఆకలహంస, చరచర బోవుచు-వడివడిగా నడచుచు, అందుల-ఆసరస్సునందు, స్వగృహసామ్యముగా-తన యింటియందువలెనే, నివసించె -ఉండెను, పక్షపాతులు-పక్షులు, తరుణము-మంచికాలమును, సదా-ఎల్లప్పుడు, పరికించుచు నుందురేగదా-చూచుచునేయుందురుగదా.

అయినను మనకీ వృథాకలహములతో నేమిపని. ఇఁక మనము పోవుదమురమ్ము.

నటి—— అదియే మంచియుపాయము.

(అని నిష్క్రమించుచున్నారు.)

ప్రస్తావన.

[తర్వాత సాహంకారుఁడై కలహాంసుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

కల— ఆ! నటాధమ? పరరంధ్రాన్వేషపరాయణా! వృథానిందాగర్భప్రలాపా!

"చం॥ గరువమొ పోతరంబొ" యను పూర్వోక్తపద్యమును మరలఁ జదువుచున్నాఁడు. (నలుగడలఁ బరికించి). ఆహా! ఆనటాధముఁ డింతలో మాయమయ్యెనే? ప్రాణములు దక్కించుకొనుటకుఁ బారిపోయెను గాబోలును. అయినను నాక్షుద్రనటునితో నాకేమిపని? ఇఁకముందు నాయుద్యమము విచారించుకొనెదనుగాక. అన్నా! అవసానకాలమునందు మాతండ్రిగారు ధృతకీర్తి వ్రాసిన మరణశాసనము చూడఁగా నాకెంతయుఁ జింతాకరమగుచున్నది. ఆయన సోదరులమగు మామువ్వరను నైకమత్యముతో నుండుఁడనియుఁ గడు వన్నెఁగాంచిన తమవంశమునందుఁ గీర్తిప్రతిష్ఠలు నిలుపుఁడనియు మొదలగు హితబోధల నెన్ని చేసినను దాను జివరకుఁ గల్పించిన మరణశాసనపద్ధతుల నిదానముగాఁ బరికించినచో నవియన్నియుఁ బక్షపాతమును సూచించుచున్నవి. నాపెద్దతమ్ముఁడైన కళానిధికిఁ బాపము చతుర్థభాగమును, నాకుఁ దృతీయభాగమును, జిన్నతమ్ముఁడగు ప్రభాకరునకు సశేషమంతయును నొక పారసీకహయమును దనమేలికవచమును ధనుర్బాణాదిపరికరములును నేర్పాటుచేసె. ఈవిభాగములవలన మాలో మాకుఁ బరస్పరభేదములు కల్పించె. మాతండ్రి యభిప్రాయము తమయాదాయమంతయు స్వార్జితమని కాఁబోలు. మేము మాత్రము వారికి స్వార్జితులము కామా! ప్రభాకరుఁడొక్కఁడే శౌర్యధనుఁడనియుఁ, గీర్తికాముఁడనియు నాయన పలుమాఱు నొక్కి చెప్పుచువచ్చెను. అయిననేమి? మాకుటుంబస్వాస్థ్యమంతయును నామరణశాసనమునుగూడ నిప్పుడు నాస్వాధీనములోనే యున్నవిగదా! తనశాసనప్రకారము నాతమ్ములకు నేను బంచిపెట్టకున్న మరణించిన యాయన నన్నేమి చేయఁగలఁడు. పోనీ! తమ్ముల బాధ చూచుకొన్నను నిది వరకే వారణాసిపట్టణమునకుఁబోయి శాస్త్రాభ్యాస మొనరించుచున్న

నా పెద్దతమ్ముఁడు కళానిధికిజోక్య మక్కఱయే లేదు. చిన్నతమ్ముఁడు ప్రభాకరుఁడు వయస్సునఁగూడ నిరువదేండ్లవాఁడగుటచే నంతఁగా నన్నెదిరింపఁజాలఁడు ఈస్వాస్థ్యమునకంతయు నాపోశనముపట్టుట కిదియే మంచిసమయము. ధనవంతుఁడగుటకన్న మిన్నయగుపదార్థమున్నదా?

సీ. చదువకున్న నుసర్వ ♦ శాస్త్రభాండాగార,
ముండుచోనాతండు ♦ పండితుండు
ఈయకున్న ననంత ♦ హేమరూప్యంబులఁ,
దనయొద్దఁగలవాఁడె ♦ దానమూర్తి
పెట్టకున్న నుజతు ♦ ర్విధభక్ష్యముల్ నిత్య,
మారగించెడువాఁడె ♦ యతిథిరతుఁడు
కలిసిమాట్లాడుచు ♦ గౌరవింపకయున్న,
బదిమందిగలవాఁడె ♦ బంధుసఖుఁడు

గీ. ధనముగల్గినమాత్రాన ♦ ధన్యుఁడగును
నధమమూలంబుననె మనం ♦ బలరుచుండు
వెండిలేకున్న జీవన్మృ ♦ తుండుగాన
దానినార్జింతు సమయంబు ♦ దాఁటనీక.

ఆహా! ధనమహాదేవియొక్క ప్రాభవ మింతయని వర్ణింప నెవ్వారి తరము.

చ. నరసునిఁ జేయు మూర్ఖజను; ♦ సంకరుసత్కులజాతుఁ జేయు; మే
దురసుగుణాభిరామునిగ ♦ దుర్గుణునిన్ బచరించుఁ; గోరకే
చిరతరసద్యశంబును వి ♦ శేషసుఖంబును సంఘటించు; నీ
వరధనదేవతాశ్రయ మ ♦ పారశుభాస్పదమెంచి చూడఁగన్.

మఱియు,

చ. నరునకు దార్ఢ్యహైన్యము న ♦ నల్పరుజార్తియు సంచితౌషధో
త్కరమున నేతొలంగునని గాథ ♦ ధనార్జనవృత్తిచే భిష
గ్వరులుదలంతురయ్యది య ♦ బద్ధ మసత్యము; సత్యమేదనన్
బరమరహస్యమూలిక ధ ♦ నంబెసుఁడీ సకలామయాళికిన్.

కాఁబట్టి,

గీ. అట్టిమూలికగలవాఁడె ♦ గట్టివైద్యుఁ
డనఁగఁజెల్లునుగాని సి ♦ ద్ధౌషధంబు
లంచుఘుటికలఁజూచి హ ♦ ర్షించునతని
ననగవచ్చునె వైద్యుఁడ ♦ టంచుభువిని.

మఱియు,

క. భవరోగవైద్యుఁడంచును
భువి నారాయణునిఁదలఁచి ♦ పొగడెదరయయో!
యవితర్కితబుద్ధులుగా
చవిగొని శ్రీదేవిఁగొలువఁ ♦ జాలనివారల్.

ఈశ్రీదేవియొక్క మహాత్మ్య మనిర్వచనీయముగదా.

సీ. పార్థివోత్తముపుత్రిఁ ♦ బరిణయంబాడంగఁ
జేయించునెయ్యది ♦ చెనటినైన
బంగారుమేడలోఁ ♦ బాన్పుపైఁబవళింపఁ
బచరించునెయ్యది ♦ పందనైన
వలదన్నబూర్ణ వి ♦ ద్వాంసులఁజెంతకుఁ
గూర్చెడునెయ్యది ♦ కూళకైన
వాంఛింపకయె యాప్త ♦ వర్గముల్కల్పించుఁ
జనవృమెనెయ్యది ♦ జడునకైన

గీ దూరదేశోద్భవంబు న ♦ ద్భుతమపూర్వ
మైనవస్తుప్రతాన మె ♦ య్యదిఘటించు
నంగరక్షగఁబతికినె ♦ య్యదిచెలంగు
నట్టిశ్రీదేవి ధ్యానింతు ♦ నాశ్రయింతు.

(తన్నుఁ జూచుకొనుచు) ఓయీ! కలహంసుఁడా! భావిధనార్జన మదాంధతచేతఁ గన్నుగానక భవత్పితృశాసనములనెల్ల నేఁటఁగలిపితివిగా! ఆయన మరణించునపుడు బోధించిన హితోపదేశములను నాయన తోడనే యంతరింపఁజేసితివిగా! ఛీ! మూర్ఖా! భ్రాతృనాశనమును స్వ

పురోవృద్ధియుఁ గోరెడు నిన్నే దైవము బాగుచేయునురా! ఐకమత్య ముకన్న మిన్నయగు పదార్థమును బరస్పరానురాగముకన్న వన్నెదె చ్చెడు కులాలంకారమును వేఱున్నవే? వీరుముగ్గురు నొక్కకడుపునఁ బుట్టినవారుగారా? ఒక్కచెట్టుకొమ్మలుగారా? ఒక్కగూటి పిల్లలుగా రా? జ్యేష్ఠుఁడవైయుండుటచే నవరజులనుగాపాడి వారిబాగుఁగోరుటకు బదులుగా నీవే పెడత్రోవలఁబెట్టి ధనాశచే వారలఁ బాడుచేయుదు వా? ఈబుద్ధి యింకవిడనాడి వారిని బ్రేమించి తండ్రిపోయినతర్వాత నంతటివాఁడవైన నీవు వారిని గడునాదరించి నీమనస్సును గడునిర్మల ముగాఁ బ్రకాశింపనిమ్ము. దురాలోచనల కెడమీయకుము. ఆఁ! ఛీ! ఇవి యేటివాక్యములు. ఏమిది! నామనస్సిప్పుడునన్నిట్లు త్రిప్పివేయుచు న్నది. ఇంతకుమున్ను నానోరినుండి వెడలిన హితబోధయంతయు నీచు నకు నప్రయోజకునకుఁగాని నావంటిపూరుషవర్యుని కన్వయించునా? రుజోద్రేకంబునను సంధిజ్వరమువలనను నీలోకమువిడుచునపుడేమియుఁ దోఁచక ప్రేలిన నాతండ్రిమాటలకా యింతవిచారము! ముసలితనమున ఘోషించిన వాక్యములు శుక్రనీతులగునా! అట్టివాండ్ర వాక్యములు వాయుధూతములగు నిసుకతిన్నెలపై వ్రాయబడిన యక్కరములవంటి వి. పోయినవాఁడుపోయెను. ఆయన పునర్జీవించి నాకార్యముల కీడు మేళ్ళను గుర్తెఱుఁగఁగలుగునా? నాసాంసారికకష్టములలో సాయము సేయనోపునా? కావున నాతనిహితోపదేశ మాతనితోడనే గతింపని చ్చెద. ఆత్మబుద్ధిహితమ్మనియున్నదిగాన నట్టులఁ జేయనిశ్చయించెద. త మ్ములనుండి నాకేమయినభయముగలదాయన నట్టిది లేదనుట స్పష్టము. పెద్దతమ్ముఁడు కళానిధి కాశిలోనున్నాఁడుగదా. చిన్నతమ్ముఁడు ప్రభాక రునిపై నిదివరకే యొక కన్నుంచితిని. కపటకవృత్తిలోఁబెట్టి వానిబు ద్ధి మందగింపఁజేసితి. సహజముగా సుగుణములు వానియందున్నమాట సత్యమయినను వానినన్నిటిని మాయాచాతుర్యముచే దుర్గుణములుగా మార్చితి. వేయేల? వానిని నాయింటఁ బెద్దసేవకునిగాఁ జేసితి. ఇట్లు వీరిద్దఱు వశ్యమయినతర్వాత నాకువశ్యముగాని దిఁకేమిగలదు. ఇదియే మంచిత్రోవ. అయినను నేనొకసారి ప్రభాకరుఁడున్నయెడకుఁ బోయి

వాని విధేయతాగుణ మించుకఁ బరికించెద. ఈసమయమునకు వాఁడు గృహారామమం దుండునుగదా?

(అని నిష్క్రమించుచున్నాఁడు)

రంగము 2. గృహారామము.

[ప్రభాకరుఁడు ప్రవేశించుచున్నాఁడు]

ప్రభా-- అన్నా! నాయవస్థ కడువిచారకరము ఏలయనిన,

చ. పిత గతియించుటన్ మదిఁ ద ♦ పించుచునుంటిని నేటినుండి వి
ఖ్యాతగుణ మాతవ్రాయి మ ♦ నసుగా జిననాఁటనె చిన్నపుచ్చినీ
క్షితిగల యన్నగారొకరు ♦ ఖేదముఁ బెంచుదురింతెకాని నా
స్థితియణుమాత్రమున్ సరకు ♦ సేయరుగా! యిక నేటిసౌఖ్యముల్.

నాయన్న నన్నెంత దుఃఖపెట్టుచున్నాఁడు?

సీ. తనగుఱ్ఱమును బ్రతి ♦ దినమును సాహిణి
చేతనన్ దోమఁగాఁ ♦ జేయుమనుట
తనవంటవారికిం ♦ ధనశాకముఖ్యముల్
మాపురేపును నన్ను ♦ మర్చ్చుమనుట
తనకపర్ణకులచేత ♦ ననయంబు సేవ్యంపుఁ
బనులెల్లఁ జేయింప ♦ వలయుననుట
తనపూల తోఁటకు ♦ ఘనయంత్రజలధార
లేపుమైనన్నుఁ బో ♦ యింపుమనుట

గీ. అకట! మత్కర్ణ శూలమై ♦ యంతరంగ
గాఢనిర్ఘాతపాతమై ♦ కనలుచున్నఁ
దగినసమయంబుగామినిం ♦ దాఁక నేను
దాళియుంటిని దన్నిరా ♦ దరణమునకు.

మఱియు,

గీ. సానపెట్టని వజ్రంబు ♦ చాయఁ జక్కఁ
జేయనిపొలంబుమాడ్కి-ను ♦ పాయముగను

వన్నె దేర్చని మృదుకాచ పాత్రయట్లు
లర్థ్యయనశూన్యమగుచువ మ్మొయ్యొబుద్ధి.

అన్నా ! తలంపంగా వీఁడు నాసహోదరుడగునా?

ఉ. అన్నలు లేరొ! లోకమున నక్కట!తమ్ములు లేరొ! యర్థకా
మోన్న తినిట్లు జేసిన స హోదరుఁడింకొకఁడెందు లేఁడు నా
పున్నపుఁజెట్టదొక్కటియె బో, యిటులన్ ఫలియించెవానిచే
బన్నమునొందితిన్ విపుల భాగ్యసుఖంబులఁ గోలుపోయితిన్.

గీ. అగ్రజుఁడుపితృతుల్యుఁడ టంచుభువిని
నార్యజనములచేవిని యతులభక్తి
నింత కాలంబు నెంతెంత యిడుమలైన
నోర్చియుంటిని క్షణమైన నోర్వనింక.

మఱియు,

సీ. కడుపారభుజియింప గాసీఁడు తనధన,
మంతయుగంగ పాఁలైనకరణి
మంచిబట్టల నేధ రించిబైటకుఁబోవఁ,
గన్నులనిప్పుకల్ గ్రక్కుచుండు
న్యాయశాస్త్రంబుల నభ్యసింపఁగఁజూచి,
యిదియేటికనుచున స్బెదరఁగొట్టు
క్రీడారతుఁడనైయొ కించుకయటుటుబోవఁ,
బనిమెట్టులనిపట్టి పల్లలార్చు

గీ. అక్కటా! యన్నవస్త్రాధ్య యనసుఖంబు
లకునునోచియు నోచని వెకలుబోలె
మెత్తగానుండుటంజూచి మొత్తబుద్ధి
యయ్యొమాయన్న కింతిటి యల్పుఁడున్నె?.

నోరు వెలితిచేసికొనఁ దలఁచిన నిట్టివియే యనుకపాతరలవలె నెన్ని యోగలవు. అవియన్నియుఁ జెప్పుకొని నిష్ప్రయోజనముగదా! వానితో నెడిరించిపోరాడి నా భాగమును నేనుసాధించుకొనుటకన్న నిఁక

సాంత్వనవచనములతోఁ గాలక్షేపము చేయవలనువడదు. ఓయి కలహాంసుఁడా!

ఉ. జాగ్రతఁ గాచుకొమ్మవర ♦ జాతుల భాగము వారికిమ్ము, నీ
వ్యగ్రతఁ దాచుకొమ్ము సరి ♦ వారలలోఁ దలయెత్తుకొమ్ము నీ
యాగ్రహ బుద్ధి విడిచిర ♦ పాయత నుండుము కాక యున్నచో
విగ్రహముల్ ఘటించుమన ♦ విగ్రహముల్ నశియించువానిలోఁ.

[అంతటఁ గలహంసుఁడు ప్రవేశించుచున్నాఁడు].

కల-- (తనలో) ఈదినమునఁ బ్రభాకరుఁడేలొకో యాగ్రహవశుఁడైన ట్టులున్నాఁడు. గంభీరముగా మాట్లాడి చూచెదను. (ప్రకాశముగా) ప్రభాకరా! ఈదినమున దినకృత్యములన్నియు నెరవేరినవా?

ప్రభా- ఆకృత్యము లేమి?

కల-- ఏమి? నీకృత్యము లేనీకుఁ దెలియవుగాఁబోలు.

ఉ. పూవులతోఁటకుఁ జలము ♦ పోయఁగఁ జూచుట, వంటవారిచేఁ
దావులుగ్రమ్ము భక్ష్యములు ♦ దారతసిద్ధముగా నొనర్చుటల్
గోవుల మేఁకలన్ దినము ♦ గోష్ఠమునందునఁ గట్టుటాదిగా
నీవొనరించు కార్యముల ♦ నేఁడి దెలక్ష్యము సేయ వేటికిన్.

ప్రభా- కలహంసా! ఇది బాగుగ వినుము.

ఉ. ఐనది యేమొయయ్యెనిపు ♦ డాడినమాటమఱొక్కసారిన
జ్ఞానతఁ బల్కెదేమొ కడు ♦ జాగ్రత; యగ్రజుఁడన్న బుద్ధిచేఁ
బూనితి శాంతమిందనుకఁ ♦ బూర్వజుఁ డన్న గురుత్వముంచుకోఁ
బూనితి వేనిభాగమును ♦ బూర్తిని నొసంగుము స్వస్థచిత్తతన్.

కల-- ఔరా ప్రభాకరా? ఎంతటివాఁడవైతివిరా?

ఉ. చనవునఁ బిల్చి పల్కరభ ♦ సంబున నాతల కెక్కినాఁడవే?
కననిది యే ఫలంబుపలు ♦ గాకి! నినుఁ గరుణావలోకనం
బునఁ జిననాఁటనుండినుతు ♦ పోలికఁ బోషణచేసినందుకున్
దినఁ గఁదినంగ గారెలకుఁ ♦ దిక్తతవచ్చుట యట్టిదే కదా!.

ప్రభా- కలహంసా! చిన్ననాటనుండియు సుతుపోలిక నన్ను నీవే పోషించితివిగా! నిన్ను సోదరుఁడని పిల్చుటకు సిగ్గగుచున్నది.

సీ. అవరజస్వాప తే♦ యాంబుధినింకింప,
నందుఁబుట్టినబడ♦ బాగ్ని యనఁగ
సత్కులకల్ప భూ♦ జశ్రేష్ఠమునకును,
మొదలమొల్చినగచ్చ♦ పొదయనంగ
నతులకీర్తిప్రభా♦ యుతుఁడగుజనకేతు,
కాండంబునకు నెన్ను♦ కణుపనంగ
సద్వంశదుగ్ధాబ్ధి♦ జనితకీర్తిమృగాంకు
కరముఁబట్టినరాహు♦ గ్రహమనంగఁ

గీ. బుట్టితివినీవు మాతోడఁ♦ బుట్టినాఁడ
వనగలజ్జాకరంబదే♦ మనఁగవినుము
భ్రాతృభాగంబునపహరిం♦ పంగఁదలఁచు
చెనఁటినేమనిపిలువ వ♦ చ్చునొయెఱుంగ.

కల--ఓరీ! నిన్నే మో విధేయుఁడవనుకొంటిని.

ఉ. ఎంతకు లేవునీవుగణి♦ యింపఁగనింతటివాఁడవైతె? నా
బంతిని భక్ష్యభోజ్యము ల♦ పారముగాఁదినిచియ్యబట్టికా
సంతభయంబు లేక తెగ♦ సాగెదవిట్టులుమూర్ఖబుద్ధి, నా
చెంతకుఁ జేరనీయనిఁక♦ ఛీ! యెటుబోయెదొచూతమీపయిన్.

ప్రభా- ఆ! యేమి యీకండక్రొవ్వుమాటలు!

ఉ. ఎంతకు లేవునీవు గణి♦ యింపఁగ నింతటివాఁడవైతె? నీ
బంతిని భక్ష్యభోజ్యము ల♦ పారముగాఁదిన నేలనాకు? కా
సంతయుజాలిలేకయిటు♦ లాడెదె! భాగముఁబంపకున్న ని
శ్చింత మెయిన్ జరించెదవె?♦ ఛీ! చవిచూడవె మత్ప్రతాపమున్

కల--ఓరిమూర్ఖా! నీప్రతాపమునంతయు నామీఁద నేచూపెదవుగా! అయిననిప్పుడు నీకేమికావలయును?

ప్రభా-పితృమరణశాసనప్రకారము నాయావద్భాగము నాకుఁగావలెను.

కల-- అదియెక్కడనున్నదిరా? తీసుకొనిరమ్ము అట్టులనే చేసెదను.

ప్రభా-మరణశాసనమే నీయొద్దలేదా? ఇంతద్రోహచింతయా?

కల-- ఓరితులువా? నీకుభాగమెక్కడిదిరా? నోరుమూసికొని పడియుంటివా నీకింతయన్నవస్త్రములిచ్చి కాపాడెదను.

ప్రభా-ఇఁకనీకు గౌరవము నెఱపనక్కరలేదు. నాశౌర్యము నెఱపి నాధనమును భూములును రాఁబట్టుకొందునులే.

కల-- ఓరిభ్రష్టా! నీకు ధనముగావలెనా? బంధనమిప్పించెదను. భూములుగావలెనా? బాములఁబెట్టించెదను.

[అని తోటమాలులను బిలుచుచున్నాఁడు].

తోట-(ప్రవేశించి) మహాప్రభూ! దండములు.

కల-ఈదండములకేమిగాని మీదండములతో నీపలుగాకినిగొట్టి బంధనములఁగట్టి పలుబాములఁబెట్టి నాయొద్దకుఁగొనిరండు. మీకు మంచి పసదనమిచ్చెదను.

తోట-(తమలో) పెత్తనము కలహంసప్రభువుగారిదిగదా. పాపము ప్రభాకరుఁడుగారును గడుమంచివారు. ఇప్పుడు ప్రభువుగారుచెప్పిన చొప్పునచేయకున్న మనపనిసరి. (ప్రకాశముగా) చిత్తము.

ప్రభా- ఓమూర్ఖులారా! బంగారుకత్తి దొరకినదని కుత్తుకలు దెగఁగోసికొందురా ?

ఉ ఓపలుగాకులార! వినరో! జమునింటికిఁబోవఁ జూతురో
కాపురుషుండు పాపములకందువ ద్రోహవుఁబుట్ట వీనితో
మీపరమార్థముల్ సెడఁగ మీరును గూడెదరేకృతఘ్నులై
పాపమునాఁక మిమ్ములను బట్టెదఁగట్టెదఁ గొట్టెదర్ జుఁడీ.

తోట-చిన్నబాబుగారూ! మీరొక్కరు మమ్ములను గొట్టఁగలరా ? ప్రభువుగారి మాటలు ... దీమాతము. [అని ప్రభాకరునిఁ గట్టఁబోవుచున్నారు]

ప్రభా-ఓరిసేవకులారా! నాహితబోధమీకు రుచింపదుగా!

పంచచామరము. ధనంబొసంగువాఁడె మీకు ♦ దైవతుల్యుఁడౌనొకో
ధనార్థులై లోచుబంధనంబుఁ ♦ దక్షుణంబొనర్తురే?
ధనంబెటున్న నింధనంబు ♦ దారుణాగ్రహాగ్నికిన్
గనంగమీరలైతిరిప్డు ♦ కాచుకొండు జీవముల్.

మ. ననునాతండ్రినిఁదాతనున్గొలిచియి ♦ న్నాళ్లీరు సేవింపఁగా
ఘనవిశ్వాసకృతజ్ఞ బుద్ధులని లో ♦ గర్వించితిన్ గాని యీ
దినముం జేసిన దుష్టకృత్యమునకా ♦ తిం జెంది మీరందఱున్
ధనమీ నేపనినే నొనర్తురనిసం ♦ తాపించి శిక్షించెదన్.

[అని గదతోఁ గొట్టుచున్నాఁడు].

(అందఱును బరుగువారుచున్నారు).

మ. అకటా! సేవకులార! యర్థమునరో ♦ యంజూతురే? రండు మీ
ప్రకటానర్గళశౌర్యజృంభణము స్వ ♦ ల్పంబయ్యెనే యింతలో
సకలానర్థకుఁడస్మదగ్రజునివాం ♦ ఛల్ దీర్పఁగా లేరొకో!
శకలంబయ్యెనువానిపూన్కి; ధనన ♦ ష్టంబయ్యె మీకెంతయున్.

అయినను వాండ్రననఁబని యేమి? ఈయనర్థకారకుఁ డీపలుగాకి యేగదా? వీనికి జ్ఞానమున్న వాండ్రేమి చేయఁగలరు? వీనికి గట్టిపాఠము జెప్పవలెను. ఓయీ కలహాంసుఁడా!

ఉ. ఏటికి నీదుజీవనము ♦ లేటికిఁ బెద్దతనంబునీకు, నిం
కేటికిఁదండ్రిగౌరవము ♦ దేటికినీదగు బుద్ధికాల్పనా?
బోటివె? పౌరుషంబనఁగఁ ♦ బూజ్యమెత్యాజ్యమె మానకీర్తులీ
పాటికి నిన్నుఁగాటికినిఁ ♦ బంపెదఁ ద్రెంపెద మోహబంధముల్.

కల.- (భయపడి) నాయన్నా! ప్రభాకరా! నన్నుఁజంపెదవా? కొంచెము శాంతింపుము.

ఉ. చంపకుమన్న నన్నలఘు ♦ శౌర్యధురంధర! రోషవహ్నినిన్
బెంపకుమన్న నాపయిని ♦ బ్రేమగణింపఁగదన్న! భాగముల్

పంపక మెట్లు చేయుమని ♦ పల్కెదో యట్టులొనర్తునన్న, నా
లింపగదన్న నీవనఁ జ ♦ లించెదనన్న భయావహుండనై.

(అని చేతులు పట్టుకొనుచున్నాడు).

ప్రభా- ఓరీ? ఇదియేనా నీపౌరుషము.

గీ. ఆడుదానిఁబోలె ♦ నాడెదుమాటల
నందుచున్న సిగయు ♦ నందకున్న
కాళ్లుబట్టుకొనెడు ♦ ఘనుఁడవీవారయ
నింతక్షుద్రబుద్ధి ♦ యెట్లుగల్గె.

శరణమన్న వానిని బాధింపఁగూడదు.

ఉ. మంచిదిచూతమీపయి స ♦ మంజసబుద్ధిఁ జరింపకున్న శి
క్షించెదనిన్ను నప్పుడెక ♦ సిఁక; బెలవాఁడవుగామినేయుపే
క్షించితినింతకుఁ దొలుత ♦ సేగునకోర్చి; మదీయభాగముఁ
బంచియొసంగి భ్రాతృజన ♦ పద్ధతిగాఁజరియింపుమీపయిఁ.

అట్లు చేయకుంటివేని,

మ. ఇదిగో! భీషణభీషణోత్కటమహా ♦ హీనప్రకాశంబునై
మదవద్దృప్యఖలారిదోర్బలసము ♦ న్మర్దాబ్ధిగర్భాగ్నియై
విదితాన్మత్ప్రథులాన్వవాయఖరదో ♦ ర్వీర్యాంకమై మత్కుభా
స్పదమైవెల్గెడు మండలాగ్రము భవ ♦ త్ప్రాణంబులంగ్రోలెడుఁ.

[అనికరవాలము ఝళిపించుచున్నాఁడు]

కల–.(సాధ్వసముతో).

ఉ. ఓకరవాలమా! యిటుల ♦ నుల్లముఝల్లుమనఁ వినుంగనఁ
బ్రాకటశౌర్యరాశివి కృ ♦ పాఖనివాపయి; నన్ను మింగఁగా
నాకలియెట్టులయ్యె? శర ♦ ణార్థినిఁ బ్రోచుట లెస్సగాదె నే
నీకిడువందనంబుఁగొని ♦ నెమ్మిభవత్ప్రభుఁదేర్చి కావవే.

(అని మ్రొక్కుచున్నాఁడు.)

ప్రభా--(నవ్వుచు).

చ. జనకసమిష్టకృన్మరణ ♦ శాసనకార్య మలంఘ్యమంచు నీ
యనుజవిభాగ సంహృతిస్వ ♦ హానికి మూలమటంచు వారితో
ననఁగి పెనంగి యేకమతి ♦ హాయిగనుండుట మేలటంచు హృ
ద్వనములరింపుమంచుఁ గర ♦ వాలమ! చెప్పఁగ రాదె వీనితోఁ.

కల-- (తనలో) ఇంకనునన్ను వీఁడు భయపెట్టుచున్నాఁడు (ప్రకాశముగా) ఓతల్లీ! శౌర్యవల్లీ! కరవాలమా!

గీ. నడచుకొనియెద నీచెప్పి ♦ నట్లనేను
నేఁడు మొదలుగ నాతప్పు ♦ నేఁడు గాచి
నన్నుఁ బోనిమ్ము ప్రాణధ ♦ నమ్ముతోడ
నిన్ను మఱువను నాజన్మ ♦ మున్నవరకు.

ప్రభా- (తనలో) వీనికిఁ బశ్చాత్తాప మంకురించినట్టులున్నది. దీనిఫలము ముందుచూతము గాక (ప్రకాశముగా) కరవాలమా! క్షమించితి ననియుఁ బొమ్మనియుఁ జెప్పుము.

కల-- మంచిది తమ్ముఁడా! పోవుచున్నాను. [నిష్క్రమించుచున్నాఁడు].

ప్రభా- ఈసంగతియంతయుఁ గృతజ్ఞసేవకుఁడగు సారంగునితోఁ జెప్పవలసియున్నది నేనును బోయెదను. (నిష్క్రమించుచున్నాఁడు).

రంగము 3- కలహంసునిగృహము.

కల--(తనలో) అన్నా! నాబ్రదుకింతవరకువచ్చె! మొన్నటివివాదములో నే శరణముజొచ్చుట మేలిచ్చినదిగాని లేకున్న నాతండ్రి కడకు నేనును బోవలసినవాఁడనే గద! ఇప్పుడుమాత్ర మేమైనది?

ఉ. భాగముపంపకున్న ననుఁ ♦ బంపకతప్పఁడు కాలుపీటికిన్
బ్రాగఘుమిట్లుపండెఁ బిత్రు ♦ వాగను శాసనమూలకంబుగా
నేగతినింకఁ బోదు నిఁక ♦ నేగతిఁ దమ్మునిసంహరింతు; దు
ర్యోగమునాకు వానికిను ♦ యోగముఁ గూర్చె విధాతకూళయై.

చ. కరమునగాండివిన్ దనదు ♦ కన్నుల ఫాలవిలోచనున్ హృదిన్
సిరిమగనిన్ గణించుకొని ♦ చిన్నెలవన్నెలఁ దేలు తమ్మునిన్
గరమరుదారఁ జూచి ♦ ప్రతికార్యముఁ జేయఁగ లేక సిగ్గుచై
శరణముఁ జొచ్చు నాకునిఁక ♦ సౌఖ్యము లేడ? మరేడ భాగ్యముల్.

చ సకలఫలప్రదాతలు ♦ సౌఖ్యమొసంగెడు భూములార! వా
రకమదిరాక్షి గాఢపరి ♦ రంభతరంగవినోదరంగసాం
గకజనితోత్సుకంబులయి ♦ క్రాలెడు సౌధములార! నేటితో
నకట! ఋణంబుదీఱెనుగ ♦ దా! యిఁకమీకును నాకునిట్టులన్.

గీ. అతనిభాగంబునతనికీ ♦ యఁగనోప
దెసిరితోఁ బోరిప్రాణంబు ♦ లీయనోప
దకట! నామానసంబిట్టు ♦ లడవివహ్ని
మృగయుమధ్యనుబడినట్టి ♦ మెకముపోల్కి.

ఈమనోరుజనుండి తప్పించుకొను నుపాయమేమియున్నది?

చ. కలుకుమనంబ! నీవిటుల ♦ గాఱియబెట్టుట న్యాయమా? సహో
దరుఁడనివానిభాగమును ♦ దప్పకవానికొసంగనౌనటం
చెలుఁగవా? తెల్పవేదా! యిటు ♦ లీర్ష్యనుబూనుచు రాత్రులెల్లజా
గరమునుఁ జేసెదో? యిఁకవి ♦ కాసము లేదొకో! మేలు లేదుకో?

అయినను దీనినిట్లు దూషింపనేల? ఇది నామంచినే ఘోషించుచున్నది. పోనీ? కొన్నాళ్ళు పట్టణము విడిచి పారిపోవఁదలంతునేని,

చ. జనములునవ్వరో? హితులు ♦ చాటునమాటునఁ గేళిసేయరో?
యనయము సేవకాళియుప ♦ హాస్యముసల్పదొ? నాదు కామినీ
జనములుసిగ్గుఁ జెందితమ ♦ సౌఖ్యము లేటను గల్గఁదిట్టరో
యనుపమవంశకీర్తినిటు ♦ లాఱడిపుచ్చఁగనేలకూళనై

ఎటులైనఁ బ్రభాకరుఁడు చంపఁబడు నుపాయముదొరకిన సర్వశ్రేయోమూలముగనుండును. ఆకార్యము నాచేతులారఁగానోపదు. దీనికి సహాయమగు నుపాయమన్వేషించెద.

(అంత ఢంకారవము వినఁబడుచున్నది).

(మొగమెత్తి) ఈఢంకారవమేమియో ! నాప్రయత్నము జయసూచకమయ్యెనా?

(అంత నొకసేవకుఁడు ప్రవేశించుచున్నాఁడు).

కల— సేవకా! ఏమియీవాద్యఘోష?

సేవ-నివేదించెద. రేపుమహారాజుగారి గరిడీశాలలో మల్లయుద్ధముజరగునఁట. మనయూరఁబ్రసిద్ధికెక్కిన రుద్రమల్లునితోఁ బోరఁ దగినప్రతివీరునకై చాటించుచున్నారు.

కల--(సంతోషముతో) అట్టులనా? మహారాజుగారు బాగుగనాలోచించి యీకార్యము సంకల్పించినారు.

సేవ- ఎందులకయ్యా!

కల-- సకలసుగుణాకరుండయిన మన కీర్తివర్మమహారాజును బదభ్రష్టునిఁజేసి తానురాజ్యభారము వహించిన పిదప రాజ్యములోని మహాశూరులకందఱకు నీరాజుపయినయిష్టముకలిగినది.

సేవ.. అది తెలిసిన విషయమే?

కల--వారందఱునుబనిలేక తీరికకూర్చుండినయెడలఁ దనపై నెట్టియాలోచనలఁజేయుదురోయను నొకతలంపును నిట్టి మల్లయుద్ధముల నేర్పాటుచేసినయెడల వారందఱు బయలువెడలి యొకరివెంబడి యింకొకరు యుద్ధములయందుఁ జనిపోవుదురను నింకొకతలఁపునుగలిగి యిట్టులనేర్పాటుచేసినాఁడు అవునుగాని యీరుద్రమల్లు మంచిశూరుఁడేనా?

సేవ-దేవా? ఆయనమల్లురలో మంచిశూరుఁడు.

కల--మంచిది నీవు పోవచ్చును.

సేవ-చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు).

కల--(తనలో) ఆహా! దైవమునాయందేయున్నట్టులున్నాఁడు. ప్రభాకరునిఁ జంపించుటకు మంచిసమయముదొరకినది. అతనినిఁ జల్లనిమాటలనుబ్బించి వంశప్రతిష్ఠల నిలుపుమని బుజ్జగించి యీరుద్రమల్లుపైఁ బురిగొల్పితినా యీతఁడు నిక్కముగా వధింపఁబడును

ఇదియేమంచి యుపాయము.

మ. ప్రియుఁడా! యంచును జేరినమ్మకము ప్రా ♦ పింపంగమాటాడిసం
శయముల్ మానిపిమల్లు పెఁజనఁగను ♦ త్స్నేహంబుసంధింతు; ని
శ్చయమా జిన్ మనతమ్ముఁడోడియసువుల్ ♦ చాలించుటల్ మల్లుచేన్
బ్రియముల్ సేకుఱుదానునాకు భగవ ♦ త్ప్రేరేపణంబిట్టిదే.
మఱియును,

చ. ముదమునమల్లుఁ జేరిమన ♦ మోసము వానికెఱుంగఁదెల్పి, స
మ్మదముఘటింతు నేని బహు ♦ మానముసీక నోసంగువాఁడనం
చెదఁ బెనునమ్మకంబు ఘటి ♦ యించి నుతించెద వానినెంతయుఁ
బిదపనుదీరదే మన య ♦ భీష్టము; మల్లుడసాధ్యుఁడేగదా?

ఇదియే మంచియుపాయము. ఇట్టులఁ జేసెదగాక. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

రంగము 4. ప్రభాకరుని సౌధము.

ప్రభా—(తనలో) సోదరుఁడగు కలహంసుఁడు మొన్న నాతో భాగము పంచియిచ్చెదనని నమ్మించిపోయి యింతవరకు నిశ్శబ్దమువహించి యున్నాఁడు. దీనినిఁజూడఁగా ముందపకృతినిఁ జేయఁదలంచి యప్పటిబాధానివారణమునకై యాపన్నాగముఁబన్ని తీపిమాటలతోఁ గాలముగడపినట్టులున్నది.

గీ. అపకృతినిఁ జేయఁబూనిన ♦ యట్టిఖలుఁడు
మేలిమాటలముందు న ♦ మ్మింపఁ జేయు
విషముఁబెట్టఁదలంచు వి ♦ ద్వేషిమధుర
భక్ష్యములదానినిమిడించి ♦ వాడినట్లు.

అయిన నిది ప్రథమపర్యాయముగనుక మోసపోయితిని.

గీ. గట్టినేలయటంచు నో ♦ కండుకాలి
నూదినిలుపును నది దొంగ ♦ యూబియైన

చరణమా వెన్కనిడు నే? మో సంబుఁబొంది
మరల నెటువిశ్వసింతు సో దరునినైన.

కావున సారంగునితోఁగలిసి కలహంసుఁడున్న యెడకుం బోయి వానిని సాధించియైన నాభాగమును సంపాదించుకొనెదనుగాక.

[అంతఁ గలహంసుఁడు ప్రవేశించుచున్నాఁడు]

కల— తమ్ముఁడా! క్షేమమా? నిన్నటి నావిలంబమునకోర్చి క్షమింతువని తలంచెద.

ప్రభా— క్షేమమే! విలంబమున కాత్రపడుచుంటినిగాని నీరాక నామనస్సున కుపశాంతి కలిగించెను.

కల— అట్లయినఁ బరమసంతోషము.

ప్రభా— ముందు జరుగవలసినపని యేమి?

కల— తమ్ముఁడా! వేఱ చెప్పునది యేమి? పెక్కుమాటలవాఁడఁగాను. పితృమరణశాసనప్రకారము నీభాగము నీవు తప్పక కైకొనవలసినదే. దానికేమియాక్షేపణ. ఇదిగో మరణశాసనము. (అని చూపుచు) నేనిదివర కాతంక పెట్టినకారణ మిదిసుమా!

ఉ. చిల్లరవాండ్రతోఁగలిసి చిన్నతనంబునఁ గోడెగాఁడవై
పల్లవపాణులంగవిసి భాగ్యముఁ జూఱఁగఁబుత్తువంచు నే
నుల్లమునందలంచి యటు లూరకయుంటిని; సద్గుణుండవౌ
టెల్లయెఱింగినేఁడిదె త్వదీయవిభాగముఁ బంచియిచ్చెదన్.

ఈసంగతి నిదివరకేల చెప్పకుంటివంటివేని,

చ. చనవుననుండుటన్ బెదరఁ జాలెదుమాటలనంచు నేనటుల్
గనలఁదలంచితిన్ బొలుత; గౌరవహాని ఘటించువేళ నీ
ధనమును నీకె పాలిడుచుఁ దమ్ముఁడు నన్నుయుఁబోలెనుండుటల్
ఘనమనినీదుకోరికప్రకార మొనర్పఁగఁబూనితిన్ మదిన్.

భాగముఁబంచియీయ నీయకొనలేదను నపఖ్యాతి యొక్కటియే నన్నుఁ జెందవలసియున్నది మనముువ్వురలోఁ బ్రియసోదరుఁడు గళానిధి విద్యావ్యాసంగమునకై కాశికిఁబోయియున్నాఁడుగదా?

(కన్నీరు పెట్టుకొని)

గీ. బహుదినములాయెగాఁ బ్రియ ♦ భ్రాతతరలి
కాశికై; కండ్లు కాయలు ♦ గాచె వానిఁ
జూడకునికిని నేనెట్లు ♦ చూడఁగలనొ
కాశికిని గాటికేగుటొ ♦ క్కటియెయండ్రు.

వానిభాగమును నాదానినిఁగూడ నీవే యనుభవింపవచ్చును. వంశ ప్రతిష్ఠల నిలిపినంజాలు. గతకార్యమునకువగచి యింతదూరము నీతో వివరింపవలసివచ్చినది. ఏమోయంటనని గమనింపకుము.

ప్రభా—(నమ్ర!) భ్రాతా! నీవింతగా నాకడఁ జదువనక్కర లేదు.

గీ. బహుళపశ్చాత్తపనమొంది ♦ భ్రాత! నీదు
దుష్టహృదయంబుమాఱుచు ♦ దొడ్డదయ్యె
మలినహేమంబు కుంపటి ♦ మంటలోని
కాకచే వర్ణముల్ దేలి ♦ క్రాలినట్లు.

కల—తమ్ముఁడా! నీతో నొక్కసంగతి ముచ్చటింపఁదలఁచి సంశయ పీడితుఁడనై యున్నాను.

ప్రభా—సంశయమువలదు. తేటపఱపుము.

కల—తమ్ముఁడా! నామీఁద నీకెట్టి సంశయమును లేదని నామీఁదనొట్టు పెట్టుకొని యొక్కసారి గాఢాలింగనముఁ జేసుకొమ్ము.

ప్రభా—మంచిది. (అట్లుచేయుచున్నాఁడు)

కల—వినుము. ఇప్పటి మనమహారాజు ధనవర్మ మన శత్రుకోటిలోని వాఁడు.

ప్రభా—అవును. మనతండ్రిగారప్పుడప్పుడాసంగతి నాతో వాక్రుచ్చుచు వచ్చిరి. అయిననేమి?

కల—ఆతని నిరంకుశప్రభుత్వతీక్ష్ణతకోడి మహాశూరులందరు మూల మూలల దాగుచున్నారు.

క. ఖరకిరణుఁడు దన తేజము
హరిదంతములందుఁబవలు ♦ వ్యాప్తము సేయున్

నెఱిపొందితారకావళి
మఱుఁగునఁబడియుండుఁగాదె ♦ మహిమలడంగన్.

ప్రభా.-- నిజమే! అయిన నిప్పుడు చేయవలయునదియేమి?

కల— ఆమహారాజుతో సఖ్యమువాటించుకొనుటమనకెంతయుమంచిది.

ప్రభా.--అది యెట్లు సంఘటిల్లును?

కల— దానినేఁజెప్పుటకు సంశయపడుచున్నాను.

ప్రభా—సంశయము వలదంటినిగదా.

కల — తమ్ముఁడా! గరిడీశాలలో నేఁడొక మల్లయుద్ధముజరుగును. రుద్రమల్లుఁడే యచట వీరుఁడు. వానితోఁబోరి జయించుశూరుఁడు గావలెనని పురవీధుల నీదినము చాటఁబంచినారు

ప్రభా—అట్టులనా అందుకుఫలము?

కల— మహారాజు దనకన్యనిచ్చి వివాహముసేయునఁట. ఇదిగో నా రతనాలబొమ్మ చిత్రపటము. (అని చూపుచున్నాఁడు)

ప్రభా—(అందుకొని యొకసారితిలకించి తలపంకించుచున్నాఁడు)

కల— నీవేమనినను సరేగాని యీకన్య నాముద్దుమఱఁదలుగానోచెనేని నేనెంతయు సంతసింతును. చూచితివా యీరామామణి సౌందర్యము.

గీ. రామగాదిది సుగుణాభి ♦ రామగాని
లేమగాదిది ముఖజిత ♦ సోమగాని
భామగాదిది సౌందర్య ♦ ధామగాని
రమణిగాదిది మరునిహా ♦ రమణిగాని

ఉ. మాకొఱకై సృజించెవిధి ♦ మాన్యసదన్వయకీర్తిఁ బెంపఁగాఁ
ప్రాకటశౌర్యధుర్యదృఢ ♦ బాహుబలాకరమూర్తిగానినున్
నీకొఱకై సృజించె రమ ♦ ణీమణి బంగరుబొమ్మ సద్గుణా
నీకవిరాజితన్ రుచిర ♦ నీలసుకుంతల రాజపుత్రికన్.

ప్రభా—(తనలో) ఈపటము నన్ను మోహపెట్టుచున్నదే.

గీ. చిత్రగతయగుకన్యపైఁ జిత్తమెల్ల
కుదురువడియెను గోరికల్ గొనలుసాఁగెఁ
బ్రసవసాయకుఁడిట్టుల రాగబీజ
ములనువెదచల్లి తుదకునే ఫలములిడునో?.

(ప్రకాశముగా) అన్నా! నీసంకల్పము తేటపడినది గాని మీబోటి మహాశూరులు వేనవేలుండ నేనా యీపనికిఁ బూనుకొనువాఁడను.

కల— (నవ్వుచు) నేనా పూనుకొనవలసినవాఁడను. సరిసరి. పురమెల్ల నిన్నే తగుజోడుగా నేర్పఱిచెను.

శా. ఔరా! రాష్ట్రమునందు నిన్ మిగులు శూ రాగ్రేసరుండేడ? వి
స్ఫారోదారపరాక్రమంబునను దో స్సారంబువాటించి నీ
వారంగంబున నిల్వ మల్లుఁడఁటఁ దోఁ కాడించి వెన్నీయఁడే?
యీరాజాత్మజఁ జెట్టఁబట్టుటకు నీ వేకావె పాత్రుండవా.

మఱియు నన్ను రంగమునకుఁ బొమ్మనెదవా యది నీకేకాదు వంశమునకుఁగూడ నపఖ్యాతి గలిగించును. నీయెడల నాకేకాదు మనతండ్రికిఁగూడ నెట్టి యభిప్రాయమున్నదో నీవెఱుఁగవా?

చ. పలికెగతించువేళను బ్రభాకర! మత్ప్రీతివేమొగాని స
త్కులమునకెల్ల నీవలన గొప్పయశంబు ఘటిల్లునంచు; నేఁ
బలుమఱుఁ జెప్పనేటికి న పారపరాక్రమునిర్జితారివై
చెలఁగెదు నీకు; నాపయిని జిత్తముపోలినలీలఁ జేయుమా.

ప్రభా— అగ్రజా!

గీ. ఈవుపల్కినపల్కుల నెంచియెంచి
తండ్రిగూడినవాక్యముల్ తలఁచితలఁచి
యధిపువియ్యంపుఫలముల నరసియరసి
పోయివచ్చెద మల్లుతోఁ బోరుటకును

కల— తమ్ముఁడా! బహుసంతోషము. కరవాలకవచాదుల సేవకులచే నాయత్తముచేయించుకొమ్ము. నీకువిజయమగుఁగాక. భాగముల సంగతి మెల్లుట మాట్లాడుకొనవచ్చును.

ప్రభా—మంచిది. (ఇద్దరు నిష్క్రమించుచున్నారు.)

రంగము 5. కోటయందలి గరిడీశాల.

[ధనవర్మయు, సరసబుద్ధియు, దదనుచరులు నొకప్రక్క నాసనములమీదను, పౌరులొకప్రక్కను, నంతఃపురస్త్రీలు సౌధోపరిభాగమునను గూర్చుండియున్నారు.]

ధన—సరసబుద్ధీ! పౌరులందఱు వినోదావలోకనాభిలాషులైయున్నారు గనుక నిఁక రుద్రమల్లునిఁ బిలిపింపుము. జాగుచేయవలదు.

సర—చిత్తము. సేవకా! రుద్రమల్లుని వైళమగొనిరమ్ము. పొమ్ము.

సేవ—చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు)

ధన—మంత్రీ! రుద్రమల్లుతోఁ బోరుహారెవరైననున్నారా?

సర—రంగభూమి మల్లుఁడుప్రవేశించినంగాని పౌరుల పౌరుషాతిరేకములు బయల్పడవు.

ధన—అట్టులనా? మంత్రీ! నాకిట్టివినోదములయం దత్యుత్సాహము సుమీ.

సర—అతిబలభుజాదండప్రకాండులగు దేవరవారికిం దుత్సాహ ముండవలసినదే. అదుగో సేవకుఁడు రుద్రమల్లుతోఁ బ్రవేశించుచున్నాఁడు.

ధన—అబ్బా! ఆమల్లుఁడు పేరునకుఁదగిన ట్లతిరౌద్రమూర్తియై వెలుగొందుచున్నాఁడు.

మ. కనులన్ గుంకుమరేఖలుల్లసిల న ♦ ల్కన్ భ్రూయుగంబెత్తి సా
ధనముఖ్యంబులఁద్రిప్పుకొంచు నతిరౌ ♦ ద్రంబిట్లు రూపొందెనో
యనగన్ భీషణరోషవిస్ఫురణ బా ♦ హాస్ఫాటనంబొప్ప సం
హననవ్యాప్తినిదుర్నిరీక్ష్యుఁడయి యా ♦ హా!మల్లుఁ డేతెంచెడిన్.

(అంత సేవకుఁడు రుద్రమల్లునితోఁ బ్రవేశించుచున్నాఁడు)

రుద్ర--పంచచామరము. జోహారు రాజవర్య! ధీర! ♦ శూర! మీకు దేవికిన్
జోహరు సభ్యపాళికెల్ల ♦ శుభ్రకీర్తిమంత్రికిన్
విహారమే నొనర్తు రంగ ♦ వీథిఁ జూచి మెచ్చి తా
రహోయనంగ శత్రువార ♦ మారఁ దేరి కేరెదన్.

(అని గదను ద్రిప్పుచున్నాఁడు)

(సభ్యులవంక దిరిగి)

ఉ. ఏనిబలాన వైరివరు ♦ లెల్లరు స్వర్గసుఖంబుఁ జెందిరో
యేని యవక్రవిక్రమ మ ♦ హీనత నెందును మొక్కవోవదో
యా నిశితప్రతాపుఁడను ♦ నందురు నన్నిల రుద్రమల్లుఁడం
చో నరులార! రండు చవి ♦ నూనఁ దలంచిన మత్ప్రతాపమున్.

(అని కాలుదువ్వి బాహాస్ఫాటనము సేయుచున్నాఁడు)

[అంతనొక వృద్ధశూరుఁడు తనకుమారులు సువేగుఁడు, సుకాయుఁడను నిర్వురతో రంగభూమిఁ బ్రవేశించుచున్నాఁడు]

సువే-- మహారాజప్రభో! వందనము చేసెద. సెలవైన నొక్కసారి యీమల్లునితో రణరంగమందు విహరింపఁదలఁచెద.

ధన— మంచిది. పరమసంతోషము.

సువే-- (సన్నద్ధుఁడై) చిత్తము. (మల్లునిఁ జూచి) ఓరిమల్లుఁడా!

సుగంధి॥ దంభమేల కూళ! నీప్ర ♦ తాపమేపు చూపరా
సంభ్రమంబదేల సాక్షి ♦ శౌర్యమొండెదీన; నా
రంభమయ్యె సంగరమ్ము ♦ రమ్ము వమ్ము నర్తు నీ
శుంభదఖిలవిక్రమమ్ము; ♦ సొమ్ము నాజయమ్మికన్.

రుద్ర-- ఓరీ ప్రేలరీ? నాది దంభమా! జయము నీసొమ్మా!

పంచచామరము. బిరానఁ బోరికేగుదెంచి ♦ బిట్టుచుట్టిముట్టెదే
సరోషవహ్ని ప్రజ్వరిల్ల ♦ శౌర్యవార్ధి ముంచెదన్
ధరాధినాథుఁ డాత్మలోన ♦ దభ్రహర్ష మొందఁగన్
బోరింబోరిన్ రణానఁ బారి ♦ పోకుమోరి శూరుఁడా!

సువే--నేనా పారిపోవువాఁడను. రమ్ము.

(అని డీకొనుచున్నాఁడు. మల్లుఁడు పైకుఱికి కత్తుకఁ బట్టుకొని నేలపైవైచి కొట్టుచున్నాఁడు. సువేగుఁడు రామరామాయని మరణించుచున్నాఁడు)

ధన-- హరిహరీ! (అనుచున్నాఁడు)

సరస-- ఎంతపాప మెంతపాపము.

సరో-- అక్కా! కమలినీ? ఎంత ఘోరము.

కమ-- సోదరీ! నిజమే. నాయొడలు ఝల్లుమనుచున్నది.

వృద్ధుఁడు-- (రోదనముచేయుచు)

మ. అకటా! దారుణకర్మమా! సుతుని బాహాటోపశౌర్యాబ్ధిమా
మకభవ్యాన్వయదీపకున్ వినయు సన్మాన్యున్ లసల్లక్షణున్
సుకృతిన్ గన్నుల చందమామఁద్రుటి నిచ్చోమల్లుచేఁజంపి కొ
తుకమున్ నామదిలోనఁద్రెంపి జగమెంతో చీకటిన్ గప్పితే?.

(అని సుతునిపైఁబడి యేడ్చుచున్నాఁడు)

సుకాయుఁడు- (తండ్రినిఁజేరి) తండ్రీ! దుఃఖించి యేమిప్రయోజనము?

గీ. జనక! శూరులువ్రాయిన సరణిఁబోయె
శూరవరుఁడైన మద్భ్రాత శోక మేల?
జగతిఁబ్రాణంబునిత్యమే? సర్వమెఱిఁగి
యకట! శోకింపనగునె మీ యంతవారు

మఱియు గీ. కొదువయేటికి నాయంత కొమరుఁడుండ
నన్ను దీవించిపంపుఁడీ యన్న యున్న
యెడకుఁబంపెద నామల్లు నిపుడెమీర
లందరునుమెచ్చ ధరణీశుఁ డౌనసంగ.

వృద్ధుఁడు--కుమారా! శౌర్యనిధీ! నిజమే దుఃఖించుటవలనఁ బ్రయోజనము లేదు. జాగ్రతగాఁ గృషిచేసి మల్లుని వధించిరమ్ము. నీకు జయమగుఁగాక.

సుకా--చిత్తము. మహారాజా! సెలవిచ్చెదరా?

ధన-- మంచిది.

సుకా--(రంగమునకుఱికి బాహాస్ఫోటనముఁ జేయుచు)

మత్తకోకిల. ఓరిమూఢ! మదీయసోదరు♦నుత్తమోత్తముశౌర్యదు
ర్వారధీరు నపారవీరప♦రాక్రమాన్వితుఁజంపితే
పోరనిల్వుము మద్భుజాంతర♦భూరిపంజరపీఠినిన్
గ్రూర! గ్రుచ్చుచుఁజంపెదన్నినుఁ♦గూడఁబంపెదనన్నతోన్

రుద్ర--పంచచామరము. అరేదురాత్మ! పోరఁజంప♦నౌనెనన్ను నీకుర
మ్మెఱుంగవేత్వదగ్రజుం♦దొట్టిపాటుఁజెందెనో
సరేయటంచు నత్తువేనిఁ♦జావునిక్కమిందునీ
శిరంబునుగ్గుచేసి పొట్టఁ♦జీల్చెదన్ క్షణంబునన్.

(అని పైకుఱికి వక్షస్థలముఁ గ్రుద్ది మెడవిఱిచి చంపుచున్నాఁడు. సుకాయుఁడు కృష్ణకృష్ణాయని మరణించుచున్నాఁడు)

ధన--సరస- ఎంతపాప మెంతపాపము! వీఁడునుఁగూడనిహతుఁడయ్యెనా?

సరో-- కృష్ణాకృష్ణా! సంతాపము సంతాపము.

కమ-- సోదరీ! ఇదిభయనిదానమైనసంగతిగదా? ఈమల్లునిఁజంపువారుండిన సంతోషింతునుసుమా

వృద్ధుఁడు-(శోకించుచు)అయ్యయ్యో! ఎంతఘోరకర్మము. హా!సుకాయా! నన్ను విడిచి మీయన్నకడకుబోయితివా?

గీ. భ్రాతృవత్సలతాభావ♦రచనకొఱకు
మల్లునిజయింతుననుచు న♦న్నాయఁజేసి
యన్నతోడనుబోతెనా♦యన్న! మిమ్ము
విడిచినేనెట్టులింక జీ♦వింతునకట!

ఓరీ మల్లనాతకా!

గీ. వృషభములఁబోలునిద్దఱి♦పిల్లవాండ్రఁ
బెద్దపులివాచుఁబొట్టను♦బెట్టుకొంటి
ద్రోహిమల్లుఁడ! రణమందు♦నోర్చిసుతుల
జీవములతోడ విడుచుట♦సేగియానె?

అకటా! హావిధీ!

క. ప్రోడవు సుతులనుకొమ్మల
జోడును మల్లుఁడను గజము♦నూయాపరతన్
జోడించి విడిచివై పఁగ
మోడును ననుఁగాంచి చాల♦ముచ్చటపడెదే?

(అని యుద్ధమునకుఱికి) ఓరోరి మల్లహతకా! నాతోడఁగూడఁబోరి నాసుతులున్నయెడకు నన్నుఁబంపుము- (అని యఱచుచున్నాఁడు)

[అంతటఁ గవచదేహియు గదాపాణియు నైన ప్రభాకరుఁడు
ప్రవేశించుచున్నాఁడు]

ప్రభా—ఓరీ మల్లుఁడా! మూఢచిత్తా! ఆవృద్ధుని కెంతయాపత్తు ఘటించితివి.

చ. అకట! కుమారరత్నముల♦నాహవదోహలులన్ వధించి యూ
రక యపకీర్తిఁగొన్న బలు♦రక్కసివే నినుఁజంపఁబాపమే?
ప్రకటమదీయగాఢతమ♦బాహుయుగాంతరలగ్న దేహివై
యిఁక మరణించువేళ గణి♦యింపవె? నీదగుదుష్టకృత్యముల్.

కాచుకొమ్ము (అని వృద్ధునిఁజేరి) పితృసమానా! శాంతింపుము శాంతింపుము. నీ కుమారసింహములకు జరగినదుర్మరణమునకేఁ ప్రతిక్రియ సేయఁబూనుకొంటిని.

ఉ. జోడుగనున్న సోదరుల♦జోదులఁద్రుంపి పరాభవించి యీ
గోడునునీకుఁదెచ్చె నిది♦గో మదియించిన మల్లుఁడట్టి కి
గ్గాడినిఁజంపి నీమదికిఁ♦గల్గఁగఁజేసెద శాంతికొంత నన్
మూడవపుత్రుగాఁగ దల♦పోయుముపో యెదభక్తిమ్రొక్కెదన్.

వృ— (కౌగలించుకొని) అన్నా! విధి యాదరంచువారిని నాకుఁగన్పరచెనా?

ఉ. వృద్ధునిఁబ్రోవవచ్చిన ర♦మేశుఁడవో పరమేశ్వరుండవో
బుద్ధికిసంతసించితి న♦పూర్వదయాళుఁడవీవుగూడ నీ
యుద్ధమునందుఁగూలుటకు♦నొల్లను మల్లుఁడవధ్యుఁడయ్య!నీ
వృద్ధపితల్ ననుంగుఱేఁచి♦యెడ్వరో! జీవధనంబులొల్లవో.

ప్రభా-- గీ. నాకుఁబిత లేఁడు పితవీవె♦నాకుఁగూడ
నన్నలిద్దఱు లేరను♦కొన్నవారె
బ్రహ్మచారిని నేకాకిఁ♦బౌరుషంబె
నాదుధ్వజసీమవెలుగు చి♦హ్నంబుగంటె?

వృ— నాయనా! నీయట్టి సౌందర్యమూర్తిని నామల్లహతకుని బారి బడఁజేయనొల్ల

ప్రభా--గీ. పడనుబడనయ్య! యామల్లు♦బారిఁబడను
గొడుకులిర్వురు పడుటచే♦నెడదఁగల్గు
శోకభరమున నీవిట్లు♦వ్యాకులంబుఁ
జెందెదింతియగాని ని♦ర్జింతువాని.

వృ— ఇఁక నేనేమి చెప్పఁగలను- దీవించిపంపెదను-

ప్రభా-- మంచిది- (రాజువంకకుఁదిరిగి) మహారాజా! సెలవు

ధన— మంచిది- నీవు మూడవవాఁడవుగాఁబోలు

ప్రభా-- కాదు- నేను మొదటివాఁడనే

ధన—-ఎందునకు-

ప్రభా--మల్లుని గెల్చుటకు

ధన—అట్టులనా? చూతముగాక- మంత్రీ!యీస్ఫురద్రూపియెవ్వఁడో? నిజముగా శౌర్యస్ఫూర్తిచేఁ బ్రకాశించుచున్నాఁడు

సరస-- దేవా? ఈతఁడెవఁడో నాకును దెలియదుగాని మీరు సెలవిచ్చినదిమాత్రము సరిగా నేయున్నది

సరో-- (తనలో) ఈమహానుభావుఁ డతిశూరుఁడును రుచిరాకారుండును నాభిజాత్యుఁడుగాఁ గూడ నున్నాఁడు- ఈతనిఁజూచినప్పటి నుండియు నేదియో యొకవిధమయిన వికారము నామనస్సున నంకురించినది- ఈతఁడీ యుద్ధమునుమానిన బాగుండునుగదా! (ప్రకాశముగా) అక్కా!కమలినీ? ఈతఁడెవ్వఁడే? ఈసుకుమారుఁడాకఠినకాయుని జయించునా?

కమ-- సోదరీ? ఫలితము చూడవలసియున్నది- ఈతఁడతిసుకుమారుఁడు గానేయున్నాఁడు

ప్రభా-- (సాధగతులగు రాజస్త్రీలనుఁజూచి సగౌరవముగాఁ • దనలో ఆహా! ఈయంతఃపురవాసినుల చక్కఁదనము- శంపాలతికలవలె నిద్దఱుజవ్వనులా కామినీపఙ్క్తిలో వెలుఁగొందుచున్నారు. మఱియు నాయిద్దఱిలో వలప్రక్కనున్న రమణీలలామ నాహృదయము నెంతయు నాకర్షింపుచున్నది. ఈమెయే కాఁబోలు నా యన్న కలహంసుఁడు వర్ణించినయామె- ఆమెయు మధ్యమధ్య కటాక్షబాణముల నాపై నేయుచున్నది- అన్నా! నాయవస్థ యిప్పుడు మిక్కిలి చిత్రముగానున్నది-

ఉ- చూపులఁదూపులేసి నను♦స్రుక్కఁగఁజేసెనుసీలతాంగి; యా
టోపవిజృంభణంబునఁ బ♦టుప్రదరంబుల మల్లుఁడేయుఁగా
యీపయి;రెంటికగ్గలము♦నేనయి మారునితోడ మల్లుతోన్
బాపురె? యేకకాలమున♦భండనమున్బొనరింతు నిచ్చటన్॥

(అని మల్లునిఁజూచి) ఓరిమల్లుఁడా! యుద్ధమునకు సిద్ధముగానున్నాఁడవా?

రుద్ర—(ప్రభాకరునిఁ గలయఁజూచి తనలో) ఆహా! యీతని ముఖవర్చస్సుఁజూడఁ గలహంసునిపోలికలున్నవి- ఈతఁడు ప్రభాకరుఁడుగానోపు- ఈతని వధింపుమనియేగదా కలహంసుఁడు నాకు బోధించినది- ఈకార్యము జరిగిన నాకు మంచి పారితోషికము లభించును- అయినను వీనిఁజూడ నసాధ్యుఁడుగానున్నాఁడే!

క. కడువెడఁదయైన యెడఁదయుఁ
బుడమిందుల లేని దీర్ఘ♦భుజయుగ్మంబున్
జడిపించునట్టి కనుబొమ
లడరఁగనితఁడొప్పు భీము♦నట్టులఁజూడన్.

(ప్రకాశముగా) ఓరీ తులువా? నీతోయుద్ధముఁజేయుట కాయత్త పడవలెనా? రమ్ము.

ప్రభా--ఓరిమల్లుఁడా! నీవునీచకుఁడవు. మా టలమర్యాద నేర్చుకొమ్ము

* కవిరాజవిరాజితము *

పలుకుల నేమి ప్రయోజనముండును ♦ బాహుపరాక్రమ మొక్కటిగా
వలయు బలాఢ్యుఁడవై వెలుగొందినఁ ♦ బట్టుముపట్టులు మల్లుఁడ! నీ
యలఘుభుజాబలదర్పపరీతవి ♦ హారములందఱు చూతురుగా
విలసదుదారగుణాగుణ మెంచఁగ ♦ విక్రముఁడుర్వివుఁడుండునుగా.

రుద్ర--ఓరిశూరుఁడా! బహున్యాయవాదివలె మాట్లాడుచున్నావు.

* మహాస్రగ్ధర *

అదిగో! నిన్నెంచువారల్ ♦ యమగృహమునకా ♦ యత్తులై పోవలేదే?
మొదలన్ సంతోషచేత ♦ మ్మునసమరములో ♦ మూర్ఖ! నీ బొంట్లు చేరన్
బిదపన్ దుఃఖాబ్ధిమున్గన్ ♦ విడుతురుసువుల్ ♦ వీరధర్మంబిదేగా
కదనంబన్నన్ వినోదా ♦ కరమనిమదిలోఁ ♦ గాంచితే? వీతబుద్ధిన్

ప్రభా--(సౌధగతకన్యనుఁజూచి తనలో) ఈమల్లయుద్ధమే లేకున్నచో నీకన్యామణీసందర్శనముచే నానేత్రపర్వముఁ జేసికొనఁగలుగుదునా? అందులకే

చ. విమలగుణాకరంబులయి ♦ వింతలుగొల్పెడువస్తులెన్నొ నే
త్రములకగోచరంబగుచు ♦ దాగెడునయ్యయిచోట్ల వానినే
సమయమునందునైన ♦ గనఁజాలినచో మనమొందుహర్షమే
యమలసుఖంబటంచువిబు ♦ ధావళి పల్కుచునుండు నెంతయున్.

(ప్రకాశముగా) మల్లా! నీమాటలఁగట్టిపెట్టి కాలయాపనముసేయక రమ్ము. (అని యొండొరులు డీకొనుచున్నారు)

సరో--(తనలో) అన్నా! యుద్ధమునకుదిగినాఁడే. నేత్రసాఫల్యమైనదను సంతోషమునకుఁదోడుగా నీయుద్ధప్రచారమువలని దుఃఖముకూడఁ గల్గినది. ఏమిసేయుదును. ఈతని స్ఫురద్రూపమును గన్నులారఁ జూచితిని గాని సంభాషణసుధారసము గ్రోలఁగలుగుదునాయని సందేహించుచున్నాను.

రుద్ర-- ఓరిశూరుఁడా? ఏమయినదిరా?

ప్రభా--ఏమియుఁగాలేదు.

రుద్ర-- మంచిది. ఇఁక గదాసహాయమునఁబోరుదమురమ్ము-

ప్రభా--కానిమ్ము- నీయిష్టము [ఒండొరులు గదాసహాయులై పోరుకొనుచున్నారు]

రుద్ర--(తనలో) ఈప్రతివీరునిగెల్చుట కష్టముగానున్నదే. నాప్రాణములు తల్లడిల్లుచున్నవి.

గీ. బాహుబలమున నమించె న♦వ్వాయుపుత్రుఁ
దనగదాప్రౌఢి నాసుయో♦ధనునిమించె
నౌర! నేనెడ! నాకు జ♦యంబదేడ!
పారితోషికఫలమేడ!♦బ్రతుకదేడ!

(ప్రకాశముగా) ఓరీ? ధైర్యమునఁనిల్చితివా?ఇంకొకసారిరాఁగలవా?

ప్రభా--(కన్యనుఁజూచి తనలో)

ఉ. చూపు లపారమోహమును♦జూపినఁగాని స్మరప్రదీప్తశై
పాపము సారసోక్తుల కు♦పాయముగాంచమిఁ జింతనొందున
ట్లాప్రసవాంగి తోఁచెదను♦నాత్రత తెప్పలనప్పళించుటల్
దేవకుఁదేవ గెంటెదవి♦దీటున విచ్చుట నూర్పు పుచ్చుటల్

(ప్రకాశముగా) ఓరీ! యీసారి నాధైర్యముఁ గాంచెదవుగాఁక-

ఉ. చండరుషాగ్నికీల లతి♦సాంద్రత నిప్పులుగ్రుమ్మరింప వే
దండకరాభదీర్ఘ భుజ♦దండ సమావృతుఁజేసి,నీవు బ్ర
హ్మాండము బొబ్బరించునటు♦లార్వఁగ శౌండతనుండనాచు నీ
భండనమందుఁజంపెదను♦బాపురెయంచు నృపుండు మెచ్చఁగన్.

(అని మల్లుని నేలఁబడవైచి పైనెక్కి యొమ్ముఁగ్రుద్దిచంపుచున్నాఁడు. మల్లుఁడార్చుచు మరణించుచున్నాఁడు)

పౌరులు- వహ్వా మంచిపనిజరిగినది. దేవతలు నీశౌర్యమునుమెచ్చుకొందురుగాక.

ధన— .శబాస్- ఈశూరుఁడు నేఁజెప్పినట్లు గట్టివాఁడు.

సరస — ఈతఁడు వీరయోధుఁడు.

ప్రభా--(రాజును సమీపించి) దేవా సెలవు.

ధన-- (లేచి ప్రభాకరుని వీపుపైఁ జేయివైచి) నీవు మహాశూరుండవు.

చ. అతిబలశౌర్యమూర్తి వి లతాభశరీరుఁడవయ్యు; మంధర
క్షితిధరగర్వభేదియగు శ్రీసురనాథునిఁబోలె మల్లునిన్
హృతవరజీవయుగ్మని న హీనబలాఢ్యు భవద్భుజాబలో
న్నతివధియించి సంతసము నాకుఘటించితి వీసభాస్థలిన్.

ఓయి శూరాగ్రణీ? నిన్నుఁగన్న తలిదండ్రులను నామములనునీనామ
ముఁజెప్పి నాకుఁ గర్ణపర్వంబొనర్పుము.

ప్రభా--అవధరింపుఁడు

ఉ పేరు ప్రభాకరుండు; పిత పేరనఁగాధృతకీర్తి శౌర్యవి
స్ఫారితకీర్తిశేషుఁడు నృపాల! యతండిపు; డస్మదంబదా
పేరుగుణావలంబ, యతి వి స్తృతధర్మగుణావలంబయై
పేరువహించెనామె పృథివీతలమందున వన్నెకెక్కుచున్.

ధన-- ఓహో ! నీ వాధృతకీర్తిపుత్రుఁడవా ! చాలుఁజాలు ఇఁక నీ
వంశప్రతిష్ఠలఁ జదువనక్కఱలేదు.

ఉ. ఖేదముగల్గెనాకు ధృత కీర్తితనూజుఁడనంచుఁబల్కఁగా
నీదురదృష్టమేమనను నీవువిరోధివి నాదుకూర్మి నీ
పైఁదనరారఁజేయుటకుఁ బ్రాణములొప్పవు భవ్యచంపకా
మోదము బంభరంబునకుఁ బోలె రుచింపవునాకు నీపసల్.

నేను నీకొనరించునుపకారము నిన్నుఁ బ్రాణములతోఁ బోనిచ్చుట
యే. ఇఁకఁబొమ్ము. మంత్రీ! మనమిఁకఁబోవచ్చును.

సరస——చిత్తము. (అని ధనవర్మ, సరసబుద్ధియుఁ బౌరులును నిష్క్ర
మించుచున్నారు)

ప్రభా--(తనలో) ఎంతమంద భాగ్యుఁడను. శత్రుకోటిలోనివాఁడనని మ
హారాజు నన్ను నిరసించె. నిరసింపకున్న మాయన్న యన్న

యట్లు తనకన్యారత్నమును బారితోషికముగా నాకుఁ బ్రసా
దింప నోపునుగదా? (ఆలోచించి) ఛీ ! దీనికింతవిచారమేల?
ప్రాప్యవస్తువులెప్పటికినిఁ బోనేరవు.

గీ. దినము బాగున్నదిదియె తో ♦ డ్తెచ్చుసకల
భాగ్యములఁ గన్యకామణిఁ ♦ బ్రమదమలర
మోహరాగాంకురము పుట్టె ♦ ముదితహృదిని
మదనుఁడే కూర్చు మోహసం ♦ బంధములను.

వృద్ధు--నాయనా! మల్లునివధించి నా నేత్రచకోరచంద్రుఁడవై ప్రకా
శించుచుంటివా?

గీ. కంటకావృతబదరికా ♦ కాష్ఠము మృదు
కువలయదళాగ్రములచేతఁ ♦ గోయునట్లు
మొఱకు దృఢకాయు మదదీప్తు ♦ మోటు మల్లు
నెట్లుచంపితో! నీనవ ♦ మృదుకరముల.

ప్రభా--(సౌధపార్శ్వమునకుఁబోయి కన్యనుఁజూచుచు) ఎట్లా! భవదీ
యాశీర్వాదబలముచేతను మత్పితృవరప్రసాదముచేతను

గీ. దనుజవీరులఁజంపె న ♦ ర్జునుఁడొకండె
యొక్కహనుమంతుఁ డెందఱి ♦ యుక్కడంచె
నేగికల్గునె పెద్దలా ♦ శీర్వదింపఁ
బ్రబలదైవబలంబు నా ♦ పాలఁగలుగ॥

ఇఁకనీవువిచారింపక యింటికిఁబొమ్ము-

వృద్ధు--చిరాయురస్తు- నాతండ్రీ? నేనుబోయెదను-నన్ను మఱువకుము-

ప్రభా--మంచిది- (అంత వృద్ధుఁడు నిష్క్రమించుచున్నాఁడు)

అందఱుస్త్రీలును క్రమక్రమముగా సౌధమును దిగుచుండగాఁ

[సరోజినీ కమలినులిరువురు వెనుకకు నాగుచున్నారు]

సరో—(తనలో) ఈమానధనుని శౌర్యధురంధరుని జూచినప్పటినుండి
యు మనోవికారమునకు లోనగుటచే ముందునకుఁబోవఁ గాళ్లా

డకున్నవి- ఆగినచోఁ దోడిచెలులందఱు నపహసింతురుగదా? ఇఁక నేను బోవలసినదే

గీ॥ డెందమా! నిన్ను నిట్టులఁ ♦ గుందఁజేసి
తరలుచుంటిని నామనో ♦ హరునివీడి
ప్రాప్తముండిన సౌఖ్యముల్ ♦ బడయఁగలవు
ఓర్చుమీ కాలమే సమ ♦ కూర్చు నెల్ల॥

అయినను నీబాధాబోధకమైన యీముత్యాలహారమును నా మహామహుని కొసంగిపోయెద-

క॥ ముక్తాహారము! యవ్యోద
ముక్తాహారమును నీవు ♦ వ్రోయిన మొదలున్
శక్తిని యోగించుచు నను
రక్తిని శుభములనుఁ దెమ్మ! ♦ రమ్మా త్వరలోన్॥

(అని హారమును గ్రిందనున్న ప్రభాకరుని యొడిలో వేయుచుఁ గ్రేఁగంటఁజూచుచు ప్రకాశముగా) అక్కా! కమలినీ! ఈమహానుభావుని కీ పారితోషికము దగదా? ఏమియోగాని యాతనిఁగాంచినప్పటినుండియు నాకొకవిధమైన ప్రేమయును మనోవికారమును గలిగినవి-

కమ—(తనలో) సోదరి యాశూరునిఁజూచి మోహించినది- (ప్రకాశముగా) సరోజినీ! పారితోషికముదగదా! చాలదనుము- మన మిఁకఁ బోదమురమ్ము- (అనినిష్క్రమించుచున్నారు)

ప్రభా—(హారమునందుకొని)

ఉ. హారమ! యోయమూల్యమణి ♦ హారమ! మామకజీవనాంచితా
ధారమ! నేత్రయుగ్మసము ♦ దారమహద్ఘనసారమా! మనో
హారమ! నిన్నుఁబంపెనె య ♦ హా రమణీమణి మోహసూచనా
ధారముఁగాగమానదుమ ♦ దాత్యముసల్పెదె యింకమీఁదటన్

నాకడకువచ్చిన నీకేమిసౌఖ్యము?

ఉ. సారపటీరభూరిఘన♦సారసుగంధపరీతమౌచు నిం
పారెడు నాలతాంగికుచ♦పాళిసుఖంబులఁ జెందునీవు దు
ర్వారమదీయతాపమును గ♦రంబునడంపఁగఁ జేయవచ్చితే?
హారమ! నిన్ను నెట్లుకొని♦యాడెదమెచ్చెద నీసువృత్తమున్.

చ. తరుణికి మాఱుగా నెడదఁ♦దాల్చెద నిన్నిఁక జీవరత్నమా!
సురుచిరమోహరాశియగు♦సుందరిఁగూర్చిన దాఁక; నాపయిన్
సరసమనోజసౌఖ్యముల♦సందడిఁజిక్కులఁబడ్డగాని నన్
విరసునిగా గణింపకు మ♦వేలకృపాలలితాత్మకంబవై.

(అని హారమును మెడలో వేసికొని) ఈస్థలమునకు నేనెందులకు వచ్చితిని. ఇప్పుడు నేనెట్లుబోవుచుంటిని నాప్రస్తుతావస్థచిత్రముగా నేయున్నది

ఉ. ఇక్కడకేనువచ్చుతరి♦నీప్సితమారణధీరు మల్లునిన్
జక్కడగించుటే, యదియు♦సాగినగాని కృతార్థతన్ మనం
బెక్కదు; పోవువేళఘటి♦యిల్లెను నింకొకయుద్ధమక్కటా
యక్కమలాక్షిఁగూర్చిప్రస♦వాస్త్రునితోసిదియెట్లుదేలునో!

(అని నిష్క్రమించుచున్నాఁడు)

ఇది శ్రీమద్రమారమణీరమణచరణారవిందనిరంతరానూనధ్యాన
పారీణ బంధురాంధ్రకవితాధురీణ పరస్పరానురాగ
సూరమాంబా వేంకటామాత్యపూర్వతపఃఫల
రూప శౌనకసగోత్రప్రదీప తురగాన్వవా
యాంభోధిసుధానిధాన వేంకటాచలాభి
ధాన ప్రణీతంబైన సరోజినీనామ
నాటకంబునందుఁ
ప్రథమాంకము.

శ్రీ ర స్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

సరోజినీ నాటకము

ద్వితీయాంకము.

రంగము 1. అంతఃపురములోనిగది.

[సరోజినీకమలినులు ప్రవేశించుచున్నారు].

కమ-సోదరీ? ఈదినముననీమోముఁదమ్మి వసివాళ్ళువాడియున్న దేల ?

సరో-అక్కా! నేనేమనిచెప్పను?

కమ-సరోజినీ! నిజమగుకారణము వచింపుము. సందేహింపకుము.

సరో-నీవెఱుఁగనికారణమేమియును లేదు. నానోటఁబలికింపవలెనా?

కమ-నీజనకుని నిమిత్తమా?

సరో-అక్కా కాదు. నానిమిత్తమే?

కమ-(సంభ్రమముతో) నేనుండఁగా నీకు విచారమెందుకు?

సరో-కమలినీ! నాకున్న ధైర్యమదియొక్కటియేగాని నాసంతాప నివారణము నీవలనఁగూడ జరుగనేరనియంశముగనుక విచారించుచున్నాను.

కమ-(ఆలోచించితనలో) ఆహా! జ్ఞప్తికివచ్చినది. నిన్న నామల్లునిఁజంపిన ప్రభాకరునిఁ జూచినప్పటినుండియు మాసరోజిని కామవికారమునకు లోనైనది. అందులకే,

గీ. తనదుకంఠస్థహారమా ♦ తనికిఁదీసి
నెయ్యపుఁగుఱుతుఁగా నిచ్చె ♦ నెలఁత యపుడు
హృదయము నట్టులొసంగియా ♦ యింతి యిపుడు
ప్రసవసాయకశరముల ♦ బాధపడెడు.

అక్కటా! ఈమెఁదేర్చు నుపాయమేమి? ఈమెవిన్నఁదనమునను న్నచో నాకీ ప్రపంచకము సున్నగదా! (ప్రకాశముగా) అక్కా! మోహవిషయమున నా నీవు మనస్తాపముఁజెందునది సామాన్యుఁడగు ప్రభాకరునిఁగూర్చియేనా?

సరో-అవును. ఆతఁడు సామాన్యుఁడా?

గీ. ఆమహామహుజనకుఁడ ♦ నంతశూరుఁ
డర్థిజనదాత, మాతండ్రి ♦ ప్రాణమిత్రుఁ
డౌచుబిరుదుల నెన్నియో ♦ యందుకొనియె
నతనిసామాన్యుఁడనఁగ న్యా ♦ యంబె చెపుమ.

గీ. అతనిమించెను శౌర్యంబు ♦ నందునీతఁ
డందమున నావసంతుజ ♦ యంతుమించె
సత్కులీనుఁడు శ్రీలుండు ♦ జవ్వనుండు
నితనిసామాన్యుఁడనఁగనీ ♦ కెట్లు చెల్లు.

కమ-సరోజినీ? ఇవియన్నియు నిక్కమేగాని యీతనితండ్రి మాతండ్రికిఁ బరమవిరోధియే.

సరో-అయిననాకేమి? ఈకారణమున నాకును విరోధియేయనుకొనుము. మాతండ్రినిఁబట్టి నాకుస్నేహితుఁడేగద. ఆపైని మోహమునకును గులవిరోధమునకును దూరముసుమా!

గీ. పరమశాత్రవుఁడనిరుద్ధు ♦ పైని బాణు
సుతయుషాకన్య మోహంబుఁ ♦ జూపలేదె?
వజ్రనాభాత్మజప్రభా ♦ వతిమదనునిఁ
బ్రేమగొనలేదె మానెనే ♦ ద్వేషియనుచు.

పోనీ? నిజము వచింపుము. నీవాతనిఁ బ్రేమింతువా లేదా?

కమ-(నవ్వుచు) సోదరీ? చంద్రునిఁ జూచి యానందింపనివా రెవ్వరు?

సరో-అక్కా! నీవాతని వరునిఁగాఁ గోరెదవా లేదా?

కమ-మొదట నేయీసంగతి యసాధ్యమని నేనెఱుంగుదునుగనుక నాకట్టి కోరిక కలుగనే కలుగదు.

సరో-కలుగకున్న మంచిదేగాని నామీఁద ప్రేమచేసిన నాతని నిరసింపకుము. నేనుగామించినందులకైన నీవు ప్రేమింపుము.

కమ-సోదరీ? నీవు కామించినవస్తువును నేను ద్వేషింతునా? నీప్రాణముల లోనియొక ప్రాణమును నేనుగానా?

కం. చలువలఱేఁడు ముదంబునఁ
గలువల వికసింపఁ జేయఁ గాంక్షించుతరిన్
జలమూని యతని కిరణము
లిలవానిని ముకుళనంబ జేటికిఁ జేయున్.

సరో-పరమసంతోషము.

కమ-చెల్లెలా? అవునుగాని నీలోనియిప్పటివిచారము పోవుమార్గ మెట్లు?

సరో-అక్కా! నామనోరథమీడేరువరకు నాసౌఖ్యమింతయే.

గీ. ఆమనోజ్ఞభాషు నాలాపమధువాను
నాడెభుక్తిగొనుట నాకునిజము
ఆమనోహరాంగు నానంద మొప్పారఁ
జూచునాడెకనుల చూడ్కి నిజము

కమ-సోదరీ? అట్టులయినచో నాకు నేటినుండియు నీతోసుఖించు దినములు పూజ్యమయ్యెనా?

సరో-అక్కా! అదియేటిమాట! నీవు లేకున్నచో నాకుఁ బ్రాణమెక్కడ! నీసహవాసముచేత నేగదా చెఱఁబెట్టఁబడిన నేను నాతండ్రిని విడనాడి యిన్నాళ్ళు జీవములతో నిలిచినది. వేఱుగాభావింపకుము. నీతో నేనెప్పటియట్టులనేయుందును. ప్రాప్తియున్న నామనోరథ

మీా జేఱుఁగాక.

కమ- మనకు వివాహము లగునంతవరకయిన నీవు నన్ను వదలనని యొట్టు పెట్టుకొమ్ము. నా ప్రాణములతోడుగా నీతోడుగా నేనెట్టికష్టములనయిన నిన్ను విడువను. (అని చేతిలోఁ జెయి వేయుచున్నది).

సరో- అక్కా! నాయెడల నీకు సందేహమా? నీయిష్టము వచ్చినట్లుఁ జేసెదను. (అని కమలిని చేతిలోఁ జెయి వేయుచున్నది).

కమ- మనమిర్వురము నొకచోటనేయుండుట కనుకూలించు వివాహసంబంధములే మనకు లభించునటుల సదా భగవంతునిఁ బ్రార్థించెద (అని ముఖముపైకెత్తి) అడుగో! నాతండ్రియేమియోగాని యతి రౌద్రాకారుఁడై యిటు వచ్చుచున్నాఁడు

[అంత ధనవర్మ మహారాజు ప్రవేశించుచున్నాఁడు].

ధన- (గంభీరముగా) సరోజినీ? ఏమియో యనుకొంటినిగాని నీ ప్రవర్తనము నాకు బాగుగాఁ దెలిసినది. ఇఁక నీ యంతఃపురమున నీవు క్షణముండఁదగదు. నీయిచ్చవచ్చినచోటికిఁ బొమ్ము- నిన్నుఁ బ్రాణములతో విడుచుటయే నీకు నేనిపుడు చేయఁగలయుపకారము-

సరో- (విచారముతో) నాన్నా! నన్నా! నీవిట్లనునది.

ధన- నిన్నే! ముమ్మాటికి నిన్నే?

కం. పదిదినముల నీమధ్యను
గదలక యిటనుందు వేనిఁ ♦ గాంతా! నిన్నుం
గొదలేకయ చంపించెద
నిదివిని నీక్షేమమరసి ♦ యెటకేఁ బొమ్మా.

సరో- పితృవ్యా! నమస్కారము. క్షమించి నానేరమేదియో స్పష్టపరచి పిదప నపరాధము విధింపుఁడు.

కం. కలనైన మఱచియైననుఁ
దెలివిన్నైనను బితృవ్య! ♦ ద్వేషింపనినుం
ఖలవృత్తిఁ బూన మీపయిఁ
జలపడి నన్నిట్లు చెండ ♦ సరియే మీకుం.

ధన-ద్రోహబుద్ధులందరిట్లే బొంకుచుందురు.

గీ. మాటలనుఁదే నెలూటాడు ♦ మంచిగొరకె
చూచుచున్నట్టులుందురు ♦ చోద్యముగను
గోముఖవ్యాఘ్రములుగారె ♦ కువలయేశుఁ
జేరియుండెడుద్రోహులు ♦ చెనఁటివినవె.

ఇప్పటికింతియఁజాలు. నీపైనాకించుకయు విశ్వాసము లేదు.

సరో-పితృవ్యా! విశ్వాసము లేకున్న లేకుండనిమ్ము అంతమాత్ర నేను ద్రోహురాలనగుదునా? నాతప్పేవిషయమునవో తెల్పుఁడు.

ధన-నీతండ్రికి నీవు పుత్రికవుగావా ? అతఁడు నావిరోధి కాఁడా ? అది యేతప్పు.

సరో- అయ్యో !

గీ. జనకురాజ్యంబుమీరట్లు ♦ గొనినయప్పు
డతనిదేశంబు వెలిజేసి ♦ యంపినపుడు
ద్రోహురాలనుగానె నే ♦ ద్రోహనెట్టు
లగుదునీనాడు నాపయి ♦ నలుక యేల ?

మఱియు.

కం. మాహితులు మీకు రాజ
ద్రోహులుగానున్న నేను ♦ ద్రోహనగుదునే ?
యూహింపుఁడు నాజనకుఁడు
ద్రోహియె? యెప్పుడైననతఁడు ♦ ద్రోహమెఱుఁగునే.

ఇంతకు నాప్రస్తుతదౌర్భాగ్యస్థితియే మీకీదుర్బుద్ధిపుట్టించినది.

కమ-ప్రియజనకా! ఆమెవలననేరమేమియును లేదు. నామనవివినుఁడు.

ధన-కమలినీ! నిన్నడుగలేదు. నీకొరకేగదా యీసరోజిని నిచ్చటనిలిపినది. లేకున్నఁదండ్రితోఁగూడ బహుదినములక్రిందటనే యడవుల వులకుఁ బోయియుండును.

కమ-నాయనా !

గీ. చెప్పుఁడ! నేఁగోరితినె సరో♦జినిని నిచట
నుంచుఁడంచును నప్పుడూ♦హించిమీరె
నిలిపితిరి పాపమించుకేఁ♦గలుషమామె
చేయలేదయ్యా! ననుఁగటా♦క్షింపరయ్యా!

ఆమెద్రోహురాలందురేని నేనుద్రోహురాలనే? ఏమియన,

గీ. ఒక్కకంచములోఁదిని♦యొక్కమంచ
మందుఁబన్నుండి యొకకాల♦మందె లేచి
యొకచదువె చదువుచునాఁడి♦యొక్కయాట
పెరుగువారికిబుద్ధుల♦భేదమున్నె?

మఱియు నోతండ్రీ!

గీ. చిలుకగోర్వంకలట్టులఁ♦జెలగుచుండి
కలిసిపోదుము పోవనె♦క్కడకునైనఁ
గాయములురెండు ప్రాణమొ♦క్కటియెమాకు
నట్టిమమ్ములవిడదీయ♦నగునెమీకు?

ధన- ఓసిబేలా? ఆమెపక్షము గట్టిగావాదించితివే? ఆమెమాయనీకుఁదె
లియకున్నది.

కం. తనముగ్ధత్వముచేతను
దనశాంతముచేతఁ గుత్సి♦తత్వముచేతన్
దననేర్పుఁ దనముచేతను
జనముల వశపఱచుకొనియెఁ♦జానా! వింటే?.

నీవు వట్టిబేలవు. ఆమెమూలమున నీపేరుపైకిరాకున్నది. ఇఁకనీ
నోరెత్తకుము. నాయాజ్ఞయలంఘ్యనీయము. ఆమెతప్పకపోవలసినదే?
కమ- ఓప్రభువా? అలంఘ్యనీయమైనచో మీయాజ్ఞనాపైఁగూడ విధిం
పుఁడు. ఆమెనువిడిచి క్షణమయిన నేఁ బ్రదుకఁజాల.

గీ. కొమ్మకనుగల్గు రెండుచి♦గుళ్ళలోన
నొకటిత్రుంపంగ వాడు నిం♦కొకటిగూడ

నామెపోయిన నేఁబోయి ♦ నట్టెనాకుఁ
గానవిర్వురఁ బంపుఁడీ ♦ గడియయందె.

ధన-మూర్ఖురాలా? ఆమెకుఁగల చమత్కారమేయది. ఆమెనువిడిచి నీవు జీవింపలేవుగా! చూతము. సరోజినీ! తరుణమే ప్రయాణము గమ్ము. ఆలస్యముచేసితివా నీకుమరణమే శరణము.

(అని ధనవర్మ నిష్క్రమించుచున్నాఁడు).

కమ-మందభాగ్యా! సరోజినీ! ఇప్పుడు నీవెక్కడకుఁబోయెదవు ? హావిధీ! మాస్నేహమున నీకన్నులుకుట్టెనా? సోదరీ! నీవలెనే నేనును విచారముఁబొందెదను.

సరో-నీకువిచారమెందుకు?

కమ-నన్నుఁగూడ మహారాజు బహిష్కరణము జేసెనుగనుక.

సరో-లేదే? నిన్ను జేయలేదే?

కమ-లేదా ? చేయలేదా ? అట్లయినచో సరోజినికి నాప్రేమ శూన్యమే.

సీ. మఱచితే ప్రాణముల్ ♦ మనకిద్దఱకునొక్క-
టని యిర్వురముగూడ ♦ నానగొనుట
పోయెదేపోయెదే ♦ పోయెదేననువీడి
నాసరోజిని సద్గు ♦ ణప్రచార!
నేవీడఁజాలను ♦ నిమిషమాత్రంబైన
నాసరోజినినిన్ను ♦ నాధనంబ!
రాజునుబోనిమ్ము ♦ రాష్ట్రంబుఁబోనిమ్ము
సర్వంబుఁబోనిమ్ము ♦ సఖియనమ్ము

గీ. కలిసిరానిమ్ము నన్ను నీ ♦ కష్టమునను
బంచుకొననిమ్ము కొమ్ముకా ♦ వలసినట్టి
ధనకనకవస్తువాహనో ♦ త్కరము నెల్ల
చాన! ననువీడుచో దేవు ♦ నాననీకు.

నిన్ను బహిష్కరణముచేయుటయేనన్ను బహిష్కరణము సేయుట

నీవన నేనన భేదమేమి?

సరో-అక్కా! నీకునాపైనట్టి ప్రేమాతిశయముండఁగా నేనుగాదందునా?
హా! హతవిధీ! మాకెట్టి యిక్కట్టులఁదెచ్చిపెట్టితివి?

చ. ఒకటికిఁ జేసియెగ్గులుఁగ ♦ మోవిధి! యొండొరునీడలట్లుమే
మకట! తలంచియంతిపుర ♦ మందునఁజాటుననుండమాకుఁ బి
చ్చుకపయి బ్రహ్మనారసము ♦ చొప్పునఁగూర్చితివిట్టిదుఃఖముఁ
బికలుఁడ! యిట్టిదేమరల ♦ నీవునుబొందెదుగాక మావలెన్.

హా! చెలీ! మనమెందులకుఁబోదము.

కమ-దండకారణ్యములోనున్న నాపితృవ్యుని సందర్శించుటకు.

సరో. హా కమలినీ! మనకది సాధ్యమగునా?

గీ. అబల! మనమేడ? మహాదర ♦ ణ్యంబులేడ?
యంతదూరంబుపోఁగల ♦ మమ్మమనము
ధనముకంటెను సౌందర్య ♦ ధనమువలచి
దుర్జనులుదారి నపహరిం ♦ తురుగదమ్మ.

కమ-సరోజినీ! అట్లులయిన నీవుపురుషవేషముధరింపుము నేను జీర్ణ
వస్త్రములఁదాల్చి నీసోదరివలెనేయుందును.

సరో-సోదరీ! నీయుపాయము బాగున్నది. నీకన్న నేను బొడుగుగానుంటి
నిగనుక నాకుఁ బురుషవేషమనునయించును. పౌరుషమునకా,

గీ. పౌరుషాకృతిఁదాల్చి లో ♦ పలనుబిరికి
తనముచేఁగుందు మగవారు ♦ ధరణిలేరె?
యట్టులెచరింతు మగవాఁడ ♦ నౌచునేను
స్త్రీత్వమునుదాచి కాలవ ♦ శీకృతనయి.

ఒక గండ్రగొడ్డలినిబల్లెమును నాయాయుధములుగానుంచుకొనె
దను.

కమ-సోదరీ? మనమిర్వురమేయుండునపుడు మనపేర్లు మనము వాడుకొన
వచ్చును. పరులెవరయిననుండఁ దటస్థించినచో నేనునిన్నే మని

పిలువవలయును.

సరో-అక్కా! నన్ను రాజీవుఁడనిపిల్వుము నిన్ను నేనేమని పిలువను.

కమ-సోదరీ! పుష్కరిణియని పిలువుము.

సరో-అక్కా! బాగుగనేయున్నది. మనము నామాంతరములుగూడఁ గల్పించుకొనవలసిన కాలమువచ్చినది. మనకుఁదోడుమన్నమేనా?

కమ-అవును మనప్రచారములు నిగూఢముగానుండవలెను. మనకుఁగావలసిన ధనాధికములఁగొని తక్షణమేకదలవలయును. లేకున్న మనప్రయత్నములు విఫలములుకాఁగలవు.

సరో-నిజమే- కావలసినవస్త్రయుఁ జేకూర్చితిని. ఇదియే మంచిసమయము. ఈపద్యమీపలకపైవ్రాసి మఱిపోవుదము.

గీ. పోయెదముతండ్రి! మీరాజ్య ♦ భూమివిడిచి
యక్కచెల్లెండ్రమిర్వుర ♦ మొక్కతరిని
నాజ్ఞ యెప్పుడులంఘ్యనీ ♦ యముగదయ్య
మఱుపకుఁడు మమ్మునబలల ♦ మంచివేళ.

అక్కా! రమ్ము. (అని ఇరువురు నిష్క్రమించుచున్నారు).

రంగము 2- కలహంసుని గృహము.

(ప్రభాకరుఁడు ప్రవేశించుచున్నాఁడు).

ప్రభా- (తనలో) నాయన్న కలహంసుఁడు మల్లవిజయమునుబొందిన నన్నుఁజూచి పరమానందముఁ బొందునుగదా?

గీ. సోదరులుదాము తమలో న ♦ సూయఁజెంది
కలహమాడుచునుండిన ♦ నలఘుహర్ష
మొందుచుందురు వారిలో ♦ నొకఁడుపేర్మి
గొప్పకీర్తిఘటించుచోఁ ♦ గులమునకును.

(ప్రకాశముగా) ఎవరక్కడ?

సారం-ప్రభాకరప్రభో! ఏమి? విజయధురంధరుఁడవైతివా?

ప్రభా-సారంగా! అవును. నీకిదిసంతోషమేగద. మాయన్నకీసంగతి నివే

దింపవచ్చితిని. ఆతఁడేమిచేయుచున్నాఁడు?

సారం-ప్రభూ! నీవిజయము నాకు సంతోషమును దుఃఖమునుగూడఁ గలిగించుచున్నది. ఆతఁడిప్పుడు నీవిఁటఁ గలిసినచో నిన్నుఁ జంపుటకుఁ దగిన ప్రయత్నములఁ జేయుచున్నాఁడు.

ప్రభా-అన్నా! యెంతమాటవింటిని? నిశ్చయమేనా?

సారం-ముమ్మాటికిని. నేనీద్వారముకడ వేచియుండునది నిన్ను సంరక్షించుటకే.

ప్రభా-ఈపాపబుద్ధిమరల వానికెట్లుజనించె?

సారం-ఒకప్పుడుపోయి మరలవచ్చినదనుకొంటివా? అసూయాపిశాచావేశుఁడై యాతఁడిట్లు చేయఁబూనుకొనెను.

ఉ. ఏటికినాకుఁదెల్పకయె ♦ యేగితిరాజికి? మల్లుఁజంపగాఁ
నేటికి? నేటికీయశము ♦ దేటికినీదృఢబాహుశౌర్యమిం
కేటికి నీప్రజావినుతు ♦ లేటికినీదగు శాంతవృత్తిపే
రాటముఁజెందెనామనము ♦ హా! జగమెల్లనసూయనిండెగా.

ప్రభా-ఆతఁడిప్పుడేమి చేయఁబూనుకొనెను?

సారం-మందభాగ్యుఁడా!

ఉ. నీమహనీయశౌర్యమును ♦ నీజయలక్ష్మిని నీగుణంబులున్
నీమృదువాగ్విలాసమును ♦ నీరమణీయసురూపభాగ్యమున్
నీముదితప్రవర్తనయు ♦ నెమ్మినెఱింగి కృశించిపుట్టలోఁ
బాముపలెన్ బగంగొనుచు ♦ భ్రాతనినువ్వధియింపఁబూనెగా.

అతఁడు నిన్న చేసిన దురాలోచనలను నేను రహస్యముగానుండి వింటిని. చెప్పెదవినుము.

గీ. నీవునిదురించువేళను ♦ నీదుసౌధ
మెల్లఁగాల్పంగనిరుపుర ♦ నేర్పరచెను
నద్దితప్పినవేఱొండు ♦ సాయమింక
నిన్నుఁజంపంగనాత్మలో ♦ నెన్నకొనియె-

కావున నీవీగుప్తము ద్రొక్కవలదు.

ఉ- అన్న యుగాండతంబు మది ♦ నారయఁదమ్ముఁడవీవుఁగావు పే
ర్వన్ని యఁగన్న సోధము ని ♦ వాన సమాహాణముగాదునీకునా
యన్న! గణింపుమన్న! యిపు ♦ డాడెడుమాటలు వేదవాక్యముల్
సన్నిహితంపుమృత్యువును ♦ జయ్యన దాఁటగదయ్య నెయ్యమా!.

ప్రభా-(ఆశ్చర్యముతో) ఓరికలహాంసా! భ్రాతృద్రోహీ! నీతియ్యనిమా
టల విశ్వసించి యామల్లునిఁ జంపితినే? రాజునకుఁగూడఁ బ్రబల
విరోధినయితినే?

సారం-ఆమాటలు నిన్ను మల్లునిచేఁ జంపించుట కేర్పడినవే? సుకృతలేశ
మునసీవు జీవించియుండుటవిని తానేజంపింప మీయన్న యుద్య
మించెను.

ప్రభా—సారంగా! ఇప్పుడు నన్నెక్కడకుఁ బొమ్మనెదవు?

సారం—మీ రెక్కడకుఁబోయిననునరే? ఇచ్చటమాత్రముండఁగూడదు

ప్రభా—సారంగా! దేశములపైఁబోయి బిచ్చమెత్తుకొనితినుమనెదవా?
లేక మారుమూలలఁడాగి బాటసారులపైఁబడి దోచుకొని జీవిం
పుమందువా? విప్రప్రాయుఁడైన నాయన్న బారిఁబడుదును
గాని యట్టిహీనకృత్యముల నేఁజేయనొల్ల.

సారం—అయ్యా! మీయన్న బారిమాత్రము బడకుము. కీర్తిశేషుఁడై
న మీతంద్రిననుసరించి యార్జించినవేతనములో నేను వేయి
రూప్యములివే సేకరించుకొంటిని. వీనినిఁదీసికొమ్ము. మఱియు,

గీ. విషయసుఖములనేవిట్టి ♦ వీఁగలేదు
బాల్యదశయందు నందుచే ♦ బలముగలదు
నేనువృద్ధుఁడనైనను ♦ నీకుఁదోడు
నీడనైయుందుఁగొనిపొమ్ము ♦ కూడనన్ను.

అతివృద్ధదశయందుమాత్రము నన్నుఁ గాపాడుము.

ప్రభా—సారంగా! నీవెంతసజ్జనుఁడవోయి!

కావున నీవీగుమ్మము ద్రొక్కవలదు.

ఉ- అన్న యుగాండతంత్ర మది ♦ నారయఁదమ్ముఁడవీవుఁగావు పె
ర్వన్ని యఁగన్న సోదము ని ♦ వాన సమాహారముగాదునీకునా
యన్న! గణింపుమన్న! యిపు ♦ డాడెడుమాటలు వేదవాక్యముల్
సన్నిహితంపుమృత్యువును ♦ జయ్యన దాఁటగదయ్య నెయ్యమా!.

ప్రభా-(ఆశ్చర్యముతో) ఓరికలహంసా! భ్రాతృద్రోహి ! నీతియ్యనిమా
టల విశ్వసించి యామల్లునిఁ జంపితినే? రాజునకుఁగూడఁ బ్రబల
విరోధినయితినే?

సారం-ఆమాటలు నిన్ను మల్లునిచేఁ జంపించుటకేర్పడినవే? సుకృతలేశ
మునసీవు జీవించియుండుటవిని తానేజంపింప మీయన్న యుద్య
మించెను.

ప్రభా—సారంగా! ఇప్పుడు నన్నెక్కడకుఁ బొమ్మనెదవు?

సారం—మీరెక్కడకుఁబోయిననునరే? ఇచ్చటమాత్రముండఁగూడదు

ప్రభా—సారంగా! దేశములపైఁబోయి బిచ్చమెత్తుకొనితినుమనెదవా?
లేక మారుమూలలఁడాగి బాటసారులపైఁబడి దోచుకొని జీవిం
పుమందువా? విప్రాయుఁడైన నాయన్న బారిఁబడుదును
గాని యట్టిహీనకృత్యముల నేఁజేయనొల్లను.

సారం—అయ్యా! మీయన్న బారిమాత్రము బడకుము. కీర్తిశేషుఁడై
న మీతండ్రిననుసరించి యార్జించినవేతనములో నేను వేయ
రూప్యములివే నేకరించుకొంటిని. వీనినిఁదీసికొమ్ము. మఱియు,

గీ. విషయసుఖములనేవిట్టి ♦ వీగ లేదు
బాల్యదశయందు నందుచే ♦ బలముగలదు
నేనువృద్ధుఁడనైనను ♦ నీకుఁదోడు
నీడనైయుందుఁగొనిపొమ్ము ♦ కూడనన్ను.

అతివృద్ధదశయందుమాత్రము నన్నుఁ గాపాడుము.

ప్రభా—సారంగా! నీవెంతసజ్జనుఁడవొయి!

గీ. పసువుసేనానినొక్కని ♦ వానిఁబట్టి
తెచ్చినాకప్పగింపఁగా ♦ దిట్టపరచి
వాఁడు లేకున్న తేఁబంపు ♦ భ్రాతనైనఁ
బిదపఁదెప్పింతువానిచే ♦ వీరవరుని.

ఇదియంతయు నతిరహస్యముగా నడుపవలెను.

సరస—చిత్తము. అట్టులనే చేసెదను.

ధన—ఇఁక మనము పోవుదమురమ్ము. (అనిసరసబుద్ధితోనిష్క్రమించు చున్నాఁడు)

రంగము 4. దండకారణ్యము.

[కీర్తివర్మయు, సూక్ష్మబుద్ధియు, సులోచనుండును ప్రవేశించుచున్నారు].

కీర్తి—హితులారా! నాతమ్ముఁడునన్ను రాజ్యపదభ్రష్టునిగాఁజేసి యీ యరణ్యములకుఁబంపినను మీరుగూడఁ గృతజ్ఞులై నన్ను వెంబడించినందులకు నాకు సంతోషముగానేయున్నది. అంతియగాక

చ. మునివరులిచ్చటేగద త ♦ పోనియతిన్ జరియించి దివ్యపా
వనతరబ్రహ్మమున్గని య ♦ పారమహత్వముఁగంట నీడ జీ
వనములు భద్రమైచెలఁగు ♦ బాపపురాజ్యములందుకన్న నే
మనెదరు మీరు దంభమున ♦ కాస్పదమక్కడ సత్వమిక్కడన్.

అయినను ఋతువులభేదము నాకుఁ గొంచెమాయాసము కలిగించు చున్నది. చూడుఁడు.

చ. మలములమాడ్చి దేహములు ♦ మాకిఁకవద్దనుచాఁక వేఁడి కా
కలఁగలఁగించి చెమ్మటలు ♦ గాఱ శరీరమునన్ ప్రవాహము
ట్టులు, దగఁబెంచియూపయిఁగ ♦ దున్ శ్రమమున్ ఘటియించుగ్రీష్మముల్
తలవునఁబాఱ నిప్పటికి ♦ దారుణవహ్నిసెకల్ రగుల్కొనన్.

మఱియు,

చ. శరదముసీర బాష్పచయ ♦ సంగతమాచుగుడారమట్టులం
బరము హఠాత్తుగానలమి ♦ భానుని తేజమడంచి చొక్కపుఁ
మెఱుపులుగన్నులందు మిఱు ♦ మిట్లుగ నింపఁగవర్ష వేళలన్
గుఱిసెడు వానలద్భుతముఁ ♦ గూర్చుచు నేనుగుతొండముల్బలెన్ ॥

ఇంతియగాక,

ఉ. సీతువు శీతకాలమునఁ ♦ జెక్కుఁ ఖులన్ బిగియించి మంచుతో
వాతపరంపరల్ తనువు ♦ పైఁ బ్రసరింపఁగఁ జేయదానిచే
నాతనువెల్ల కట్టెబలె ♦ నానదృఢత్వముజాతె వృద్ధుగా
సీతటిమారిచేయునది ♦ యేమియు లేక సహించికుండెదన్ ॥

ఈబాధలన్నియుఁ బడుటచేతనే నానిజస్థితి యేమియో నాకుఁ దెలియవచ్చినది. కష్టదశలనుభవించుటవలననే విజ్ఞానోత్పత్తియగును.

చ. శ్రమయిడిప్రాణసంకటము ♦ సల్పుచు భీకరమైచరించు స
ర్పము క్రియ హేయమైప్రబల ♦ బాధలఁ గష్టదశల్ ఘటించినన్
విమలుఁడు దానఁగల్గు గుణ ♦ విస్మృతినెంచుచు సర్పమస్తర
త్నముఁగనుగొన్నవానిబలె ♦ ధన్యతఁబొంది సుఖించునాత్మలోన్

అందుచేతనే,

చ॥ కలుషవిరోధకుత్సితవి ♦ కారమనన్కులపొందువీడి ని
ర్మలతరమైన యీమాన య ♦ రణ్యనివాసమె హాయిఁగొల్పెడున్
జలజలపాఱునేఱులను ♦ జల్లనినీడలనిచ్చు చెట్టులన్
బొలుపగు నీశిలాఫలక ♦ ముల్ గని నేత్రములుత్సహింపఁగన్ ॥

హితులారా! యీనివాస మెందులకైన నాకువదలవలయునని లేదు సుఁడీ-

సూ—దేవరవారు సెలవిచ్చినదంతయు నాకు జ్ఞానబోధకముగా నున్నది. తాము కష్టములయందైన సుఖములనే కనిపెట్టుచున్నారు

గీ. కష్టములనైన దుఃఖసంగతికిఁబోక
సౌఖ్యముగ నెయెన్నుచుందురు సత్పురుషులు
క్షారజలముల నింద్యమౌ సంద్రముఁగని
సుగుణి రత్నాకరుండంచుఁ బొగడునట్లు.

కీర్తి—సూక్ష్మబుద్ధీ! నీకు నాయందున్న ప్రేమచే నట్లు చెప్పితివి. క్షుధాతురులమైన మనమింక నీవనమందున నల్లాడు హరిణములఁ జేతులారఁ జంపవలసివచ్చినది. అక్కటా! యెంతకష్టము.

చ. వనములఁబుట్టి యేరికి నపాయము సేయక దైవమిచ్చు జీ
వనములఁగ్రోలి స్వేచ్ఛమెయి వారక కానలఁగొండలోయలం
దనయము సంచరించు చకితైణమృగంబులఁ బాడుపొట్టకై
నెనఱుదొఱంగి ప్రాణహతి నేనెటులన్వధియింతు దైవమా!.

సూక్ష్మ—దేవా? యిది మిక్కిలి దుఃఖకరమైనసంగతి. క్రూరచిత్తుఁడై దేవరవారినిఁ బదభ్రష్టునిఁజేసిన తమ్మునికంటె నీమృగముల దినమును జంపుటవలన మనమే పాపమెక్కుడు చేయుచున్నారము.

సులో—అయినను మనము స్వోదరపూరణార్థమును నందువలన ప్రాణసంరక్షణార్థమును నీమృగములఁ జంపుచున్నాముగాని విలాసార్థముగాదుగదా.

ధన—మీరిరువురు వచించినది సత్యమే. ప్రాణిహింస పాపమే. మన మాహారముసంపాదించుకొని ప్రాణముల నిలుపుకొనకున్న మన ప్రాణములుమాత్రముపోవా? అప్పుడు జీవహింస కాదా? ఈ రెండుప్రాణిహింసలలో నేది తక్కువపాపము ఘటించును? నిశ్చయముగా హరిణప్రాణిహింసయే. ఏమన్న హరిణజీవనములకన్న మనజీవములు మూల్యతరములుగదా? దైవము జంతువులలో నొకదానికొకటి యాహారమగునట్లును నరులకుఁ జతుష్పాత్తులలోఁ దిర్యగ్జంతువులలోఁ గొన్ని యాహారమగునట్లును సృష్టించినట్లు ప్రకృతివలననే మనకు స్పష్టమగుచున్నది.

గీ. ఎలుక పురుగులఁజంపునా, యెలుకఁబిల్లి
చంపుఁబిల్లి నిశ్వానంబు, చంపునిట్లె
జాతివైరోధ్యములఁబూని, జంతుజాల
మెల్ల జీవించు నీదైవ, సృష్టిలోన.

సాధనాంతరము లేమి మనమీ మృగములఁ జంపితిమేని దైవముమాత్రము మనయుద్దేశముఁ బరికింపఁడా?

సూక్ష్మ—దేవా! తాము సెలవిచ్చిన హేత్వహేతువిచారణ బాగున్నది తమచిత్తమే మాయిష్టము.

కీర్తి—అట్లైన వేటకుఁబోవుదము రండు. కావలసినంతవరకే సేకరింతము.

సూక్ష్మ-సులో-చిత్తము. (అని యందఱు నిష్క్రమించుచున్నారు)

రంగము 5- ఇంకొక యరణ్యభాగము.

[సరోజిని పురుషవేషముతోఁ గమలిని వెంటరాఁ బ్రవేశించుచున్నది]

సరో—దైవమా? నాశరీర మెంతయలసినది!

చ. వనజముఖిలలామలకుఁ, బాదములబ్జములంచు సత్కవుల్
వినుతియొనర్తురట్టి మృదు, పేశలసత్పదముల్ శిలాస్థలం
బునవిహరింప శోకఝరి, ఘోరునఁబొంగెడుఁ బూరుషాకృతిన్
గానకానియుంటనేనెటుల, గోలునవేడ్చెద నాఁడుదింబలెన్.

కమ—సోదరీ? నీకుఁ గోపమువచ్చిననుసరేగాని యింకొక యడుగైన నిడనోప. పాదములఁ బొక్కులుబ్బినవి చూడుము.

సరో—అక్కా! మనము దండకారణ్యముఁ జేరితిమి. ఇఁక శరీరాయాసము నీవు పడనక్కరలేదు.

[అంత నానందుఁడు, గోవిందుఁడు అను నిద్దఱు గొల్లవాండ్రు ప్రవేశించుచున్నారు]

గోవిం—ఆనందా! నీవా సానందను మోహించినందులకు బాగుగాఁ జేసినదిలే.

ఆనం—గోవిందా! ఏమిచేసినది. నన్నామెయు మోహించినది. ఆమెను నేనెంత ప్రేమింతునో నీకుఁ దెలియునా?

గోవిం—దినములనుజూచుచున్నానుగా? ప్రేమలన్న నాకునుఁ దెలియునులే. చిన్నతనమున నాభార్యను నేనును బ్రేమించినవాఁడనే గదా.

ఆనం—అవునుగాని యిప్పుడు వృద్ధుఁడవగుటచేత మఱచిపోయియుందువు. అదిగాక నేను బ్రేమించినంత నీవు ప్రేమించితివని యనుకొనను. జగమంతయు నాకు సానందమయమే. దానిమూలమున నాపనిపాటలన్నియుఁ బాడగుచున్నవి. ఏదియేమైననుసరే దానినిఁ జూచినఁగాని నాప్రాణములు నిలువకున్నవి. వెదకుటకై పోయెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు)

సరో—(తనలో) ఓరి యానందా! నీమోహావిషయముచే మఱచిపోయిన నామోహావృత్తము జ్ఞప్తికిఁ దెచ్చితివా?

గీ. నీదుమోహంబుఁదలపెట్టి ♦ నీవువిరహ
తాపమునుబొంద నామది ♦ తల్లడిలెడు
నొకఁడు గాయంబుచే బాధ ♦ నొందుచుండ
నింకొకఁడు దన గాయాన ♦ కేడ్చినట్లు.

హా! ప్రభాకరా? నీవెందున్నావో! నాకయి యెంత తపించుచుంటివో.

కమ—సోదరీ!

గీ. ఆకలికిఁదాళలేక నే ♦ నలసియుంటి
ధనమొసంగిన నాహార ♦ మునుఘటించు
నేమొ యాగొల్లవానిని ♦ నీవడుగవె
దొరుకకుండిన ప్రాణముల్ ♦ తొలఁగు నేమొ.

సరో—అక్కా! అడిగెదను. ఓగొల్లబోయఁడా? దయయుంచి యొకసారి యిటకురమ్ము.

గోవిం—(సమీపించి) ఎవరుమీరు? నన్నేలపిలిచితిరి?

సరో—మిత్రమా! మాసంగతి యావెనుకఁజెప్పెదముగాని యవసరముగా ముందు నేనడుగుదానికిఁ బ్రత్యుత్తరమిమ్ము.

చ. ధనమునఁగాని లేనియెడ ♦ ధార్మికవృత్తినిగాని మాకు భో
జనమును విశ్రమించుటకుఁ ♦ జల్లనినీడయునిచ్చు పుణ్యుఁడీ
వనముననుండెనేని నిర ♦ పాయత మమ్మటుచేర్పవయ్యా! యీ
ఘనతవహించి పుణ్యమునఁ ♦ గ్రాలఁగదయ్య! దయాకరుండవై.

ఇదిగోచూడుము. ఆకలిచేబడలి నాసహోదరి యామె యెట్లుపడి యున్నదో!

గోవిం—అయ్యా! నిజముగా నామెనుజూడ నాకు జాలివేయుచున్నది. అక్కటా! నేనేమిచేయఁగలను. నేనొకయయ్యకడఁ గొలువుండి పొట్టఁబోసుకొనుచున్నాను. అతఁడు మిక్కిలికోపి. అంతియుగాక యాతనిమేకలును గోష్ఠమును నిల్లునుఁగూడ విక్రయించుచున్నాఁడు. అతఁడింటిపట్టున నుండకపోవుటచే నాతిండికే కష్టముగా నున్నది.

సరో—అట్టులయిన నీయజమాని స్వాస్థ్యమును గొనువారెవరు?

గోవిం—ఇందాఁక నాతోమాటలాడిన గొల్లవానికిఁ గొనవలెనని యున్నదిగాని యది సమ్మవలనుపడదు.

సరో—అట్టులైన దానిని మాకుఁగొనిపెట్టెదవా?

కమ—ఓరీ! నీకువేతనముహెచ్చింతుము. మాకడనుండువుగాని యట్లు చేయుము.

గోవిం—మీకుఁగావలసినయెడల నాప్రదేశము వచ్చి చూచుకొనుఁడు. నేను మీకడఁ గొలువుండెదను- దానిని మీకుఁగొనిపెట్టెదను

సరో-కమ- మంచిది. ముందునడువుము. (అని గోవిందునితో నిష్క్రమించుచున్నారు.)

రంగము 6. ఇంకొక యరణ్యభాగము.

[ప్రభాకరుఁడు సారంగునితోఁ బ్రవేశించుచున్నాఁడు]

సారం—ఓయయ్యా! ఇఁక నేఁ గదలఁజాలను.

చ. తలబరువెక్కె నెండకును ♦ దయ్యెవుటాకలి నన్దహించెడున్
నిలువునఁ జెమ్మటల్ వరద ♦ నీరములట్లు స్రవించుఁ బ్రాణముల్
దళదళలాడుఁ బొక్కులు ప ♦ దంబులనుబ్బెను వృద్ధునోటచే
నలసితిఁ జాలనిఁక నడు ♦ గైనను నేనిడఁజాల నక్కటా!.

(అని నేల వ్రాలుచున్నాఁడు)

ప్రభా—సారంగా! అలసితివా! అయ్యోపాపము! అక్కటా నామూలమున నీవుగూడ బాధపడుచుంటివి.

ఉ. ప్రాణములన్నఁ దీపిగద ♦ బల్మిని ధైర్యముఁ జిక్కఁబట్టి లో
నూనుము కొంత హెచ్చరిక; ♦ యుండదు తాపము చెట్టుచేమలున్
గానలఁ గల్గు చిత్రములఁ ♦ గన్నులవిందుగఁ జేసెదేని నా
ప్రాణమ! యోర్చియుండుము కృ ♦ పామతిఁ దెచ్చెదనీకు నాహృతిన్.

చ. ఇదె చని వన్యసత్వమును ♦ నేదయినన్వధియించి తెచ్చి స
మ్మదము ఘటింతు; నొక్కయెడ ♦ మాంసము నీ దురదృష్టరాశిచే
నదనునకందకున్న మఱి ♦ యన్విధి; నేనిటువచ్చులోపలన్
వదలకు ప్రాణముల్ హితుఁడ! ♦ నాకొఱకై క్షణమాత్రమోర్పుమీ.

ఇదిగో నీనీడ విశ్రమింపుము. ఇఁట నున్నట్లు వచ్చెద.

(అని చెట్టునీడకుఁ జేర్చి పోవుచున్నాఁడు)

రంగము 7. ఇంకొక యరణ్యభాగము.

[కీర్తివర్మయు, సూక్ష్మబుద్ధియు, సులోచనుఁడును, మఱికొందరును ప్రవేశించుచున్నారు.]

సూక్ష్మ—దేవా? నేడు దేవరవారి జన్మదినమహోత్సవము గనుక మన మీయరణ్యభాగముల నజ్ఞాతవాసులమైయున్నను మేమందఱు

ము సన్నిధానముననుండుటచే నాయుత్సవము నెఱవేరఁగలిగెను. సర్వము నాయుత్తమైనది. తాము దయజేసి భత్యముల నారగింతురుగాక.

కీర్తి—హితుఁడా? మీయందఱకు నాయందుగల భక్తివిశ్వాసముల నీ యుత్సవము సూచించుచున్నది.

ఉ. ప్రాజ్యధరాధిపత్య మొడ ♦ బాటగు నీవనభాగమంతయుఁ
భోజ్యములిందుఁగల్గెడు న ♦ పూర్వఫలాదికవస్తుసంతతుల్
పూజ్యులు దోషవర్జితులు ♦ బోయలు వన్యమృగంబులే ప్రజల్
రాజ్యముమంత్రులుఁ బ్రజలు ♦ రంజిలరేయిఁటఁబూర్వమట్టులన్?

కావున మనపరివారమును బ్రజలునుగూడి యీదినము సంతోషముగాఁ గడపెదము.

సులో—అందఱిని బిలిపించితిని. సర్వము సిద్ధముగా నున్నది దేవర భోజనశాలకు వచ్చుటయే కొఱంత.

కీర్తి—(సంతోషముతో) అట్టులనా? మీయట్టి హితులుండఁగా నే నరణ్యమున నున్న నేమి? మృత్యుముఖమున నున్న నేమి?

గీ. దుఃఖరోగంబుల నడంచుఁ;♦దూల్చుహృదయ
తాపమును; సౌఖ్యబలమును♦ దా ఘటించు;
దేహమెప్పుడు నిల్పు ను♦ త్సాహమునను;
వీర! నెయ్యంపుమందు జో♦డవనిఁగలదె?

హితులారా! పోదమురండు. (అని ముందున్న భోజనశాలకుఁ బోవుచున్నారు)

సూక్ష్మ—(నిలుచుండి) స్నేహితులారా! ప్రజలారా? మనమందఱ మీ దినమిటఁ జేరినకారణము మీకుఁదెలియకపోదు. ఈదినమున సకలసుగుణసంపన్నులగు మన కీర్తివర్మమహారాజుగారి 55 వ జన్మదినమహోత్సవము నెఱవేఁబోవుచున్నారము. కావున మీ రందఱు శ్రీవారి యాయుర్వృద్ధిఁగోరి సుఖమతులై యిఁకజరుగఁబోవు విందారగింతురుగాక.

అందఱు--మాకందఱకుఁ బరమసంతోషము. దేవరవారు వెయ్యేండ్లు జీవింతురుగాక. రాజ్యలక్ష్మి స్వల్పకాలములోఁ దిరిగివలచుఁగాక.

సులో--ఇఁక మనమందఱము విందారగింపవచ్చును. దేవా! తమపీఠము ను దామలంకరింపుదురుగాక.

కీర్తి--మంచిది. (అని సిద్ధపడుచున్నారు)

[అంతఁ ప్రభాకరుఁ డొఱదీసినకృపాణముతోఁ బ్రవేశించుచున్నాఁడు]

ప్రభా--(తటాలున సభామధ్యమున కుఱికి) ఆగుఁడు- ఆగుఁడు-

గీ. నాదుకోరిక తీరునం ♦ దాఁక మీర
లించుక భుజింపరాదు గ ♦ ర్వించి తినఁగఁ
జాలుదురయేని నాకర ♦ వాలమునకు
నెఱయగుదురయ్య నిశ్చయ ♦ మింతనుండి.

సూర్య--(తనలో) ఎవ్వఁడీమహాశూరుఁడు (ప్రకాశముగా) మేమిదివర కు భక్షింప లేదు- నీవెవరవు?

ప్రభా--ముందుగూడ భక్షింపవలనుపడదు. నేనెవఁడనో చెప్పెదను.

కీర్తి--(ఆశ్చర్యముతో) ఓయీ!నీవెవ్వఁడవు- ఏమి యీదౌర్జన్యము?

గీ. వీతమర్యాదకుఁడవు క్షు ♦ ధాతురుఁడవు
శాతదీర్ఘకృపాణంబుఁ ♦ జేతఁబూని
ఘాతుకత్వంబు నెఱపెదు ♦ నీతిమాలి
యింతసాహసమిందు నీ ♦ కెట్లుగలిగె?

ప్రభా—ఓయయ్యా!

మ. శిరమంటెన్ భవదుగ్రవాక్యములు గా ♦ సిల్లెన్ మనంబెంతో యా
తురతన్ గాలి క్షుధాగ్ని బాధనిఁటకున్ ♦ దోతెంచి మర్యాద లి
త్తరి దూరంబుగఁబెట్టితిన్; దెలియు స ♦ ద్ధర్మంబుత్యాగంబు;నా
గరికుండన్ విమలాన్వవాయజుఁడఁబ్ర ♦ జ్ఞాయుక్తుఁడన్ శూరుఁడన్

కీర్తి--ఓయీ! నీశూరత్వమునకు భయపడువాఁడను గానుగాని

గీ. నీప్రతాపంబుకంటెను ♦ నీసురూప-
సంపదయె నామనంబున ♦ నింపునింపు

లలితకరుణను నీకిందు వలయుఫలము
లిత్తు నీశౌర్యమునకోడి ♦ యీయఁజుమ్మి.

ప్రభా—అట్టులైన నోయయ్యా !

గీ. కడుపుమండెడు నాకు నా♦కలినిగాన
భక్ష్యములనిచ్చి కావవే♦ ప్రాణములను

కీర్తి— కొదువయేటికి రమ్మిందుఁ♦ గూరుచుండి
కలఫలంబులు గొనుము స్వా♦గతమునీకు.

ప్రభా—మహాత్మా! మీయాదరణంబునకు సంతసించితి; నాతీవ్రంబునకు లజ్జించితి. నన్ను క్షమింపఁగోరితి.

చ. వనమిదియాటనిందుఁ గల♦వారలు మూర్ఖులెకాఁగణించి బా
ధ నపనయింప శౌర్యమె ప్ర♦ధానముగాఁదలపోసి తొల్తనేఁ
జెనకితి నజ్ఞతన్ మిము వ♦శీకృతసర్వగుణా! క్షమించి భృ
త్యునిగతిఁజూచి నాకుఁ బరి♦తోషముగూర్పుఁడుభూతత్పర్తిగన్

చ. తెలియదు నాకుమీరెవరొ;♦ తెల్లము సద్గుణులంచు నాభిజా
త్యులెయసి; రాజభోగముల ♦ నూతననొందినవార లేని ని
ర్మలభగవత్ప్రసేవన వి♦రాజితమానాతుల్ లరేని జాలి దీ
నులఁగడుఁబ్రోతుచేనియున♦నున్ బ్రదికింపఁగదయ్య జాలిమై॥

కీర్తి-- గీ. బ్రదికిచెడినారమయ్య స♦ర్వజ్ఞసేవ
మాకుఁగలదయ్య! దీనుల♦శోకహాతులఁ
జేతనై నంతవరకు ర♦క్షింతుమయ్య
నిన్నుఁజూడంగజాలి మా♦కున్నదయ్య.

కాఁబట్టి యిందున్న భక్ష్యములఁదిని ముందునీయాకలినే తీర్చుకొమ్ము

ప్రభా--వాయనా? నామనోభీష్ట మింకొకటియున్నది. అది తీరినంగాని నేనీభక్ష్యముల చవిచూడనొల్ల.

కీర్తి--అదియేమి?

ప్రభా-- గీ. ఎట్టులభుజింపఁగలవాఁడ ♦ నేనునాదు
తోడువనమున మలమల ♦ మాడుచుండ

కీర్తి-- కలఁడె యింకొకఁడీవన ♦ స్థలమునందు
నెందునున్నాఁడతండు రాఁ ♦ డేలయింటకు?

ప్రభా--అయ్యా! ఆతఁడు

చ. కడుబడలెన్ బథశ్రమను ♦ గాలుమెదల్పఁగలేక కానలో
నొడలినివ్రాల్చి ప్రాణమిపు ♦ డో యికనో చనునంచునుండె; వృ
ద్ధుఁడనగు టాపయిన్ బలము ♦ దూలెను పోలెనుజాల; జీవముల్
విడిచెనొయేమొ యింతకుఁజ ♦ లించెడు నామది వానికై కడున్.

ఆహారము తెత్తుననియుఁ బ్రాణములుగ్గబట్టి యుండుమనియుఁ జెప్పి వచ్చితిని. పాప మాతఁడేమయ్యెనో?

కీర్తి--ఓయీ! నీవు సత్వరముగాఁబోయి యాతనిఁ దీసుకొనిరమ్ము. నీవు వచ్చువరకు మే మిట్టులనేయుందుము.

ప్రభా--చిత్తము. (అని పోవుచున్నాఁడు)

కీర్తి--హితులారా? ఆలస్యమైనది. పెట్టినయన్నముఁ దిననదాఁక నమ్మకము లేదనుట కిదియే దృష్టాంతము. అయినను మనకు భూత దయ ప్రధానము. అది యటుండనిండు. చూచితిరా యీలోకమున మనమే దుఃఖభాజనుల మనుకొంటిమి. మనల మించెడు వారుగూడఁగలరు.

ఉ. చూపఱకార్తిఁ గొల్ప మన ♦ శోకరసంబున మాఱువేషముల్
ప్రాపుగ నస్మదాదులను ♦ పాత్రము లాడ వికారమై మన
స్తాపముఁగూర్చునీవిపిన ♦ దారుణరంగముఁగాక పెక్కులన్
జూపెడు లోకనాటకము ♦ చోద్యముగా నతిదుఃఖరంగముల్.

సూత్ర--దేవా? సత్యమువచించినారు.

సీ. ఈప్రపంచకమెల్ల ♦ నింపైననాటక
శాల స్త్రీపురుషులు ♦ సరసపాత్ర
కములు ప్రవేశని ♦ ష్క్రమణంబులయ్యావి
యొందుచుండును; సమ ♦ యోచితముగ

నొకపాత్రయెయెన్ని ♦ యో వేషములఁ దాల్చి
నన్నియుఁ జేర్ప నే ♦ డగును జుమ్మి
ప్రథమంబు శైశవా ♦ వస్థ; యప్పుడు తన
యంబ చేతులఁ బ్రాకు ♦ లాడుచుండుఁ
బిదప మాఱెడు బడి ♦ పిల్ల కాయగ; నప్పు
డే గెడు బడికి న ♦ యిష్టముగను
దరువాతఁ గామత ♦ ప్తశరీరుఁడై మోహ
పాశంబులం జిక్కి ♦ పాట్లు పడెడు
నామీద దుఃఖలో ♦ కానుభవం బొంది
సంసారయుద్ధంబు ♦ సలుపఁ దివురు
నా పిదప నునందు ♦ నాటి తేఱుచుఁ దెల్పు
మంచి చెడ్డలను గా ♦ మారదశను
నా పయిఁ దనదు దే ♦ హ పటుత్వము నశింపఁ
గనుచూపు మాంద్యమై ♦ కష్ట పెట్ట
నడువంగఁ బోఁగాళ్లు ♦ తడబడ కంఠస్వ
నంబు జీరలు వ్రోవ ♦ నవసియుండు

గీ. సంతి కావస్థ నాపయి ♦ నతఁడు వ్రెందు
సదియె ముగియించుఁ గథయెల్ల ♦ నబ్బురముగ
రసనరుచిలేక కనుచూపు ♦ మసకగ్రమ్మఁ
బన్ను లూడంగ సర్వాంగ ♦ పటిమ సెడఁగ
మరలఁ బొందెడు శైశవాం ♦ తరము నతఁడు.

కీర్తి—సూక్ష్మబుద్ధీ! నీవు సూక్ష్మబుద్ధివే యగుదువు. ఈజగన్నాటకమును నెంత చక్కఁగా వర్ణించితివి? నీమాటలు నాకుఁ బురాణవైరాగ్యమును గలిగించినవి.

(అంతఁ బ్రభాకరుఁడు సారంగుని వీపుపైఁ బెట్టుకొని ప్రవేశించుచున్నాఁడు).

ప్రభా—అయ్యా!

గీ. ఇడుగొనా ప్రాణమిత్రుండు ♦ వృద్ధమనుజుఁ
డాకలికిడస్సి మాటాడ ♦ లేకయుండెఁ
బదములిడలేమి నావీపు ♦ పైనిబెట్టి
మోసుకొనివచ్చినాఁడఁబే ♦ రాసతోడ.

కీర్తి- ఓయీ! నీకాతఁడు భారముగానుండును.

గీ డింపియాతనినావెన్క ♦ డింపుకొమ్ము
దేహమానసభారముల్ ♦ ధీవిశాల!

ప్రభా- అట్లెచేసెదమీదగు ♦ నతిథిపూజ
కలరివందన మిడెదనే ♦ నతనిబదులు.

(అనిసారంగునిడింపుచున్నాడు).

సారం-(నేలఁజతికిలపడి కీర్తివర్మకుఁ జేతులతోఁ మ్రొక్కు నభినయించుచున్నాఁడు).

కీర్తి-మీకిరువురకును స్వాగతము. ఇఁకజాగుసేయక మీయాకలిని దీర్చుకొండు. మేమునుభుజియింతుము. పిదప మీవృత్తాంతముఁదెలిసికొందునుగాక.

(అని యందఱు భుజించుచున్నారు).

ప్రభా-(భుజించి) అయ్యా! తృప్తిపడినారము. మాప్రాణములునిల్పిన మహాపుణ్యులరగు మీఋణమెట్లుతీర్చికొందును.

కీర్తి-నీమాటయేచాలు. నిన్నుఁగని కృతార్థుఁడైన నీజనకునినామ మెయ్యది?

ప్రభా-అవధరింపుఁడు.

కం. అతిశౌర్యధురంధరుఁడయి
యతులయశఃకామినీము ♦ ఖాంబుజరవియై
ధృతిఁగీర్తివర్మఁగొలిచిన
ధృతకీర్తియెనాదుతండ్రి ♦ దేవా! వింటే.

కీర్తి-(తనలో) ఈతఁడు మనధృతకీర్తిపుత్రుఁడా? ఓహో! ఈతనిఁ జూచి నామనమానందముచే నుప్పొంగుచున్నది. (ప్రభాకరునిఁ

గాఁగిలించుకొని (ప్రకాశముగా) నాయనా? నీవు ధృతకీర్తి పుత్రుఁడవా! నిన్నుఁ జూడఁగానే మానాయననుఁ జూచినట్టులున్నది.

చ. మనమలరారె ధన్యుఁడను ♦ మాన్యుఁడనో ధృతకీర్తి పోలికల్
కనఁబడు నీముఖంబున మ ♦ గంటిమి కీర్తి ప్రతిబింబమీ వెయ్యా
తనికిని; ప్రాణమిత్రుఁడుగ ♦ దాఘనుఁడాతఁడు నాకుఁ; గీర్తి వ
ర్మనృపుఁడనే నెయిట్టులన ♦ రణ్యము లేలుచునుంటి నిచ్చటన్.

ఓయీ! నీవాతని మూఁడవపుత్రుఁడవుగాఁబోలు. నాకాతఁడప్పుడప్పుడు నీశౌర్యమునుగురించి ముచ్చటించుచువచ్చెను. నేను దానినిఁ బ్రత్యక్షముగా నీదినమునఁ జూచితిని.

ప్రభా- (భక్తిసూచకముగా) అయ్యా! తామేనా కీర్తివర్మమహారాజుగారు?

గీ. సుదినమయ్యెను నీనాడు ♦ సుదినమయ్యె
మామహారాజదర్శన ♦ మహిమవలనఁ
దొల్తనేఁ జేసినట్టి దు ♦ ర్దోషమునకు
నన్ను క్షమియింపవయ్య ప్ర ♦ సన్నహృదయ!

పరమవిధేయుఁడను, భృత్యుఁడను, నేనుధృతికీర్తి మూఁడవపుత్రుఁడనే. నాపేరు ప్రభాకరుఁడు.

కీర్తి- పరమసంతోషము. నాప్రాణపదముగు ధృతకీర్తి జీవించియున్నాఁడా?

ప్రభా- (విచారముతో) లేఁడు.

కం. గతియించెను నక్షత్రము
గతినాజనకుండు జీవ ♦ కాంక్ష నెడలి, మీ
రతిదుఃఖవశత రాజ్య
చ్యుతులైయిటురాఁగ నేను ♦ శోకాబ్ధిఁబడన్.

కీర్తి-(దుఃఖముతో) హా! శౌర్యరాశీ! ధృతకీర్తీ! ఇంకను నీపైనెంతయాశపెట్టుకొంటిని. నీవును గతించితివా? హాతవిధీ! నన్నేలమిగిల్చితివి.

ప్రభా-దేవా? గతించినదానికి వగవనేల? శాంతింపుఁడు. మాతండ్రికి బదులు నేనున్నాఁడనుగదా!

కీర్తి-హా! శౌర్యదురంధరా!

గీ. నాకుడిభుజంబ! ధృతకీర్తి! నాయనుంగ
నాదుశౌర్యాబ్ధి! గుణరాశి! నాకొలకును
విడిచితేసీదు ప్రాణముల్ విడువలేను
నీహతాన్మరణంబును నేనువించు.

ఇఁక నాకు ధృతకీర్తికనఁబడఁడుగదా! ఓయీ! యీవృద్ధుఁడెవఁడు?

ప్రభా-అయ్యా! ఈతఁడు మాజనకుని ప్రియసేవకుఁడగు సారంగుఁడు. కారణాంతరముచే నాతోడునీడయై యిటువచ్చినాఁడు.

కీర్తి-అట్లులయిన నీవృత్తాంతమానుపూర్వికగా వినవలతును. ఆతనికిఁ జేయూతనిచ్చి నీతోఁగూడఁగొనిరమ్ము. నీచేయినాకందిమ్ము.

గీ. ఏనునివసించుగిరిదరి లోనికేగి
నీసమాచారమంతయు నేనువినెదఁ
బూసగుచ్చినవడువున బోధపఱుప
రమ్మునాతోడవృద్ధమి త్రమ్మతోడ.

హితులారా! మీరందఱును బోవచ్చును నేనునుబోయెదను.

(అనియందఱు నిష్క్రమించుచున్నారు).

ఇది శ్రీమద్రమారమణీరమణచరణారవిందనిరంతరానూనధ్యానపారీణ బంధురాంధ్రకవితాధురీణ పరస్పరానురాగసూరమాంబా వేంకటామాత్యపూర్వతపఃఫలరూపశౌనకసగోత్రప్రదీప తురగాన్వయాంభోధిసుధానిధాన వేంకటాచలాభిధానప్రణీతంబగు సరోజినీనాటకంబునందు

ద్వితీయాంకము.

శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

సరోజినీ నాటకము

తృతీయాంకము.

రంగము 1. ప్రాసాదములోని యొకగది.

(ధనవర్మయుఁ గలహంసుఁడును బ్రవేశించుచున్నారు)

ధన- (కోపముతో) కలహంసుఁడా? నీతమ్ముఁడు ప్రభాకరుఁడెక్కడ నున్నాఁడు?

కల- (సాధ్వసముతో) మహాప్రభూ? మల్లయుద్ధమయిన పిదప నాతఁడు నాకుఁగనఁబడనేలేదు.

ధన. (తిరస్కారముగా) నీకట్లు చెప్పుటకు సిగ్గులేదా?

చ. అరివిజయంబుఁగాంచి కల ♦ హంసుఁడ! నిన్నుగనంగవచ్చు సో
దరునినిఁగాంచలేదనఁగ ♦ దాఁచినినమ్మెదరంచు నెంచెదో?
పరుసఁదనంబొ! లేకపృథు ♦ భాగ్యమదంబొ! తిరస్కృతంబొ! నిన్
దటిమెదనూరి బైటకును ♦ దథ్యముఁబల్కకయుంటి వేనిఁకన్.

కల- (తనలో) ఈతమ్మునివలన నాకెప్పుడునుగష్టములే. నిజముగా వానిని నేనుజూడలేదు. ప్రభువు నామాటల నమ్మకున్నాఁడు. అన్నా! దైవమా! నాపాలిట్లున్నవో (ప్రకాశముగా).

చం. ఎఱుఁగనుస్వామితోడు జగ ♦ దీశునితోడుగ నాదులమ్ముఁడి
త్తరినేఁటనున్నవాఁడొకట! ♦ తథ్యమువల్కఁగస్వామినన్ని ధిన్

గరువమొ? నేవిధేయుఁడను ♦ గానె ప్రభూ! యిటువల్కఁ బాడియే?
తలుమటకూరి బైటకును ♦ దప్పెటుచేసితినయ్య మీ యెడన్.

ధన- ఇవియే మదించినమాటలు. సోదరభాగమును నపహరించిన నీవెట్టి యొట్టులనయినఁ బెట్టికొనఁగలవు. వేయేల!

ఉ. మిండఁడునీదుతమ్ముఁడెల ♦ మిన్ వసియించెడు తావుమాకుఁ బం
డ్రెండుకు నెలల్ గతించకయ ♦ నీవువచింపకయుంటి వేని నీ
యిండులు మేడమిద్దెలును ♦ నెల్లధనమ్ములు మమ్ముఁ జెందునీ
వుండవుమత్పురంబున న ♦ నూనబహిష్కరణాజ్ఞబల్మిచేన్
మఱియు,

గీ. తెమ్ము వానిని నీఁటకువ ♦ ధించియైన
బ్రదుకుతోనైన గడువులో ♦ పలనుమాకు
లేకయుండిన నీపాట్లు ♦ తెల్లముగద
కడక వెదకుమి కంచుకా ♦ గడలవాని.

కల- (తనలో) ఆహా! నాచావిందునిక్కము. మాతండ్రిగారిపైఁ గోప మీ ప్రభాకరపలాయనవ్యాపారముసఁజూపి నన్నీప్రభువు బాధింపఁబూనె.

గీ దేవుఁడై నను ప్రాణముల్ ♦ తీయువేళ
నేదియో కారణముగణి ♦ యించిచంపు
నవరజపలాయనవ్యాజ ♦ మరసియిట్లు
ప్రభువువిధియించె నాకుఘో ♦ రంపుశిక్ష.

(ప్రకాశముగా) దేవా! సత్యమునుదెలిసికొనకయే నాకుఁగఠిన శిక్షవిధియించితిరి. నాతమ్ముఁడు పరమదుర్మార్గుఁడు. మల్లయుద్ధమునకు ముందు నన్నుఁజంపుటకే ప్రయత్నించినాఁడు.

కం. ప్రేమింప నతని నెప్పుడు
కామింపనువాని పొత్తు; ♦ కన్నులఁబడుచోన్
సామీప్యమునకుఁబోవను
స్వామీ! విద్వేషినాకు ♦ వాఁడుతలంపన్.

అట్టివానియునికి నాకుఁ దెలిసియుండిన దేవరతో మనవి సేయుటకే మిసందేహము? ఇది యొక్కటియే చూడుఁడు.

ధన- (కోపముతో) ఓహో? నీవు సన్మార్గుఁడవు కాఁబోలు మేము విధించిన శిక్ష యక్రమమే గదా! అట్టులయిన నీకిందాఁక నిచ్చిన గడువు తీసివేయుచున్నాను సేవకులారా?

గీ. ద్రోయుఁడీవీనివలను ♦ దోషమనక
ద్రోహి పాపాత్మకుఁడు కడు ♦ దుర్జనుండు
స్వామిద్రోహంబుఁ బూనిన ♦ వానిధనము
నాక్రమింపఁగ నెద్దాన ♦ నఘము లేదు.

కావున సేనానితో వీనిస్వాస్థ్యమునంతయు నాక్రమించుకొనుమంటినని నాయాజ్ఞగాఁ జెప్పుఁడు. వీనిని నూరి బైటకుఁ దఱుముఁడు.

(అనిపోవుచున్నాఁడు).

సేవ- చిత్తము (అని కలహంసునిఁ జూచి) నడు, నడు (అని త్రోయుచున్నారు).

కల- ఇదియేనా న్యాయము!

గీ. పాపభూయిష్ఠమయ్యెఁ బ్ర ♦ పంచకంబు
నాకుఁదమ్ములకునుగాక ♦ నాదు స్వాస్థ్య
మెల్లనీభూధవుఁడు సంగ్ర ♦ హింప నెంచె
ననుజుఁ డీఁట లేనిలోపంబు ♦ గనఁగనయ్యె.

(అని సేవకుల వెంట రాఁబోవుచున్నాఁడు).

రంగము 2- అరణ్యభాగము.

(ప్రభాకరుఁడు ప్రవేశించుచున్నాఁడు).

ప్రభా-(తనలో) హా సరోజినీ! నిన్ను మరలఁజూచుటకెట్టి దుర్దశ గడియలు చేరఁబాఱినవి. నాకొఱకై మోహాసముద్రమునఁబడి నీ వెట్టులీదులాడుచున్నావో గదా? నీ హారమొక్కటియే నాకుఁగలజీవితాశ.

గీ. నేభవద్దర్శనానంద ♦ లాభ మొంద
నీమహారణ్యసీమ మ ♦ దిష్టదేవు
స్మరునిఁగూర్చి తపంబును ♦ సలుపువాఁడ
నతఁడుకూర్పఁడె నాయీప్సి ♦ తార్థములను

మంత్రదేవతవైన నిన్నే ముందుధ్యానించి వర్ణించి పిదపఁగామ భగవానుని సేవించెదఁగాక. నిన్ను వర్ణించివ్రాయుట కిచ్చట సాధనము లేవియుఁ గనఁబడవే. (ఆలోచించి) ఇట్లుచేసెదను.

ఉ. ఈవనమందువర్ధిలుమ ♦ హీజములేనికఁ వ్రాయుగ్రంథముల్
పావనవృక్షచర్మములె ♦ పత్రములందు; నఖాళిలేఖినుల్
పావని! యోసరోజిని! భ ♦ వద్గుణరత్నకదంబమెల్లనిం
పావహిలంగవ్రాసెదవ ♦ నౌకసులందఱుజూచిమెచ్చఁగన్.

(అని ముందునకుఁబోయి యొకపొన్న చెట్టుపై నీక్రిందిపద్యము వ్రాయుచున్నాఁడు).

చం. సరసకటాక్షబాణముల ♦ సారెకుగాఢఁగ నేసిమల్లసం
గరమునమందహాసములఁ ♦ గన్నులవిందొనరించి హారముల్
గుఱుతుగ నాకొసంగి యెటఁ ♦ కోచనుదెంచిన యోసరోజినీ!
నిరతమునిన్నుఁజూప స్మరు ♦ నిన్ వనమందున వేడెదన్ జుమీ?

ఓపద్యమా! నామోహసాక్ష్యముగా నీవిఁటనిలిచియుండుము. (అని యొకరసాలవృక్షముకడకేగి).

మత్తకోకిల॥ గున్నమామిడి! నిన్నుఁబోలెడు ♦ కోమలాంగిమనోహరా
భ్యున్నతంబునఁ; ద్వాదసంబులఁ ♦ బోలునా చెలివాక్యముల్
చిన్నవన్నె మిటారిమారుని ♦ చిల్క, కన్నియ, యాపదా
ర్వన్నె బంగరుచాయమేనిది ♦ వారిజాక్షితలంపఁగన్.

(అనుపద్యమునువ్రాసి) ఓపద్యమా! నీవిఁటనిలిచి శాశ్వతకీర్తిఁ బొందుము

(అనియొకచంపకభూజమును జేరి).

గీతిక చంపకభూజమ! నాసరోజినీ ♦ చారువిలాసపునాన
సొంపులునింపుచు నింపుపెంపునీ ♦ నూనమునాదగునాన.

(అనివ్రాయుచు) ఓగీతికా! నిన్ను జనులుచదివి యానందింతురు గాక.

(అనియొక చందనమహీజమును డగ్గఱి).

కీర్తన. చందనభూజము! సౌరభరాజమా
సుందరి తేజమా- నందతరాజిలు॥ చం॥
కుందరదన జి.. తేందువదనగుణ
బృందసదనా- మందగమనయో॥ చం॥
సారకుసుమతను- సౌరభములనిను
సారసాంగియను- సరణముసేయును॥ చం॥
సారముపల్కు-కా- సారమునాభి, వి
సారమత్తులు (శ్రీ)- కారమువీనులు॥ చం॥

ఓగీతమా! మానవులు నిన్నువిని సంతోషింతురుగాక. (అని ముందునకునడచుచు) ఆహా! ఇక్కడనొక కాసారము నేత్రోత్సవము చేయుచున్నది.

ఉ. కాంచితిలోచనోత్సవము ♦ గానవనీతలనాకమున్ సుధా
ప్రాంచితనిర్మలోదకవి ♦ రాజితరమ్య మరందపాకమున్
గంచరజంతుజాలయుత ♦ కంకణరక్షిత పాంథలోకమ
భ్యంచిత ఘోరకాననను ♦ ఖాకరచారుమహత్తటాకమున్

దానివలప్రక్కనున్న పర్వతరాజమునుండి వెడలెడునూటనీటి వలన నీకమలాకర మేర్పడియుండును. ఆహా! ఈప్రదేశ మెంతరమణీయముగానున్నది. ప్రకృతిసౌందర్యమన్న నిదియేగదా! ఇందవగాహన సుఖంబుఁబడసి ముందునకుఁబోయెద.

(అట్లుచేసి) ఇఁకసాయంకాలము గూడఁబడుచున్నది. ఇంతలో నీసరస్సునం దెంతమార్పు పొడఁగట్టుచున్నది.

గీ. ఐంద్రజాలికుఁడొకహస్త ♦ మందునున్న
వస్తువునుమాయరెండవ ♦ హస్తమునను
జూపునట్టులఁగాలమి ♦ చ్చోటఁగమల
శోభనునడంచి కుముదాళి ♦ శోభఁబెంచె.

ఆహా! సూర్యాస్తమయమును జంద్రోదయమును గమలాకర స్థితియుఁజూడ బహుచిత్రముగానున్నది.

చ. ఖరకరుఁడస్తమింపఁదమ ♦ కంబునఁజల్వలతేఁడుపద్మినీ
తరుణిని రాగవేషుఁడయి ♦ తాఁగలియంజననామెనామనో
హరుఁడిటుచల్లనౌనెయని ♦ యాస్యమువంపఁగఁదెల్లతెల్లనై
కరమువెలింగెఁజందురుఁడు ♦ కైరవిణీసతిపవ్వఁబక్కునన్.

జారులయొక్కయుఁ, బతివ్రతలయొక్కయు ధర్మములిట్టివియే గదా (కొంచెమునడచి) ఈసరస్సమీపమున మనశ్శాంతి కలిగించెడు కదళీవనమొండుగలదు. ఇదితనయంతటఁ దానుబెఱుగుటచేతఁ బోషితవనములకన్న మిన్నయైశోభిల్లుచున్నది. మఱియు,

గీ ఇచటికదళీకుజంబులూ ♦ హింపనతిథి
పూజసలిపెడుకైవడిఁ ♦ బోవునన్నుఁ
బిలుచుఁగరపత్ర సంజ్ఞచేఁ ♦ బిల్లవాయు
వులనుఁబంపెడునన్నుఁగొం ♦ పోవుకొరకు.

ఆహా! యేమి యీయతిథిభక్తి? ఒక్కసారి యీవనములోనికిఁబోయి యేదైనయొకవృద్ధవృక్షముపై నొకపద్యమువ్రాసిపోయెదను. (అనియొకచెట్టుకడకేగి).

చ. ఉరుకదళీకుజంబ! సతి ♦ యూరువులన్ దిలకింపనేమియు
క్కఱయికనాకు నిన్నుఁగనఁ ♦ గామదితృప్తినిఁజెందెదనుమ్మి ; యూ
తరుణికపోలభాగముల ♦ ధన్యతగిల్లసవించునీవలెన్
సరసపయస్సుమబ్బోకుమి ♦ చానసరోజిని నీదుబంధువున్.

(ముఖమెత్తి) అదిగో! సారంగుఁడిటకేవచ్చుచున్నాఁడు.

సారం-(ప్రవేశించి) అయ్యా! ప్రభాకరా? మహారాజుగారు మీకొరకై యెదురుచూచుచు నన్నుఁబంపినారు. వేగరండు.

ప్రభా-మంచిది నడువుము. నీకుదేహస్వాస్థ్యము బాగుగనున్నదా?

సారం-మీదయవలన. (అనియిద్దఱు నిష్క్రమించుచున్నారు).

రంగము 2. ఇంకొకయరణ్యభాగము.

(గోవిందుఁడు దమనుఁడు ప్రవేశించుచున్నారు).

గోవిం-దమనా! నిన్నుఁజూచిచాలదినములయినది. ఈమధ్యనుగనఁబడుటలేదేమి?

దమ-గోవిందా? నీవునాకెందుకుకనఁబడుటలేదో నేనునునీకందుకే కనఁబడుటలేదు.

గోవిం-బాగుగఁజెప్పితివే! రెంటికి నేకకారణమెట్లగును.

దమ-కాకున్న నీకారణముఁజెప్పుము.

గోవిం-నాపూర్వయజమాని తనస్వాస్థ్యమునంతయు విక్రయించి వెడలిపోయెనుగదా?

దమ-ఎవరికి విక్రయించెను?

గోవిం-ఈమధ్య మనయరణ్యమునకు నొకసుందరపురుషుఁడును నాతని సోదరియువచ్చి దానినిఁగొని నన్నువారిదగ్గిరనే యుంచుకొన్నారు.

గీ. వారియాదరణంబును ♦ వారిరూప
గుణవిశేషంబులునువారి ♦ గొప్పమనసు
వారిలాలిత్యమునుజూడ ♦ వారురాజ
బంధువులటంచునాకుఁగ ♦ న్పట్టెసఖుఁడ.

దమ-ఓహో ! నీదినము బయలుపడినదే ! ఇఁక నాతోమాటాడవుకాఁబోలు.

కం. చెప్పకపోతివిగదనా
కెప్పుడునీదారహస్య ♦ వృత్తాంతము నే
నప్పురుషునిఁ దతోస్సదరి
నొప్పులకుప్పలనుఁజూచి ♦ యూఁదునుగాదే.

గోవిం-అవునిది నాయదృష్టమే. కనఁబడలేదుగనుకఁ జెప్పలేదు. నీసంగతి యేమియో చెప్పుము.

దమ-మిత్రమా! నాకునునట్టిప్రాపకమేలభించినది. ఈమధ్యమా పట్టణము నుండి మాారాజుగారిమిత్రుఁడగు ధృతకీర్తిగారిపుత్రుఁడు ప్రభాకరుఁడనుశూరుఁడిచ్చటకు దయచేసినారు.

గీ. మొదలశత్రుఁడుగావచ్చి ♦ పిదపఁబ్రాణ
మిత్రుఁడయ్యెనుమాదుభూ ♦ మీాధవునకు
మొదలఁగష్టంబుదోఁచినఁ ♦ బిదపనౌష
ధంబు సేవింపసుఖదమై ♦ తనరుకరణి.

గోవిం-నీవాప్రభువును నాకునుజూపింపలేదుగదా, తరువాత.

దమ-మాారాజుగారు నన్నాతనిసేవకైనియోగించిరి. నాకది జన్మతారక ముగాఁదోఁచి యీయరణ్యమునందాతనితోడనే తిరుగుచున్నాను.

గోవిం-అంతనొప్పవాఁడేమి?

దమ-సందియమేమి? కానియాతనికేదియోమనఃక్లేశముగలిగినది. అందువలనఁ గొంచెముత్సాహము తగ్గియున్నాఁడు. అయినను నాతని శౌర్యమును సుగుణసంపత్తియు వెల్లడియగుచునేయున్నవి.

గీ. అగ్నికణముల నూఁకలో ♦ నణచియున్నఁ
బుప్పములఁదెచ్చి బట్టలో ♦ మూసియున్న
వాని తేజంబుఁబరిమళ ♦ వ్యాప్తిచుట్టు
నున్న వారికిఁదెలియురా ♦ కున్నె చెపుము.

నిన్న నేయొక్క పెద్దపులిని నిముషములోఁజంపినాఁడు. నాకు బహుమానము చేసినాఁడు.

గోవిం- అట్లయిన నీదినములు నాదినములుకూడ బాగున్నవి. ఇఁకఁబో దమురమ్ము.

(అని దమనునితో నిష్క్రమించుచున్నాఁడు).

రంగము 3- అరణ్యమునందలి కమలాకరము.

(సరోజిని ప్రవేశించుచున్నది).

సరో- (తనలో) నామనోహర సందర్శనాభిలాషమగు హృదయము తెల్లవారునంతవరకాతని యలీకరూపమును గల్పించుకొని సౌఖ్యపడు దానివలెనుండి నిద్రాసుఖము దొఱఁగుటచే నాకుశరీరకష్టము కలిగించినది. ప్రభాతవాతపోతంబులచేఁ గొంతశరీరతాపమపనయించుకొన నొంటరిగా గట్టుమీఁద నిటుబయలుదేరివచ్చితిని. మనఃఫలకమంతయుఁ జెదరియుండుటచేఁ గాయమున్నచోటనేయుండి పదచలనమున కిష్టపడకున్నది.

గీ. హృదయమానందమెఱుఁగక ♦ యెపుడు వేగు
చుండఁగాయంబు సౌఖ్యంబు ♦ నొందుటెట్టు
లంతరస్థితచక్రంబు ♦ లాడకున్న
కదలునేసుంతయేఘటి ♦ కారవంబు.

ఇఁక నామనోహరునిఁజూచుట యెప్పుడో యప్పుడే నాకు హృదయానందమును దానివలన శరీరసుఖమునుగలుగుట. అదియంతయుఁగామభగవానుని చేతిలోనున్నది. ఓయిక్షుధన్వా? నీకు మ్రొక్కెదను.

గీ. నామనోధనహరణచ ♦ ణప్రచారు
గుఱుతుపట్టినసాక్షివి ♦ పురుషవరుఁడ
వగుటనాహర్తఁబట్టినా ♦ కప్పగింప
వలదెయబలలఁ బ్రోవభ ♦ వ్యంబుగాదె?

(మొగమెత్తి) అదిగో సూర్యోదయమగుచున్నది. నావలెనే రాత్రియంతయు వియోగతాపముచే దురటిల్లిన యీకమలాకరమందలి సరోజిని తనప్రాణనాథునిఁజూచి ముఖవికాసమొందుచున్నది.

చ. తనపతిశత్రుసంహరణ ♦ తావిభవంబుననుంటఁజూచి యా
వెనుకసమక్షభాషణను ♦ వీక్షణసౌఖ్యమొసంగకున్కిలోఁ
గనలెడునీసరోజినికిఁ ♦ గన్నులవిందొనరింపవచ్చెనో
యనఁగఁ బ్రభాకరుండు పొలు ♦ పారెడుఁ బ్రాగ్వృథివీధరంబుపై.

ఓకమలాకరసరోజినీ? ఇప్పుడునీముఖమెంత వికాసముగానున్నది. నాకెప్పుడయిన నిట్టిశుభము ప్రాపించునా? నిన్నుఁజూడఁగా నొకవేళఁ బ్రాపించుననియేతోఁచుచున్నది. ఏమియన మనమిరువురమేకనామధారిణులమయి యింతకుముందువరకు సమావస్థలోనుంటిమి. అందుచే సోదరీప్రాయలముగదా. ఇంతలో శుభకాలము రాఁగా నీకష్టముగట్టెక్కినది. ఇఁక నేనే మిగిలితిని. అయినను.

గీ. అదివరకు దుఃఖమగ్నవై ♦ యలయునిన్ను
నేనుగనఁగానె శుభమొందు ♦ నీకుఁగలిగె
శుభశకునమయ్యె నాకట్టి ♦ శుభముగూడఁ
గలుగుగాఁబోలు నత్యల్ప ♦ కాలముననె.

నన్ను మఱువకుము. పోయివచ్చెద. (అని కదళీవనముఁజేరి యందొక చెట్టుపైనున్న “చం॥ ఉరుకదళీ ... ... బంధువున్” అను పూర్వోక్తపద్యమునుజూచి చదువుచున్నది) ఆహా! ఇది యేమి చిత్రము? మన్మథమాయగాఁబోలు? దీనినిఁబఠింపఁగా నాకుఁ బ్రాణము లేచివచ్చినది. శకునఫలము వెంటనే తలసూపుచున్నదే? ఇందు నా నామముగూడ లిఖితమయ్యెనే? పరమాశ్చర్యము.

గీ. బీదకు హఠాత్తుగానబ్బు ♦ పెన్నిధిబలె
వాడుపైరునఁ గురిసెడు ♦ వానఁబోలె
శోకహతనొచ్చుఁ గ్రుమ్మఱు ♦ నాకునమిత
హర్షమొడగూర్చె మధురప ♦ ద్యంబుఘనితి.

ఆహా! దీని నెవ్వరువ్రాసియుందురు. పురుషవేషమునుధరించి కృశించియున్న నన్నును నాపేరును నిం దెవ్వ రెఱుఁగుదురు. నేను దేశమునుండి బహిష్కరింపఁబడితిననివిని యొకవేళ నాప్రభాకరుఁడిఁటకు వచ్చెను గాఁబోలు. లేకున్న నీమహారణ్యమునం దీకదళీవృక్షముపై నింత సొగసుగా నాపేరుఁగూర్చి యీపద్య మెవ్వరువ్రాయుదురు? మందభాగ్యనైన నాకంత యదృష్టముపట్టునా? అయిన నీకదళీవృక్షమునే యడిగి తెలిసికొందునుగాక.

ఉ. ఓకదళీకుజంబ! విన ♦ వే! యిటు స్వర్ణసుఖంబొసంగి శో
భాకరమూర్తిఁ గానినుమ ♦ హాత్ముఁ డెవ్వఁడొ నర్చె? రంభయన్
బ్రాకటనామముం గొనిన ♦ భాగ్యము చేతలభించెనో కొ! వే
నాకది తెల్పి శోకము న ♦ ణంపుము నింపుము కూర్మి నాపయిన్.

(మరలఁ బద్యముఁజదువుకొని నవ్వుకొనుచు)

గీ. చుట్టమును జేసె నాకునిన్ ♦ సొగసుకాఁడు
ఔను నాపన్న బంధువు ♦ వైతి కాదె?
మఱువకుమి నన్ను నిన్ను నే ♦ మఱువ నింకఁ
దెలియఁబలుకుము చుట్టమా! ♦ కల తెఱంగు.

నాప్రభాకరుఁ డిందువచ్చెనా? అదియొక్కటిమాత్రము చెప్పుము. (కదలుచున్న రంభాపత్రమునఁ జూచి) అదిగో! వచ్చెనని కాఁబోలుఁ గర పత్రముతో సూచించుచున్నది. (అని ముఖమెత్తి) అదిగో వాడుకప్రకారము నాసోదరి కమలిని కాల్యకృత్యంబులకుఁ గాఁబోలుఁ గమలాకరంబునకు వచ్చుచున్నది. నేనుముందిటువచ్చినందులకునిందించునేమో

(అంతఁ గమలిని "చ॥ సరసకటాక్ష ... ... వేడెదఁ జుమీ"
అను పూర్వోక్తపద్యమునుచదువుచుఁ బ్రవేశించుచున్నది]

కమ — సోదరీ? ఈపద్యమునువింటివా?

సరో — అక్కా! ఏదీ! చక్కఁగా విప్పి మరలఁ జదువుము.

కమ — అట్టులనే (అని మరలఁజదువుచున్నది)

సరో—అక్కా! నీవెంత దానవైతివి? కవిత్వ మెప్పుడు నేర్చుకొంటివే? ఆహా? నీపద్యము ముద్దులు మూటగట్టుచున్నది. మరల వినవలయుననియేయున్నది.

కమ—నీవెఱుఁగకయే నేనెప్పుడు కవిత్వము నేర్చుకొంటిననుకొంటివి- రాత్రి సరస్వతీదేవి ప్రత్యక్షమయ్యెననుకొంటివా? లేక ప్రభాకరోదయమున ముఖవికాసముగలిగి యాశుధార పుట్టెననుకొంటివా?

సరో—అక్కా! ప్రభాకరోదయమేమి? ముఖవికాసమేమి?

కమ—మఱేమియు లేదు- వఱువాత ముఖప్రక్షాళనముచేఁ గలిగెడు వికాసము.

సరో—కాదు- నీవుచదివిన పద్యమునుబట్టియు నీవుప్రయోగించిన శబ్దములంబట్టియు నాయర్థము సరిపోదు-

కమ--(నవ్వుచు) అంతకన్న నాకేమియుఁదెలియదు- నీకు సర్వము ప్రభాకరమయముగానుండుటచే వేఱొకయర్థము స్ఫురించినది కాఁబోలు- అవునుగాని యీదినమున నాతోఁజెప్పకయే ముందు లేచివచ్చితి వేమి?

సరో-- అక్కా! క్షమింపుము- ఏమియుఁదోచక యిటువచ్చితిని- దయచేసి నీవుచదివిన పద్యమెక్కడిదియో చెప్పవే? నన్నుఁ బీడింపకుము-

కమ-- అన్నినాళ్ళనుండి ప్రభాకరుఁడుపీడింపఁగా నేనొక్కగడియ పీడింపఁగూడదా?

సరో-- ఇఁకఁజాలదా! ఇది వ్రాసినది నరమాత్రుఁడేనా? ఇందు నా రహస్యవృత్తాంతమెల్ల నున్నదే-

గీ. పూసగ్రుచ్చినగతిసి యు ♦ పూర్వపద్య
కము వచించెదు నాపూర్వ ♦ కథను దీని
నరుఁడెటురచించునా ప్రభా ♦ కరుఁడుదక్క
నాప్రభాకరుఁడెటువచ్చు ♦ నమ్మయింటకు.

కమ—సోదరీ? ఆప్రభాకరుఁడేటికు రానేలేఁడా? అడుగో చూడుము-

సరో—(తత్తరపడుచు) ఏడీ! యేఁడీ-

కమ—(నవ్వుచు) ఏఁడా! అడుగో తూర్పుదిక్కునందు

సరో—అక్కా! నన్నింకను బీడించెదవా?

గీ. పుట్టెదను నీదుకడుపున♦ముందుభవము
నందు దయబూని నీమనం♦బందునున్న
సర్వమువచించినాకు హా♦ర్దంబుఁగూర్ప
వమ్మ! పీడింపకమ్మ నా♦యమ్మయింక॥

కమ—(తనలో) ఇంకను గొంచెము సేపాడించెదను. (ప్రకాశముగా)
దీని నొక కవి వ్రాసినాఁడు-

సరో—తిరిగి మొదలుపెట్టితివా! పోనీ! ఏకవి వ్రాసినాఁడు

కమ- నారాయణప్రసాదలబ్ధకవితామహానీయుఁడైనకవి

సరో—ఏనారాయణుఁడే?

కమ— సూర్యనారాయణుఁడు

సరో—అన్నా! త్రిప్పిత్రిప్పికొట్టుచుంటివే? ఆసూర్యనారాయణుఁడెవఁడే?

కమ— ఆహారమొసఁగుటచే స్తుతిపాత్రుఁడైన సూర్యభగవానుఁడు-

సరో—(నవ్వుచు) ఏహారమే?

కమ— హారముకాదు. ఆహారము. సూర్యనారాయణుఁడు లోకముల
కాహారమునిచ్చు వరమఁడేగదా?

సరో— అబ్బా! నామనోవికారముకన్న నీశబ్దార్థబాధ యెక్కువై
యయ్యెనే?

కమ— పోనీ. సోదరీ? ఈపద్యము వినెదవా?

సరో— చదివినదిచాలులే.

కమ— కాదుకాదు. ఇదియొక్కటివినుము. అని “మత్తకోకిల॥ గున్న
మామిడి ... ... తలంపఁగన్” అను పూర్వోక్తపద్యము
ను జదువుచున్నది

సరో— (సంతోషముతో) అక్కా! ఇదియెక్కడిదే.

కమ— ఇదియునక్కడదే. ఆకవి వ్రాసినదే.

సరో— నీకెక్కడదొరకినదే? చప్పునఁజెప్పవే.

కమ— వ్రాసినచోట.

సరో— ఇఁకనేమాటాడను. నీయిష్టమువచ్చినట్లు పీడింపుము.

కమ— (తనలో) మా చెల్లెలకుఁ గోపమువచ్చుచున్నది. ఇఁక నీమెను సంతోషపెట్టెదను (ప్రకాశముగా) సరోజినీ! నేనడుగు రెండు ప్రశ్నలకు బదులుపలుకుము. పిదప నంతయు వాక్రుచ్చెదను.

సరో— అబ్బా! నాకు వికారముగానున్నది. ఊరుకొననిమ్ము.

కమ— ఇదిగో! నీవీదినమున నేదేవునికైన మ్రొక్కితివా?

సరో— (ఆశ్చర్యముతోఁ దనలో) ఈమె కెట్లు తెలిసినదో (ప్రకాశముగా) మ్రొక్కితిని. కామభగవానునకు.

కమ— మంచిపనిచేసితివి. నీకేమైన నీదినమున శుభశకునములైనవా?

సరో—(సవిస్మయముగా) అయినవి. అయిననేమి?

కమ— సాఫల్యమైనది.

సరో— (ఆతురతతో) ఏమిటి?

కమ— నీమనోరథము.

సరో— (ఉత్సాహముతో) ఎట్లు.

కమ— నీమనోహరుఁడు ప్రభాకరుఁడే తెంచుటవలన.

సరో— (కమలినిఁ గౌఁగలించుకొని) నిజముగావచ్చినాఁడా? ప్రభాకరుఁడే నా? నీవు చూచినావా?

కమ— చూచినట్టే జ్ఞాపకము.

సరో— ఎప్పుడు?

కమ— ఇంతకుముందే.

సరో— నీ వెక్కడఁజూచితివి? అతఁడప్పుడేమి చేయుచుండెను? నీతో నేమ నెను? అతఁడేలాగుననున్నాఁడు? ఇట్టకాలతఁడేలవచ్చినాఁడు?

నాక్షేమమడిగెనా? తిరిగి యాతని నెప్పుడుచూచెదవు? అతఁ
డెక్కడకుఁ బోవుచుండెను?

కమ-- నీప్రశ్నలకుత్తరమిచ్చుటకు నేనిఁకఁ జదువుకొనవలెను. యెట్టి
ప్రశ్నలువేసితివే?

సరో-- (ఉత్కంఠతో) పోనీగాని,

గీ. ఎఱుగునే నామనోహరుం♦డీయరణ్య
మందునేనుంట; శోకంబు♦నొందుచుంట

కమ— ఎఱుఁగకెట్టులు నీమనో♦హరుఁడువచ్చె
నమ్మ నీకింతభయమేటి♦కమ్మకొమ్మ!

ఆతఁడెక్కడ నెట్టులుండెనంటివేని,

ఉ. ఇమ్ముగఁ గమ్మదెమ్మెరల♦నింపలరారువనాంతరమ్మునం
దమ్మహనీయుఁడాసరసుఁ♦డాప్రియుఁడొక్క రసాలవృక్షపా
ర్శ్వమ్మునప్రాలి లేఁబయిగు♦పాన్పునహాయిగనుండి కర్ణప
ర్వమ్మగు కూజితమ్ముల న♦పారముగా వినుచుండెనెచ్చెలీ॥

సరో-- ఆహా? కామభగవానుని బాణమునకు నెఱిగియున్నాఁడుకాఁ
బోలు.

కమ-- కాఁబోలును. యుద్ధమునందు విముఖుఁడైవచ్చిన శూరునివలెనే
పడియున్నాఁడు.

సరో-- ఎంతమాటాడితివే? ఒకవేళ మన్మధునితో యుద్ధముచేసియులసి
యుండును. తరువాత

కమ-- ఇఁకనేమియున్నది. (ఆలోచించి) ఆన్నా! మరచితిని. ఉన్నది.
ఆవిదప,

చ. మఱిమఱిఁజిత్రసృష్టిమహి♦మంబులకత్తులుపల్లవింప నా
దరమునఁబూర్ణసౌఖ్యములఁ♦దాఁగనిదేహముసంతసింపఁ జి
త్తరువుబలెన్ నిజాకృతి ని♦దానముగాఁబడియుండనాప్రభా
కరుఁడు 'సరోజినీ' యనుచు♦గట్టిగఁబిల్చుచునుండెనెచ్చెలీ॥

సరో--(మూర్ఛిల్లి కొంతవడికి లేచి తనలో) అన్నా! ఆమహానుభావుఁడు నాకై యెంతతపించుచున్నాఁడో! అనుదినమునలె నాయక్కతోనుండిన నాతఁడీపాటికి నాకంటఁబడియుండునుగదా (ప్రకాశముగా) అక్కా! నేనాతని గష్టపెట్టుటవలన మహాపాతకిని.

కమ-- ఆతఁడు నిన్నుఁగష్టపెట్టుటలేదా?

సరో-- బాగున్నది. అప్పుడు నీవేమంటివి?

కమ-- ఒక్క చిత్రముచేసితిని. ఏమన, సమీపముననుండెడు పొన్న చెట్టుచాటునడాగి "సరోజిని కమలాకరమందు" అని యంటిని. అక్కడనున్నపుడే పొన్న చెట్టుపై వ్రాయఁబడి మొదట నీకు నేను జదివియుండిన పద్యమును నల్లించితిని.

సరో-- అక్కవైనందుకు నాకు గొప్పయుపకారముచేసితివి. తరువాత

కమ-- తరువాత నాతఁడాపొన్న చెట్టువైపునకు గిరుక్కున బాణమువలె వచ్చుటఁజూచి నేను బొదలలోదూరి యాతఁడు వెనుకఁ బండికొనియున్న రసాలవృక్షమునకుఁ దటాలునఁ బారితిని.

సరో--(నవ్వుచు) అక్కా! ఎంతయుక్తినెఱపితివమ్మా! తరువాత

కమ-- తరువాత నారసాలవృక్షముమీఁద వ్రాయఁబడియున్న రెండవ పద్యమునుజూచి యబ్బురపడి దానిని లెస్సగాఁ బఠించితిని. నీమీఁది రెండుపద్యములను నీకప్పగించితినిగదా- ఆతఁడిటులనే వచ్చుచుండును.

సరో--(ఆనందముతో) పద్యములనేకాదు. నామనోహరునిఁగూడ నప్పగించితివి. చూచితివా యీకదళీవృక్షముమీఁది పద్యము. ఇది యెంతసొగసుగానున్నది. (అనిచూపించుచున్నది)

కమ--(సంతోషముతో) బహుసరసముగానున్నది. (తలనెత్తి) యదుగో! ప్రభాకరుఁడిటువచ్చుచున్నాఁడు.

సరో--(చూచి) ఆహా! ఏమినాభాగ్యము.

[అంతఁ బ్రభాకరుఁడు దమనునితోఁ బ్రవేశించుచున్నాఁడు]

ప్రభా--(తనలో) అన్నా! తిరిగి కమలాకరముకడకు వచ్చితిని. ఫలమేమి? సరోజినియెక్కడ? నేనురసాలవృక్షముసీడఁ బండుకొనియున్నపు డేదియో యొక యదృశ్యవాక్కు "సరోజిని కమలాకరమందు" అని చెప్పుటచే నాసగొని యిటుచేరితి. ఈ కమలాకరమందలి సరోజినితప్ప మానవసరోజిని నాకుఁగనఁబడదు.

గీ. ఈసరోజిని గాన్పింప ♦ నెంతయేని
నరుసమొప్పారు నాప్రభా ♦ కరునికరయఁ
గానినాకెట్లు సంతోష ♦ కరము తాప-
కరము గాకున్నఁజాలు నీ ♦ కంతుశర్మము.

(ప్రకాశముగా) దమనా? నేనుదీయమావికడఁ బరుండినపుడునిన్నుఁ బుష్పములఁ దెమ్మంటిని. తెచ్చితివా?

దమ-- స్వామీ! తెచ్చితిని. ఇవిగో (అని యందించుచు) అయ్యా! వీని తో నిచ్చట నేమిసేయుదురు?

ప్రభా--ఓరీ! ఈకమలాకరమునఁ దానమాడి సూర్యనమస్కారము లొనర్చి యాభగవానునిఁ బూజింపవలెను.

దమ-- నిన్ననునట్టులనే చేసితిరి ఎందులకయ్యా?

ప్రభా--ఓరీ! మాతల్లిదండ్రులకు నేను సూర్యనారాయణ వరప్రసాదమున జన్మించితిని. అందుచేతనే నాకుఁ బ్రభాకరుఁడని నామకరణముచేసిరి. తరువాత నాతండ్రిగారు నన్నుఁ బ్రతిదినమును సూర్యోపాసన సేయుమనియు దానివలన శౌర్యవృద్ధియు మనోరథసిద్ధియుఁ జేకూఱునసియు నాజ్ఞాపించిరి. అందుచే వీలున్నంత వరకీ యుపాసనాకృత్యమును జేయుచుందును.

దమ--దేవా! మీశౌర్యవృద్ధి నేను జూచితిఁగాని మనోరథసిద్ధియెట్లో నా యని యడుగవెఱచుచున్నాను.

ప్రభా--అయినచోనింకేమి? కాఁగలదు.

సరో—(చాటుననుండి) నిశ్చయము.

కమ—(జనాంతికముగా) ఈసారి సూర్యనమస్కారములతోఁ బ్రత్యక్ష ప్రమాణమగుఫలముకలుగును.

దమ—అయ్యా! మీమనోరథమేమి? పిన్నఁజెట్టులనిండను నేమియో వ్రాసితిరే? ఎవరినిగుఱించి?

సరో—దమనుఁడు చక్కనిప్రశ్న వేసినాఁడు.

ప్రభా—సరోజినీమంత్రదేవతనుగూర్చి. ఆమెనుబొందుటయే నామనోరథము.

సరో—(తనలో) డెందమా! శాంతింపుము. నీమనోరథమీడేరఁగలదు?

దమ— ఆమె యెక్కడనున్నది?

ప్రభా—అదియే తెలియకున్నది. అందులకే యీతపము. (అని స్నానమాడి యొంటికాలిపైనూర్యనమస్కారములుచేయుచున్నాఁడు)

సరో—(తనలో) గీ. నన్నుఁదనుఁగోరుదానిఁ బొం ♦ దంగఁబూని
యెండలో నొంటికాలిపై ♦ నిట్లునిలిచి
పద్మబాంధవుఁగూర్చి త ♦ పంబుసలుపు
నోర! నేనెడ! యీతపో ♦ భారమేడ!

గీ. మంత్రదేవతగాఁజేసె ♦ మారుఁడకట
నన్ను సేవకురాలి నా ♦ పన్నహృదయ
మాంత్రికుఁడు రోగికిని మంత్ర ♦ మహిమఁజూపఁ
దృణముఁగొనుగాదె మంత్రసా ♦ ధనముగాఁగ.

ప్రభా—(ఉపాసనముగించి) ఈదినమున నాయందుభగవానుఁడు వికాసముఖుఁడై యున్నాఁడు. నామనోరథమేమగునో? దమనా! ఇఁక నీవు పోవచ్చును. నేనును గొంచెముతాళివచ్చెదను.

దమ—చిత్తము. (అనిపోవుచున్నాఁడు)

[అంత సరోజినీకమలినులెదుటఁబడుచున్నారు].

సరో—(తనలో) ఈమనోహరునితో సంభాషణసుధారసము చవిచూచుటకై చాలకాలమునుండి నామనము మాటిమాటి కూరుచున్నది.

పురుషవేషముతో నుండుటచే సిగ్గుబోc ద్రోచిమాటాడవలెను. (ప్రకాశముగా) మిత్రమా? నీ వెవ్వరవు? నిన్నుc జూడcగా నాకు సంతోషమును దుఃఖమునుగూడcగలుగుచున్నవి.

గీ. ప్రసవసుకుమారమగు శరీ ♦ రమును నిట్టు
లెండలోc గాసిబెట్టcగ ♦ నేలనీకు?
దివ్యతారుణ్యలావణ్య ♦ దేహమేడ?
భానుకరతప్తఘోరత ♦ పంబదేడ?

ప్రభా— (చూచితనలో) ఈసుందరపురుషుcడెవ్వcడో యీ మహారణ్యమందొక స్త్రీరత్నముతో నాకుc గనువిందుసేయుచున్నాcడు. ఆహా! ఏమి యీతనిసౌకుమార్యము. ఈతcడు నాకుమిత్రుcడు గానోవు. (ప్రకాశముగా) నానియమమట్టిది. నానివాసము రాధికాపురము. కారణాంతరమున నీయరణ్యభాగమునకు వచ్చితిని. అయ్యా! మీరిరువు రెవరు?

నరో— మేమీయరణ్యమందునివసించువారమే. (కమలినినిcజూపి) ఆమె నాసహోదరి. ఇక్కడ గొఱ్ఱెలతో మేకలతోc గాలక్షేపము సేయుచున్నారము. అవునుగాని మీనియమమేవిషయమై?

ప్రభా— మిత్రుcడవై ననీతో దాcచనేటికి?

క. స్మరమోహబంధనంబుల
నిరతము నేcగట్టువడుచు ♦ నీరసపడితిన్
మరుబారిc గొఱ్ఱెనైతిని
దరమే నాకింక వానిc ♦ దప్పించుకొనన్.

నరో— అక్కటా! నిన్నుcజూచినాకు జాలిపుడముచున్నది. గొఱ్ఱెలను నాదరించుపని మాకు బాగుగcదెలియునుగాని నీవే స్త్రీమోహమునc జిక్కుపడితివి?

ప్రభా— మిత్రమా! నీప్రశ్నలు నాయాయువుcబట్లు అంపములవలెc గోయుచున్నవి. అయిన నడిగినదాని కుత్తరము చెప్పవలెనుగదా.

గీ. మాపురంబేలియుండెడి సన్మాన్యవరుఁడు
కీర్తివర్మనృపుండు తత్కీర్తికళయ
నంగఁజెలఁగు సరోజినీ నామధేయ
సుగుణగణగేయ, యామెకై చొక్కినాఁడ.

సరో—అట్టులనా? గొప్పకోరిక యేనీకుఁగలిగినది. ఆమెనిన్ను వలచెనా?

ప్రభా—మిత్రమా! ఎంతమాటాడితివి!

చ. సరసఫలంబొసంగునె విచారమెగానిప్రయత్నముల్ పర
స్పరమనురాగహీనమగు పట్టునఁజంద్రునియాస పద్మినీ
తరుణిపయిన్ రహించునె వెతల్ బెఱయించుటెకాక; నామనో
హరయును నన్నుఁగోరి యుపహారము హారముబంపె దీనినిన్.

(అని కంఠహారముఁ జూపుచున్నాఁడు)

సరో—ఏదీ యిటుచూపుము (అని స్పృశించి తనలో)

క. హారమ! నేటికినీయా
కారముగాంచితిని మరలఁ గనుపండువుగాఁ
జేరితివినన్ను వనమున
సారథ్యమునడపిమోహ సంబంధమునన్.

(ప్రకాశముగా) అట్టులైన నిశ్చయమే. మఱియు నీవువరించిన సరోజిని యంతసౌందర్యవతియా? యప్సరసయా?

ప్రభా—మిత్రుఁడా! నాకన్నులకామె యప్సరసలను మించియుండెను. ఆమెను ధాత ప్రత్యేకముగా సృష్టించినట్లు తోఁచుచున్నది. ఏమందు వేని,

చ. చిలుకయుదాడిమీఫలము సింహముసాగెముఁజంద్రుఁడున్ దమం
బ్రబిలియునుఁ జంపకంబుబింబ మూరఁగ సఖ్యతనుంచఁగోరి యా
చెలువకుఁబల్కుపల్కుదురు చిన్నికటిస్థలి యూరుసీమలున్
లలితముఖంబువేనలి విలాసపుదృక్కులు నాపత్త్రాఁగనా
నల్లువయొనర్చిచాల స్తుమనఃప్రియవృత్తిఘటించెనేర్పునన్.

సరో.-- (తన్నుఁజూచుకొనుచు) ఆమె యంత చక్కనిదా?

ప్రభా.--ఏల కాదు.

గీ. చాన శృంగారరసమను ♦ సరసులోన
మొలిచి వికసించుతామర ♦ పువ్వుగాన
నామెకు సరోజినీసార్థ ♦ నామకరణ
మనుఘటించిరి జనకులు ♦ జననమందె.

సరో.-- మిత్రమా! నీవెఱ్ఱిగాని యామె నిజముగా శృంగారరసకమలా కరమందలి సరోజమగునా?

ప్రభా.--నెయ్యమా! అట్టులనకుము. ఆమెకటాక్షబాణములిప్పటికి నాపైఁ బ్రసరింపుచున్నవి. హా సరోజినీ!

గీ. రాజసభలోన నేను దు ♦ ర్వారశౌర్య
బాహుబలమున మల్లునిఁ ♦ బట్టిచంపు
చున్న వేళనునుత్సాహ ♦ మొసగఁబఱపి
నట్టి నీచూడ్కులను మఱ్వ ♦ నగునెనాకు?

సరో.-- నీవు మల్లునిఁజంపితివా? ఆమె నిన్నుపుడుచూచెనా? అదినీకుత్సాహమయ్యెనా? ఆమెచూడకున్న నీవు చంపవుకాఁబోలు.

ప్రభా.--ఆహా మిత్రమా? ఏమినీప్రశ్నలు? నీవు వనవాసుఁడనని చెప్పెదవే? నీమాటలువిన నతిరసవంతములై నాగరికులమాటలఁగూడ మించుచున్నవే.

సరో.-- (తనలో) ఈతఁడు గట్టివాఁడు (ప్రకాశముగా) దానికిఁగారణము కలదు. నాపినతండ్రియొకఁడిక్కడనుండిపోయి చాలకాలము పట్టణమందుండి నాగరికతాగుణంబులలవడఁదిరిగి యిచ్చటకువచ్చి నపిమ్మట నాకీమాటలచదువు నేర్పినాఁడు.

ప్రభా.--అట్టులనా? హా సరోజినీ? నీవు నాకెన్నటికిని మఱపురావుగదా?

చ. కురగవిలోలనేత్రములు ♦ కోమలనవ్యమృణాళబాహువుల్
నురుచిరచంద్రవక్త్రమును ♦ సొంపలరారెడుకుందదంతముల్

సరసిజహ స్తముల్ దనరఁ ♦ జక్క నిమారుని మెచ్చువిట్టరయి
తిరిగెడు నాసరోజిని ను ♦ దీర్ణ దయానిధి నెట్లు మర్చెదన్.

సరో--(తనలో) ఈతఁడు నన్నెంతచక్కఁగా వర్ణించుచున్నాఁడు. (ప్రకాశముగా) అప్పుడుగాని యీ కమలాకరముదగ్గఱ నున్న కదళీవృక్షముపై సరోజినిఁగూర్చి పద్యము వ్రాసినదినీవేనా?

ప్రభా--మిత్రమా!

గీ. రంభతరువునఁబద్యంబు ♦ వ్రాసినట్టి
మందభాగ్యుఁడ నేనె య ♦ మంద మోహ
శరవశత చేతనట్టులు ♦ వ్రాసినాఁడ
నా సరోజిని మీఁదఁ బే ♦ రాసచేత.

సరో--ఒకవేళ నీసరోజిని చూచియుండినను సంతోషింపఁజేయఁగల పద్యమే.

ప్రభా--సంతోషమో! దుఃఖమో! ఏదైననేమి?

కమ--మిత్రమా! రసాలవృక్షముమీఁదను బొన్న చెట్టుమీఁదను వ్రాసినది యెవరు?

ప్రభా--వానినిరచించి వ్రాసిన దురదృష్టవంతుఁడనుగూడ నేనే. మీరు చూడలేదేమో? వానిసమీపముననే చంపకచందనవృక్షముల మీఁదను బద్యములు లిఖించియుంటిని. అవియన్నియు మీ రొంట్లుచూచి యానందించుటకేగాని నాసరోజిని యిఁటకువచ్చి చదువుకొనుటకు వ్రాయఁబడినవి కావు.

సరో--ఒకవేళ సరోజిని యిఁటకువచ్చియుండిన,

ప్రభా--అంతభాగ్యమా! నావంటివానికేనా?

సరో--నీతోఁటలందఱకు వేమి?

క. శూరుఁడవు కవివి రుచిరా
కారుఁడవు కులీనుఁడవు వి ♦ కాసవిలాసో

దారుండవు ధీరుండవు
నేరీనీపాటివార ◆ లింతివరింపన్.

ప్రభా——అవునుగాంబోలు. నాకుం దెలియదు.

సరో——ఆమె నీవు నిరసించితివని యనుకొన్న దేమో?

ప్రభా——మిత్రమా! లేదు. నేనా నిరసించువాండను.

సరో——నీవు నిరసింపలేదని నా చేతిలోం జేయి వేయుము.

ప్రభా——ఒకసారి కాదు. లక్షసార్లు వేసెదను.

సరో——నీమోహముజూడ నమితముగానున్నది. నీకు మతిభ్రమకలుగు నేమోయని నాకు భయము వేయుచున్నది. కాన నేనొక్క యుపాయమును జెప్పెదను విందువా?

ప్రభా——మిత్రమా! విన కేమి?

సరో——నీకుం బ్రపంచమంతయు సరోజినీమయముగానున్నదిగనుక నన్ను సరోజినిగాభావించి యామె పేరుననే పిలుచుచుండుము. నీమోహము క్రమక్రమముగా డింపెదను.

ప్రభా——నేను నిన్నుం బిల్చుటకు నాకభ్యంతరము లేదుగాని నామోహము డింపుట నీతరముగాదు.

సరో——నీవిట్లు చేయుము. నీమోహముతగ్గును.

గీ. అహరహము నాదు బిడగృ ◆ హంబునకును
రావలయునీవు నీవుండు ◆ తావుగూడ
నాకుంజూపింపవలయును ◆ నను సరోజి
నీ యనుచుంబిల్వవలయు మ ◆ న్నించి ప్రేమ.

ప్రభా——మిత్రమా! అట్లనే. మీయిల్లుచూపింపుము. దారిలో నా నివాసమును నీకునుజూపెదను.

సరో——నీ పేరెవరంటివి. మరచిపోయితిని.

ప్రభా——ప్రభాకరుండు.

సరో—సోదరీ! రమ్ము. ప్రభాకరా! రమ్ము.

కమ—గీ. కామభగవానుఁడా! నీకుఁ గనులవిందు
గల్గెనే నేటికిని ప్రభాకరసరోజి
నులు వనంబున మోహానంకలనవృత్తి
కలిసి పోవంగఁజూచు భాగ్యంబువలన॥

(అని ముగ్గురు నిష్క్రమించుచున్నారు)

రంగము 4- ఇంకొకయరణ్యభాగము-

[ఆనందుఁడు సానందయుఁ బ్రవేశించుచున్నారు]

ఆనం—సానందా! నన్నె న్నాళ్ళిట్లుపీడించెదవు? నేను జక్కనివాఁడను గానా? నీకంటికి బాగుండనియెడల బాగుండలేదని చెప్పుముగాని నిష్కారణముగా నన్ను నిరసింపకుము. నీకుజాలిలేదే?

గీ॥ వధ్యశిలమీఁద వధ్యుఁడౌ వానిఁగూడ
శాంతతమియింపఁ బ్రార్థించి యవలఁజంపు
నంతకంటెను నేనేమి యఘముఁజేసి
నాఁడ నాపయి విషవీక్షణంబదేడ॥

సానం.ఉ. చూపులలోవిషంబుఁగల జోటినినన్వరియింపనేల? నా
చూపులు మృత్యుగర్భములె సుందరుఁడా? యెటకేనిబోయినీ
తాపమడంచుసుందరిని దక్షణమే వెదుకక సుఖంబుగుఁ
గోపముదెచ్చినాఁడవిటు కూడనిమాటలనాడి తీవ్రతః॥

ఏదీ నావిషవీక్షణమువలన నీకుఁగలిగినగాయము.

గీ. చాలుఁజాలురా! నీస్నేహసరణిచాలు
వలదువలదన్న నాదు పల్కులనువినవు
యంతకునుదగుబొంత యే దైనదొరకు
విడిచినన్నిఁట సుందరి వెదుకఁబొమ్ము.

ఆనం—మన్మథబాణములగు నీకటాక్షములు నాకుఁజేయుబాధ నీకెట్లు తెలియును? ఇన్నాళ్ళాశ్రయించుకొన్న నన్నుఁ బొమ్మనెదవా? నీకుజాలి లేదా?

సానం—(నవ్వుచు) నీపైనాకు జాలిగలదు.

ఆనం—(దైన్యముతో) అట్లులైన నన్నుఁ బ్రేమించెదవా?

సానం—అట్లులనే ప్రేమించెదనుగాని నిన్ను మోహింపను.

ఆనం—అయ్యో! దైవమా? చిన్ననాటనుండియు నీమీదనే పంచప్రాణములునిలిపి నిన్నే యాధారముగాఁజూచుకొనుచుంటిని. అట్టి నన్నుఁద్రోసిరాజందువా?

సానం—ఓయీ! మొదట నీవన నాకుఁజాల నసహ్యముగా నుండెను. ఈమధ్యనుగొంచెము నీవు సరసముగామాటలాడ నేర్చుకొంటివి గనుక నీమీద నాకిప్పుడు ప్రేమకలుగుచున్నది. మోహముగలుగుటకింకను నెంతకాలముపట్టునో? చివరకుఁగలుగునో లేదో?

ఆనం—శివశివా? ఎంతపాపము ఇదివరకే యీ విరహసముద్రమీద లేక కొట్టుకొనుచుంటిని.

గీ. కలికి! నీకోపమే తరం ♦ గంబు; నిరస
నంబె మకరంబు నవ్వెర ♦ త్నంబుగాఁగ
నెంచి విరహాబ్ధిమున్గుచు ♦ నీదులాడు
చుంటి నీకూర్మి తెప్పన ♦ న్నొందనిమ్ము.

సానం—కొంచెముతాళుము. అవునుగాని మనగోపాలునిస్వాస్థ్యమున్నంతయుఁగొన్న పిన్నవానినిఁజూచితివా?

ఆనం—(తనలో) పులిమీదఁబుట్టవలె నాకితఁడొకఁడు తటస్థించినాఁడే? అయ్యో! నాకు సౌఖ్యదినములు గడుదూరమగుచున్నవే. (ప్రకాశముగా) చూచితిని. నాకంటె నీకంటికాతఁడెక్కువబాగుగానున్నాఁడా?

సానం—(నవ్వుచు) నీకాసంగతియిప్పుడేల? నేనతనినిఁజూచి మోహించితిననుకొంటివా యేమి? ఆతఁడు దర్శనీయుఁడుగానున్నాఁడని చె

ప్పొచున్నాను. మఱేమియువిశేషము లేదు. ఇఁకఁబోవుదమురమ్ము.

(అని యానందునితో నిష్క్రమించుచున్నది)

ఇది శ్రీమద్రమారమణీరమణచరణారవిందనిరంతరానూనధ్యాన
పారీణ బంధు రాంధ్రకవితాధురీణ పరస్పరానురాగసూర
మాంబా వేంకటామాత్యపూర్వతపఃఫలరూపశౌనక
సగోత్రప్రదీప తురగాన్వయాంభోధిసుధానిధాన
వేంకటాచలాభిధానప్రణీతంబగు సరో
జినీనాటకంబునందుఁ
దృతీయాంకము.

శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

సరోజినీనాటకము

చతుర్థాంకము.

రంగము 1. అరణ్యభాగము.

(సరోజిని కమలిని సూక్ష్మబుద్ధియుఁ బ్రవేశించుచున్నారు).

సూక్ష్మ-రాజీవా? నీసద్గుణములును స్నేహపాత్రతయుఁ బ్రభాకరునివలన విని నీతోఁబరిచయము కలుగఁజేసికొనవలెనని వచ్చితిని. నేనీ యరణ్యమందునున్న కీర్తివర్మమహారాజుగారి స్నేహితుఁడను.

సరో-(తనలో) ఆహా! మాజనకుని పవిత్రనామమునువినియు క్షేమము నుదెలిసికొనియు నేనీపూరుషవేషమును ధరించుటచే నాతని యండనివసించుటకు మొగముచెల్లకున్నది. ఆతనిసందర్శనాభిలాషమున మనసాతనిఁజేరఁద్వరపడుచున్నది. అయిన నిప్పుడు సమయముకాదు.

గీ. తండ్రికెడబాపె నన్నిన ♦ తండ్రిమొదట
పిదపనెడబాపె నన్నునీ ♦ వేషమిటుల
నకట! యింకెన్ని విఘ్నంబు ♦ లబ్బునో యిటు
లనతిదూరంబునందున్న ♦ జనకుఁజూడ.

(ప్రకాశముగా) ఓయయ్యా! మీరాకనాకుబహుసంతోషదము.

గీ. నీగుణగణంబు నేనును ♦ నెమ్మివింటి
నిన్నుఁ గాంచెడు వేడ్క నా ♦ కున్న దిమదిఁ
గాలమహిమను లభ్యంబు ♦ గాక యుండె
నధిపు, మిమ్ముఁ గాంచు భా ♦ గ్యంబు నాకు.

అయ్యా! సర్వము మిథ్యయను వేదాంతమును మీరు బోధింతురఁట నిజమేనా?

సూక్ష్మ-నిజమే. నేను బోధించు మతమదియే. అదియే యద్వైతసిద్ధాంతము.

సరో-అవును గాని యీదినములలో నంతయెక్కుడు వేదాంతమును గూడదు. అంతగా సాంసారికతుచ్ఛసుఖములపై నాశయును మంచిది కాదు.

గీ. సర్వమును మిథ్య యంచును ♦ జాటియతివి
రాగులై యుండుటయు నను ♦ రాగ మొకటె
బ్రహ్మమని యెంచుటయుఁ గూడఁ ♦ బాడిగాదు
మిశ్రమమతంబె నాకు స ♦ మిద్ధమరయ.

సూక్ష్మ-ఏమీ? ప్రపంచకము శూన్యమని తలంచి మౌనవ్రతముఁ దాల్చి యుండుట శ్రేయము కాదా?

సరో-అట్టులయినచో దీపస్తంభముగా నుండుట మంచిది.

సూక్ష్మ-నాకదియే యుత్తమమని తోఁచును.

గీ. శాస్త్రవాదిశబ్ద ♦ సౌష్ఠవతర్కంబు
గాయకుని మనోవి ♦ కారగరిమ
శూరవరుని రాశ ♦ సుందరీమోహంబు
న్యాయవాది యుక్తి ♦ నాకు లేవు.

సరో-అట్లయినచో నీకున్న దేమిటి?

సూక్ష్మ- గీ. దేశసంచారమును జేసి ♦ దివ్యతలము
లన్నియును జూడ నబ్బిన ♦ యనుభవంబె

నాకుఁగలదెల్ల; దానినే ♦ యేకతంబ
నేనుగూర్చుండిదినము ధ్యా ♦ నింతునయ్య.

సరో-దానివలన సుఖమా! దుఃఖమా!

సూక్ష్మ-రెండునుగాదు. ఒకవిధమయిన మనోవ్యాకులత.

సరో- మీకున్న ధనమెల్లవెచ్చపెట్టి దేశయాత్రాకష్టములనుభవించి కడకుసంపాదించుకొన్నది మనోవ్యాకులత యేనా!

సూక్ష్మ-మీకన్న నాకెక్కుడు లోకానుభవములేదా?

సరో-ఆయనుభవముండుటవలన వ్యాకులత యేగదాఫలము.

గీ. స్వానుభవబోధచేతనా ♦ స్వాంతమెల్ల
వ్యాకులముచేసిపీడించు ♦ వానికన్న
మూర్ఖుఁడైననుసంతోష ♦ మునుఘటించు
వాఁడెనాప్రాణమిత్రుండు ♦ వలతువాని.

[అంతఁబ్రభాకరుఁడు ప్రవేశించుచున్నాఁడు].

ప్రభా-ప్రేయసీ! సరోజినీ! నీకుసుఖమా!

సరో-సూక్ష్మబుద్ధీ! కావున నీపద్ధతిమార్చి మాబోంట్లసహవాసమున సుఖింపుము. నీకుశుభమగుఁగాకపొమ్ము.

సూక్ష్మ-దయయుంచుము. పోయివచ్చెదను (అనిపోవుచున్నాఁడు).

సరో-ప్రభాకరా! రాకాచంద్రునిరాకవలన కుముద్వతికిబలె నీరాకవలన సరోజినికేల సుఖమబ్బదు. అవునుగాని యేమియిట్లు చేసినాఁడవు?

గీ. ఇదిగోవచ్చెదనంచుమో ♦ హించిపోయి
మోసపుచ్చితివెచటకుఁ ♦ బోయినాఁడ
వకట! కాముకధర్మంబె ♦ యట్లొనర్ప?
లేదెమోహంబునాపయి ♦ లేదెకూర్మి.

ప్రభా-సరోజినీ! ఒకగడియయాలస్యమయినది. దానికింతచదివెదవా?

కం. కమలినిపై సూర్యునకును
కుముదినిపైఁ జంద్రునకును ♦ గోమలి! సమ్మో
హము లేనియెడల నామో
హముసీపయిశూన్యమగును ♦ నంబుజ నేత్రా!

సరో-అట్టులయిన నాసూర్యచంద్రములు దమప్రాణేశ్వరులఁగలియుటలో నిముషములో శతాంశమయిన నాలస్యము చేయుదురా!

ప్రభా-చేయకపోవచ్చును. అదియేగదా దైవములకును మనకునుగల భేదము.

సరో-నీవు నీసరోజినితో నెప్పుడైన మాటాడియుంటివా?

ప్రభా-అయ్యో! నాయదృష్టమా? ఒకముహూర్తకాలమామెను రణరంగమునఁగాంచి నేత్రానందముగావించుకొంటిని. అప్పుడేయామె నాకీహారమును దయచేసెను. అంతటిదియే నాపరిచయము.

సరో-అప్పుడు సరోజిని యెట్టిశృంగారమును దాల్చియుండెను.

ప్రభా-వర్ణించెదవినుము.

సీ. అట్టెవిచ్చెడునబ్జ ♦ మట్టులనరసగం
బైననేత్రము తెర ♦ యవలనుంచి
మల్లెమొగ్గలదండ ♦ మాడ్కినోష్ఠద్వయ
మధ్యదంతావళి ♦ మసలుచుండఁ
బండుతమలపాకు ♦ పగిదినున్న మొగంబు
పైనినీలపుఁజుక్క ♦ పరిఢవిల్ల
నంజనరేఖను ♦ నవఘళించెడుభ్రూయు
గముమధ్యఁగుంకుమ ♦ కాంతిదనర

గీ. సంస్కరించిన వేనలి ♦ జారుముడియు
నిగనిగలఁదేరుజాళువా ♦ నీటుచీరఁ
దాల్చి మెఱుపట్లు మేడపైఁ ♦ దళ్కుమనుచుఁ
దొంగిచూచుచునవ్వేళ ♦ భాంగియపుడు.

సరో-(నవ్వుకొనితనలో) అప్పుడు నేనున్న తీరచ్చుగ్రుద్దినట్లు వర్ణించి

నాఁడే! [ప్రకాశముగా] ఆమెప్రతిబింబమునప్పుడు తీసుకొంటి వా యేమి?

ప్రభా-నామనస్సు నేత్రసహాయమునఁదీసుకొన్నది.

సరో-నిన్ను వదలిపోవునపుడామె యాకృతియెట్లున్నది?

ప్రభా-దుఃఖదేవతవలెనున్నది. ఆమెయప్పుడనునయించిన యంగవైఖరిని స్వభావోక్తిగావర్ణించిన నాకును దుఃఖముకలుగును. కావున నలంకారపరిభాషలో వర్ణించెదను.

మ. కదళీస్తంభమునందునాళవిలస ♦ త్కంజాతమొండొప్పెఁ, బై
నుదయించెన్విధుఁ; డందునన్ బొడమెనీలోదప్రభావీచిహా
ర్షదకాళింది; స్రవించెనంజనపృథా ♦ రావ జ్జితేహేమాద్రిపైఁ
జెదరన్ జిందరవందరై పిదపనన్ ♦ జింతాబ్ధిలోఁద్రోయుచున్.

సరో-[నవ్వుచు] మిత్రమా! ఎంతబాగుగవర్ణించితివి? ఆమెపోయిన త రువాత నీవేమనుకొంటివి?

ప్రభా-దురదృష్టమనుకొంటిని. పిదపనామెనెప్పుడు చూతునోయని యు వ్విళులూరుచుంటిని. ఆమెను దలంచుకొనుచుంటిని.

సరో- ఎట్లు?

ప్రభా-మిత్రమా? మాటమాటకుఁ బ్రశ్నవేసి పీడించెదవా? వినుము.

ఉ. ఎప్పుడునిన్నుఁజూతుఁదర ♦ ళేక్షణ!?నిండుగఁగౌగిలింతుని
న్నెప్పుడు? నీవిడెంబుఁగొని ♦ యేమనసారరుచింపఁజూచుటెం
కెప్పుడు? మోహలీలలన ♦ హీనసుఖాంబుధిఁదేలుటెప్పుడో
యొప్పులకుప్ప! యంచువగ ♦ నుల్లమునందలపోసితిన్ జెలీ

సరో-(తనలో) ఈతనికినాపై నెంతమోహముగలదు. (ప్రకాశముగా) మిత్రమా? ఆమెలభించుట యెప్పుడెప్పుడని యువ్విళ్ళూరుచుంటి వి. ఒకవేళనీనాటి వెన్నెలరాత్రియామెయిక్కడఁదటస్థించినచో నీకోరికలెట్లుపారును.

ప్రభా—అయ్యో! నాకంతయదృష్టమా? అట్లుగలిగినచో,

సీ. ధరణీజములనీడ ♦ దాగియొండొరులకై
వేడ్క మైవెదకెడు ♦ విధముసొంపు
పూర్ణచంద్రోదయ ♦ స్ఫురితదేశంబుల
నలలితోత్సాహహా ♦ సముల పెంపు
నానాముఖవిరచ ♦ నాకౌశలముఁజూపు
విడియంపుమడుపుల ♦ వేయుతీరు
మన్మథోద్దీపిత ♦ మంత్రయుక్తములైన
పద్దెముల్ పాటలఁ ♦ బాడుసొరు

గీ. గలుగశృంగారరసభావ ♦ కలితమగుచుఁ
గ్రమపంచేంద్రియోత్కరా ♦ కర్షణమగుచుఁ
గ్రాలువెన్నెలరాత్రినే ♦ గడుపఁజూతు
నాసరోజినితోడఁ బే ♦ రాసతోడ.

సరో——నేను సరోజినినిగానా? నన్నట్లేల సేయవు?

ప్రభా——కావని నేనంటినా? అట్లేచేయుదును.

సరో——సరేగాని పిదపనామెను నీవుమరల నేలకలిసికొనలేదు.

ప్రభా——అయ్యో? గ్రహచారమా? మల్లయుద్ధమున జయించితినను నసూయచే నాయన్న కలహంసుఁడు నన్నుఁజంపింపఁ బ్రయత్నింపగాఁ గృతజ్ఞసేవకుండగు సారంగునివలనఁ దెలిసికొని యాతనితో నేనీయరణ్యములఁబట్టితిని. ఆమెయుచ్చటఁ జెఱలో నుండనోపు. ఇట్టులన్యోన్యమువియోగాబ్ధిలోఁబడియుంటిమి.

సరో——(తనలో) కలహంసుఁడు నాపాలిటిప్రాణబంధువుఁడే. అతఁడట్లు చేయకున్నచో నీతఁడెట్లు నాకంటఁబడఁగలఁడు (ప్రకాశముగా) ధనవర్మయుఁ గలహంసుఁడును బరమదుర్మార్గులనుమా? ఎంత ద్రోహకర్మమొనర్చిరి? తరువాత

ప్రభా——తరువాతనీయరణ్యమునఁ గీర్తివర్మమహారాజుగారి ప్రాపుగని యాసరోజినిపైఁ బద్యములువ్రాసికొనుచుఁజివరకు నీస్నేహము సంపాదించితిని.

సరో—నాస్నేహము నీకిష్టమేనా?

ప్ర —ఇష్టమే. సందేహమేమి?

సరో—అయినచో మనమిర్వురమిచట గాంధర్వవిధిగాఁ బెండ్లిచేసుకొందమా?

ప్రభా—సంతోషము.

సరో—పుష్కరిణీ! వింటివా? ఆయన ప్రభాకరుఁడఁట. నేనుసరోజినినఁట మావివాహమునకు నీవేసాక్ష్యము.

కమ—రాజీవా? పురుషులలోఁ బురుషులకు వివాహములు నేనెప్పుడు చూడలేదు. అయినను మీరిష్టపడిరిగనుక నాకుసంతోషమే.

సరో—మనమిద్దఱము మనయుంగరముల మార్చుకొందము.

ప్రభా—మంచిది. (అనియట్లుచేయుచున్నాఁడు).

సరో—జీవితకాలమంతయు నన్నునీవు విడువవుగదా.

ప్రభా—సరోజినిని విడుచుటయేనా?

సరో—సరోజినినే! మంచిది.

ప్రభా—సరోజినీ! నేనువచ్చిచాలసేపైనది. కీర్తివర్మప్రభువు నాకైయెదురుచూచుచుండును. పోయివచ్చెదను.

సరో-ఎంతకాలములో?

ప్రభా-జాములోపల.

సరో-తప్పకరావలెనుసుమా! వెనుకఁజేసినట్లుచేయకుమా?

ప్రభా-మంచిది. (అనిపోవుచున్నాఁడు).

కమ—సోదరీ! ఎంతగట్టిదానవే! ప్రభాకరునిచే సాక్ష్యముపుచ్చుకొనినట్టులన్నియును బలికించితివే.

సరో—ఆతఁడంతయు సత్యముసేపలికినాఁడు. ఆతనికి నిజముగాఁ బ్రేమయున్నదోలేదో కనుగొనుటకైయట్లుచేసితిని. (తనలో) ఓ యుత్తమధన్వీ! నీకుమ్రొక్కి-సందులకుఁ గొంతయుపకారముఁజేసితివి. నీపరాక్రమమపూర్వమయినదిగాన నన్నుఁబూర్ణమనోరథనుగానిమ్ము.

గీ. ఎల్లవిలుకాండ్రలోనస ♦ మిద్ధకీర్తి
యొసఁగునీకొక్కనికెయది ♦ యెట్టులనిన
నొకటిరెండుగఁజేతురా ♦ యోధవరులు
రెండునొకటిగఁ జేయుధ ♦ ర్మండవీవు.

(ప్రకాశముగా) కమలినీ! ప్రభాకగునిరాకకై యెదురుచూచుచు మనగృహంబుననుండుదమురమ్ము. (అని కమలినితోఁ నిష్క్రమించుచున్నది).

రంగము 2. ఇంకొకయరణ్యభాగము.

(కీర్తివర్మయు సూక్ష్మబుద్ధియుఁ బ్రవేశించుచున్నారు).

కీర్తి.—మిత్రమా! ధృతకీర్తిపుత్రుఁడగు ప్రభాకరుఁడీయరణ్యమునకు వచ్చినప్పటినుండియు నాకుసంతోషముగానున్నది.

చ. చక్కనివాఁడురూపగుణ ♦ సంపదలంగడుఁజొక్కువాఁడు పే
రెక్కినవాఁడుశౌర్యమున ♦ నిద్ధకుమారునిఁబోలువాఁడు నా
యక్కఱకందువాఁడుదర ♦ హాసముఖాబ్జముగల్గువాఁడు స
మ్యక్కరుణాంతరంగుఁడన ♦ మానకళానిపుణుండుచూడఁగన్.

సూక్ష్మ-స్వామీ! నిజమే. ఆతఁడట్టివాఁడే.

కీర్తి-కాని యాతనికేదియోమనఃక్లేశము సంభవించినట్లాతని మొగము చెప్పకయ చెప్పుచున్నది.

సూక్ష్మ-ఎందులకో యామనఃక్లేశము?

కీర్తి-ఆతఁడు నిద్దురలోఁగూడ "సరోజినీ? సరోజినీ?" యనిపలువరించుచున్నాఁడు. నాతోవిస్పష్టముగాఁ జెప్పలేదుగాని నాకుమాత్రేన్ సరోజినిని మోహించినట్లు కనఁబడుచున్నది. ఆతనిజామాతగాఁ బడయుటకు నాకుఁబరమసంతోషమే. అయినను నాకుమారికామణిని జేతులారఁ బ్రభాకరునికి సమర్పించుభాగ్యము నాకుఁగలుగునా? హా సరోజినీ?

చ. వను వెలిజేసి దేశమువ ♦ నంబులపాలొనరించి యాపయిన్
నినుఁజెఱఁబెట్టఁజేసెనతి ♦ నిర్దయుఁడైవిధి? యేమిసేయుదున్
దినమును నేత్రపర్వముగ ♦ నిన్నునుభాగ్యము నాకు లేమి నే
వనటనుగుందుచుంటిగ్రహా ♦ పాటిటులుండెఁ గుమారికామణీ?.

సూక్ష్మ-దేవా! శాంతింపుఁడు. కాలచక్రముతిరుగదా ? సుదినములు
రావా ?

కీర్తి—రావచ్చును. హాసరోజినీ! నీవెంతకష్టపడుచుంటివో?

చ. వరనృపపుత్రిగాజనన ♦ భాగ్యమునొందితివమ్మ! యాపయిన్
సురుచిరసౌఖ్యసంపదలఁ ♦ జొక్కితి; ప్రాగ్భవమందు నెట్టిదా
దురితముఁజేసినావొ పిత ♦ తోడవియోగమునొందఁగాఁబయిన్
బరమకిరాతుబారిఁబడఁ ♦ బల్లవపాణిరో! నాసరోజినీ?

సూక్ష్మ-దేవా! మీరట్టుదుఃఖింపఁగూడదు.

కీర్తి—నిజమే. ఎఱిఁగియుండియు దుఃఖమడఁచుకొనలేకయున్నాను.
సరోజినీ? నీవెప్పుడైన నాకంటఁబడుయోగముండిన నదిప్రభాక
రునివలననేసుమా?

సూక్ష్మ—స్వామీ? నిజము. ఆతనితో నీసంగతిముచ్చటింపవచ్చును.

కీర్తి-చూతము.

చ. సరసతరాంగి, భృంగకచ ♦ సర్వజనాదరణీయ, సద్గుణన్
శరదమలాబ్జవక్త్రి, నవ ♦ చారుకురంగవిలోలలోచనన్
దరుణశశాంకఫాల సత ♦ తప్రియమైనసరోజినిన్ప్రభా
కరునకొసంగి పెండిలిసు ♦ ఖంబుగఁజేసెదుభాగ్యమబ్బునే?

సూక్ష్మ- దేవా! ఆతఁడిక్కడకువచ్చుటయు మీకట్టియుద్దేశము కలుగు
టయుఁజూడ మీమనోరథసిద్ధియగునని తోఁచెడును.

కీర్తి—దైవమురక్షించుఁగాక. పోవుదమురమ్ము.

(అనిసూక్ష్మబుద్ధితో నిష్క్రమించుచున్నాఁడు).

రంగము 3- వేటకొండయరణ్యభాగము.

(సరోజినీకమలినులు ప్రవేశించుచున్నారు).

సరో-కమలినీ! ప్రభాకరుఁడు మనలవీడి జాముకాలేదా? ఇంకనురాలేదే?

గీ. గడియయుగమయ్యె నాప్రభా ♦ కరుఁడురామి
మనసుపగఁగూరిత ప్రెమ్మె ♦ కనలుచుండె
నేనరోజినిగానంచు ♦ నాసవీడి
యున్నవాఁడేమొ యతఁడురా ♦ కుండమాని.

కమ—సోదరీ! జామయినదికాని,

గీ. విల్లునమ్ములఁజేఁబూని ♦ వేఁటకొరకు
వెడలిబడలుచు నిడుములఁ ♦ గుడిచినిదురఁ
బడియెనోయేమొ చింతింప ♦ వలవదమ్మ
యతఁడురావచ్చునింతలో ♦ వెతయదేల?

సరో-ఇఁకఁగొంచెముసేవు నీచెప్పినట్లవేచియుందును.

క. విరహులకాలంబులు బహు
విరసములైయుండుఁగాదె ♦ ప్రియుఁడుండినచోఁ
జరచరబాలునుగడియలు
భరమగువత్సరములట్లు ♦ పతిలేనియెడన్.

అన్నా! నాప్రేలియుంగరముపాటిభాగ్యము నాకులేకపోయె. అది యిప్పటికి సుఖమేయనుభవించుచున్నది.

చ. సరసమనోహరాంగుఁడని ♦ సద్గుణభాసితుఁడంచు నెంచినే
ర్పరులగతిన్ దటాలుఁనఁగ ♦ రగ్రహణంబొనరించినారమి
ద్వరమును నుంగరంబ! యతి ♦ పుణ్యమవీవగుటన్ సుఖంబునన్
వరలెదు; నేనభాగ్యనయి ♦ బాధనలంగెదదూలుచున్విధిన్.

నాకందిన యాతనిప్రేలియుంగరము నావలెనే వియోగదుఃఖమును బొందుచున్నది.

గీ. అంగుళీయమ! నను జేరి ♦ నంతనుండి
దుఃఖమునుబొందుచుంటినా ♦ తోటిపాటె
యవునునిర్భాగ్యతోడి స్నే ♦ హంబుకలిమి
సుఖముగలిగించు నేయెట్టి ♦ నుజనునకును.

నా ప్రభాకరుఁడింకనురా లేదే?

గీ. అదిగొ చంద్రోదయంబంచు ♦ నలరిజనులు
నేత్రకుముదాళివికసింప ♦ నింగిఁజూడ
శరదసంఘమ్ముఁడై కను ♦ మొఱ గినట్లు
మొగముఁజూపించిచనియెనా ♦ సొగసుకాఁడు.

ఓప్రభాకరా!

ఉ. సూరిజనంబుఁబొత్తముల ♦ సుందరులౌ గుసుమాంగులంచునిం
పారఁగఁబల్కుటల్విని య ♦ పారమనోవ్యథఁదావిలేనిమం
దారమునాకుఁబోలికకుఁ ♦ దట్టఁగఁజింతిలుదానఁగానసీ
చారుకృపా ప్రసారముభృ ♦ శంబుగఁగల్గగులాబిగానొకో?

కమ—సోదరీ? ఎంతవిచారించుచుంటివే? ఎవరోయిటులవచ్చుచున్నాఁడు
చూడవే.

సరో—అక్కా? కమలినీ? ఏఁడే.

కమ—అదుగో. (అంతఁగలహంసుఁడు ప్రవేశించుచున్నాఁడు).

సరో—(కలహంసునిఁజూచి అకటా? మందభాగ్యురాలను. (తనలో)

గీ. నయనపర్వంబుగాఁ బ్రాణ ♦ నాథుఁడీటకు
వచ్చెనంచునునాసింప, ♦ వచ్చెనెవఁడొ
మృత్యుచేవిఘ్ను నాథునా ♦ కృతినిఁజేయ
బూన, వానరమద్దానఁ ♦ బొడమినట్లు.

కల—ఓయయ్యా? మీకుశుభమగుఁగాక.

గీ. ఈవనాంతరమందున ♦ వెటులఁబోవఁ
గనెదనోమాధవీలతా ♦ కలితమగుచు

రమ్యమై యొప్పుకాలేదు కుటీర ♦ రాజ మొందు
చెప్ప రే నాకు దయఁజూపి ♦ శీఘ్రగతిని.

సరో- గీ. పడమరకు బోయి యాపయిఁ ♦ గుడికి తిరిగి
యెడమ కైమీఁదుగాఁబోవ ♦ నెదురు పడును
నొక్కసెలయేఱు దానినిఁ ♦ జక్క దాట
నీవుగోరు కుటీరంబు ♦ నెగడుచుండు.

అయిన నిప్పు డెవ్వరు నందుండు సమయము కాదే!

కల-(ఇర్వురను గలయఁజూచి తనలో).

గీ. స్త్రీముఖాభఁదాల్చి ♦ చెన్నారు నీతఁడా
యతివ భగినిఁబోలె ♦ నమరియుండె
నా మెయును దలంప ♦ నన్న చాయను మించి
యెక్కుడెలుపు గల్గి ♦ యొసఁగుచుండె.

(ప్రకాశముగా) ఓయయ్యా? మీరెవరు? ఇప్పుడు నేను జెప్పిన కుటీరమున కుయజమానులు మీరేనా?

కమ-అడిగినప్పుడు మేమేయని చెప్పకొనుట దంభము గాదుగదా ? మేము ప్రస్తుతమీయరణ్యవాసులము. ఆతఁడు నాతమ్ముఁడు.

కల-అట్లులయిన సంతోషము. ప్రభాకరుఁడు సగౌరవముగా నామూలమున మీకొక సందేశము బంపినాఁడు.

సరో-(తనలో) హా? దైవమా! ఈతఁ డేమి చెప్పనో గదా. ప్రకాశముగా) ఏమని !

కల- గీ. ఎవని నిసరోజినీయంచు ♦ నిందుఁబిల్చు
చుండెనో వానికిఁ బ్రభాక ♦ రుండు పంపె

సరో-(ఆతురతో) దేనిని?

కల- రక్తసంకీర్ణమైనవ ♦ స్త్రంబు దీనిఁ
దెల్లముగ వాని బాధను ♦ దెల్పు దాని.

(అనియిచ్చుచున్నాఁడు)

సరో-(అందుకొని) ఓయయ్యా! నన్నే యాతఁడుసరోజినియని పిల్చుచుం డును. ఇప్పుడాయన కేమి యాపత్తుసంభవించినది? దాచక తక్ష ణము తెల్పుఁడు,

కమ-సత్వరముగా.

కల-ప్రభాకరుఁడు మిమ్ముపీడ్కొనునపుడొక జాములోవచ్చెదనని చెప్పె నఁట

సరో-నిజమే. తరువాత.

కల-తరువాతఁబోవుచు మార్గమధ్యమునఁ దనచూపొక ప్రక్కకు నిగు డించెను.

సరో-అయిననేమి- తరువాత.

కల-తరువాత,

చ. కనియెనుదృష్టిభీకరము ♦ గానొకమఱ్ఱికుజంబుక్రిందనా
ఘనుఁడొకపాతకిన్ భయద ♦ కాయునుష్ప్తినిమగ్నదేహునిన్
జినిఁగినవస్త్రఖండముల ♦ చేఁదనువున్ భరియించువానిభీ
షణఫణిరాజకుండలిత ♦ సంకటకంధరుఁగాలవక్రతన్.

సరో-(దుఃఖముతో) అక్కటా! ప్రభాకరునికెంతగండము తటస్థించెను? తరువాత

కల-తరువాత నాసర్ప రాజ మా ప్రభాకరునిఁజూచినతోడనే తనచుట్టవిప్పు కొని యామనుజునిపీడి జఱ్ఱుజఱ్ఱునఁ బారి యొకపొదలోదూరెను.

సరో-పరమసంతోషము. తరువాత,

కల-తరువాత నేమని చెప్పుదును?

సరో-పాపము శాంతించుఁగాక. ఏమిటయ్యా! అట్టులంటివి?

కల-ఉ. ఆపాదనీడక్రిందఁ బర ♦ మాద్భుతభీకర కాయమొప్ప, ను
ద్దీపితకోపమానసము ♦ తేజరిలన్ గనుగ్రుడ్డులందు, నా
టోపముమీఱ నాకలిక ♦ దుర్దహియింప శిరంబు నేలపై
నాపుచునొక్కసింహము న ♦ రాధమునిన్ గబళించునాసతోన్.

సరో—(దుఃఖముతో) అక్కటా! సర్వము వ్రాయిననుసింహామెదుర య్యెనే? అయ్యా! ఆపాడుసింహామేమిచేసెను?

కల-చ. మఱుఁగునఁబొంచియుండి యల ♦ మానిసినిద్దురనుండి లేచునా
తరికయి వేచియుండె నది ♦ తాఁగని యానరుఁబోవనా ప్రభా
కరుఁడురయంబునంజనుచుఁ ♦ గాంచెను నాతని నన్న గాఁగనా
హారియుఁబ్రభాకరుంగనుచు ♦ నాగ్రహవృత్తినిఁబైఁబడెన్వడిన్.

సరో—అయ్యో! హతవిధీ! ఎట్టియిక్కట్టు తెచ్చిపెట్టితివి?(అని మూర్ఛిల్లుచున్నది)

కమ—రాజీవా? ఆతనికై ప్రాణహత్యచేసికొందువా?(అనియొడలిపైఁజేయివైచి) ఓయయ్యా! ఈమెను దేర్చుటయెట్లు. (అని దుఃఖించుచున్నది)

కల—(కమలినినిఁ గలయఁజూచి) త్వరపడకుము. ఆమె క్షణములో లేచును.

సరో—(మూర్ఛఁదేఱి) ఓయయ్యా! ఆవిదప మీరు చెప్పఁదగినది లేదు. అంతయు నీరక్తవస్త్రమే తెల్పుచున్నది. అన్నా! ప్రభాకరా! శౌర్యరాశీ! సరోజినీముఖసరోజప్రభాకరా?

గీ. నాప్రభాకర! నాప్రాణ ♦ నాథ! నీదు
శౌర్యకిరణౌఘ తేజంబు ♦ సమసిపోవ
నీసరోజినిమాంగళ్య ♦ మేటఁగలిపి
యస్తమించితె ధరఁగప్ప ♦ నాతిఁ తమము.

కల—సరోజినీ? త్వరపడకుము. ప్రభాకరునిపైనీకుఁగల వెట్టిప్రేమ మిందే కీడొంచుచున్నది.

సరో—ఓయయ్యా! చెడువార్త నీనోటవినుటకు నామనసొగ్గదు.

కల— పాపముశమించుగాక. చెడువార్త యేమైన నాతఁడీవస్త్రమును బంపెనని చెప్పియుండునా?

సరో— అట్టులనా? నీవు వెయ్యేండ్లుజీవింతువుగాక. ఒకవేళనాతనికి మహాకష్టముసంభవించునపుడీ రక్తవస్త్రముఁజూపించుమని చెప్పి

యుండఁగూడదాయని యనుకొంటిని. ఆమహామహానుభావుఁడు జీవిం
చియున్నాఁడా?

కల— జీవించి సురక్షితముగానున్నాఁడు.

సరో— అదృష్టమత్యిష్టము. ఆపాడుసింహమట్లు పైఁబడినతరువాత,

కల- గీ. ఇరుతడవులాతఁడపుడు వె ♦ న్నియుఁజొచ్చె
గానిసోదరుపైఁగల ♦ కరుణయొకటి
సహజశౌర్యంబునొకటి ప్రో ♦ త్సాహపఱుప
దుమికె సింగంబుమీఁదికి ♦ దోర్బలమున.

సరో-- తరువాత శుభమువచింపుము.

కల-- తరువాతనాసింహము నడగొండవలె నేలఁగూలెను. అంత నా
మానిసి మేల్కాంచెను.

సరో-- వహ్వాబహుసంతోషము. ఐనచోనీవస్త్రముకు రక్తమెట్లువచ్చె?

కల-- మొదట సింహము పైఁబడినపుడాతని భుజములఁ బట్టుకొనుటలోఁ
గొంచెమురక్తముచిమ్మినది. అది యుత్తరీయమునకంటినది.

సరో-- అన్నా! ప్రభాకరా! నీప్రాణేశ్వరి నీరక్తమునుజూడవలసివచ్చెను
గదా? ఆకష్టసమయమున నన్నెంతతలఁచుకొంటివో. (అని
మూర్ఛిల్లెను)

కమ-- అయ్యో! మాతమ్ముఁడుమరలమూర్ఛిల్లెను (అనిదుఃఖించుచున్నది)

కల-- (కమలినిఁజూచుచు తనలో) ఆహా? ఈమె కడుసుందరముగా నున్
నది. (ప్రకాశముగా)

క. మానిని! దుఃఖంబేటికిఁ
బ్రాణేశ్వరుఁడైన రక్త ♦ వస్త్రముఁజూడఁగా
జానల్లు మూర్ఛిల్లరె తా
మానిసిబలె నుంట నితఁడు ♦ మఱఁగించునటుల్.

ఇది మూర్ఛాభినయముగాదా! ఇతఁడు పురుషుఁడుగాఁడా?

కమ-- (కలహంసునిఁజూచు) నేనును దుఃఖమభినయించుచున్నాను. త
మ్ముఁడా! రాజీవా! ఇఁక లెమ్ము అంత సరోజినిమూర్ఛదేఱుచున్నది)

కల-అదిగో మీతమ్ముఁడు లేచుచున్నాఁడు.

సరో-అన్నా! ప్రభాకరా! నీకెంతదుఃఖము ప్రాప్తించెను.

ఉ. ఏటికి నీవు పోయితివి ♦ యిందుల మమ్ముఁ బేడి? పోయినన్
బాటనుఁ బోక సర్వవృత ♦ మానవునిన్ గననేల? కాంచినన్
జాటున నుండు సింహమతి ♦ శౌర్యమునన్ బడనేల నీవయిన్?
గాటపు దుఃఖమిట్లు కలు ♦ గన్ విధి వ్రాయఁగ నెట్లు తప్పెడున్.

గీ. దుఃఖమొందెడువానికే ♦ దొడరుచుండుఁ
దఱుచు దుఃఖపరంపరల్ ♦ తప్పకుండ
ఆయిదగిలిన వ్రేలికే ♦ ఆలుదగులు
మరల జాగ్రత నడచిన ♦ మార్గమునను.

ఓయయ్యా! యీవస్త్రము నాకెందుకు పంపినాఁడు- దుఃఖించుటకా?

కల-కాదు. తానన్న వేళకు రాలేమికి వగచుచుఁ దనకుఁ గలిగిన గ్రహపాటునకు సాక్ష్యముగా దీనినిఁ బంపినాఁడు

సరో-(తనలో) కాలాతిక్రమణమునకు నేను దాళియుండనని యిట్లీతని నాయొద్దకుఁ బుత్తెంచె. అన్నా! నాపైనాతని కెంత ప్రేమ? (ప్రకాశముగా) సంతోషము.

కమ-ఓయయ్యా! ప్రభాకరుఁడు దారిలోఁ దనయన్నను గలిసికొనెనంటివే వెనుక నీతనిఁ జంపింపఁదలఁచిన యన్న యేనా యాతఁడు?

కల-ఆతఁడే యాతఁడు. ఆతఁడా దుర్భాగ్యమునుఁ జేసియేయుండును.

సరో-ఆహా! తన ప్రాణహరణోద్యోగమునఁ బ్రవర్తించిన యాద్రోహి యెడల నీతఁడెట్లు భూతదయయు సన్మార్గమునుఁ జూపించెను. ఏ మీయాతని సజ్జనత!

చ. కుజనుఁడు దుష్టబుద్ధి తన ♦ కున్ బహుకష్టము తెచ్చిపెట్టినన్
సుజనుఁడు దానినించుకయుఁ ♦ జూడక మేలె ఘటించెడున్; ఫల
వ్రజమును గోరి చెట్టుపయి ♦ రాళ్ళను రువ్వినఁ దాసహించుచున్
నిజమహిమల్ గనంబడవ ♦ నిజముపండ్లను నీడనీయదే?.

కమ-సోదరీ! దుర్మార్గులకది సహజము సన్మార్గులకిది సహజము. దీనిలో

నంతయాశ్చర్యమేమియు లేదు. ఓయయ్యా! ఇప్పుడాసోదరుఁడె
క్కడనున్నాఁడు?

కల-(తనలో) ఈమెతోఁ జెప్పుటకు సిగ్గగుచున్నది. (ప్రకాశముగా) నే
నేమని చెప్పను? (అని తలవంచుకొనుచున్నాఁడు).

కమ-అయ్యో! నీవేనా యేమి?

కల-(నమ్రవదనుఁడై).

చ. అనుజవిభాగదుర్విషము ♦ నాత్రతఁ గ్రోలఁగ నెంచియాపయిల్
మనమున నీర్ష్యఁ బూని మఱి ♦ మాయమునన్ దనతమ్ముఁ బ్రాణముల్
ధనమునకై హరింపజత ♦ నంబొనరించిన పాపిదుర్జనుం
డనుజుఁడు రాక్షసుండు మలి ♦ నాత్ముఁడు క్రూరుఁడు వీఁడె మానినీ!.

(అని తన్నుఁ జూపుచున్నాఁడు).

సరో-(ఆశ్చర్యముతో) నీవేనా కలహాంసుఁడవు. తన ప్రాణములఁ దీయఁద
లఁచిన నీకొరకేనా ప్రభాకరుఁడు ప్రాణములఁ గోలుపోవలసి వ
చ్చినది?

గీ. తరుణచంద్రునిఁ బోలువ ♦ క్త్రంబువాని
నమృతతుల్యంబుగా మాట ♦ లాడువాని
వెన్నఁ బోలెడు మనసుచే ♦ వెలుఁగువాని
నకట! యెటుచంపఁబూనితి ♦ వయ్యా! నీవు

కల-మిత్రమా! ధనాశాపాశబద్ధచేతస్కుండనై నామనస్సు నన్నెట్లు
త్రిప్పిన నట్లు తిరిగి కట్టిడినై యట్టిపాపమునకొడిగట్టితిని. నన్ను నేనే
దూషించుకొనుచున్నాను. శపించుకొనుచున్నాను. బుద్ధివచ్చి
నది. పశ్చాత్తాపాగ్నిచే నామనోమాలిన్యమెల్ల భస్మమయి నవీ
నప్రతిభావికాసమునుఁ దాల్చి గతచారిత్రమునకు వగచుచున్నది.
మీరు నిందింపననవసరము.

గీ. భుజగవరదర్శనంబున ♦ రుజయడంగ
బాహుకుఁడు మాటి నలచక్ర ♦ వర్తియయ్యె

భుజగదర్శనమున మునో ♦ రుజ యడంగ
నేను గుణచక్రవర్తినై ♦ నెమ్మిఁ గనెద.

చ. తనయుసురుల్ గొనందలఁచు ♦ దాష్ట్యమతిన్ ననుఁగాచెఁ దాను భీ
షణమృగరాజసర్పముల ♦ చండరుషాహతికిన్ గలంక కా
యనఘుఁడు దైవతుల్యుఁడుగ ♦ దాతలపోయఁగ; సిగ్గుఁ జెందినా
యనుజునితోడి దేజము ♦ టంచుఁ దలంచి చరింతు నీపయిన్.

సరో-సంతోషము. మనోవృత్తుల మార్పఁదగినంత కష్టములు ప్రాపించినంగాని యిట్టిపశ్చాత్తాపములు కలుగవు. అట్లునీవు మేల్కొని నతరువాత వీరిరువు రేమనుకొనిరి.

కల-గీ. యుద్ధముముగించి, నిద్రాప్ర ♦ బుద్ధుఁడైన
నన్నుఁగని యశ్రుకణములు ♦ నయనగోళ
కమ్ములను మిగూడ నడిగెని ♦ క్కడకు నేను
వచ్చినకతంబుఁ గాఁగిటఁ ♦ గ్రుచ్చుకొనుచు.

సరో-ఆహా! అన్నపైఁ బ్రభాకరుని కెట్టియాదరణము!

కల-గీ. సిగ్గుచే నేనుఁ దల వాల్చి ♦ చెన్నుఁదఱిగి
దుఃఖబాష్పంబులత్తుల ♦ దొప్పదోఁగ
ముందుకు మియింపఁగోరినా ♦ ముద్దుతమ్ము
తోడఁ దెల్పితి నాకథ ♦ స్థూలదృష్టి.

సరో-తరువాత,

కల-తరువాత నాతఁడు నన్నుఁగాంచి జాలివడియెను. చింతించెను. అభయహస్తమిచ్చెను. ఆపిదపఁ గీర్తివర్మమహారాజుగారున్న యెడకు నన్నుఁగొంపోయి నిద్రాహారసుఖములఁ గల్పించెను. అంత నేనును నాతమ్ముఁడును రాజుగారు పన్నుండుగదిలోనికిఁ బోయితిమి. అక్కడ నాతమ్ముఁడు దుస్తును విప్పి చూడఁగా నాతని కుడిభుజముపయిఁ గొంచెము మాంసమూడినగాయము కానుపించినది. ఈగాయమే కొంతరక్తము స్రవింపఁజేసెను.

సరో-అన్నా! ఎంతదుఃఖ మెంతదుఃఖము.

కల-తరువాత నాతఁడాగాయమును జూచుకొనుచుండ నేనుదానికిదగిన కట్టుకట్టితిని. అప్పుడాతఁడు విచారముతో "హా! సరోజినీ! హా సరోజినీ" యనిపలవించి సమయాతిక్రమణమునకువగచి నన్నుఁబొ కుఁబంపినాఁడు.

సరో-మిత్రమా! ఆతనికిఁ బ్రాణభయము లేదుగద.

కల-నెయ్యమా! అట్టిభయమున్న నేనిటకువచ్చెదనా?

సరో-పుష్కరిణీ! నేనుమననివాసమునకుఁ బోఁగోరెదను. ఇచటనుండ లేను.

కమ-మంచిది. మేమిరుపురమును నిన్ను నెమ్మదిగాఁ దీసుకొనిపోఁగలము. కలహంసుఁడా! కొంచెముసహాయముచేసెదవా?

కల-(చిఱునగవుతో) తప్పక చేసెదను. (కమలినీస్పర్శసుఖము తలఁచుకొని తనలో).

గీ. తలిరుఁబోడినాహ్వా ♦ దయము నాకర్షించె
నించువిల్తుఁడేసె ♦ నొంచిశరము
స్పర్శసుఖము ముందు ♦ సంభవమయ్యెడి
నెట్టులున్నదొ కొర ♦ తీశ్వరాజ్ఞ.

(ప్రకాశముగా) ఓయీరాజీవా?

గీ. అబలయట్టులశోకింప ♦ నగునె నీకు
పౌరుషాంకంబు లేదెయో ♦ వంతయైనఁ
జాలుఁజాలును లెమ్మికఁ ♦ జాలుఁజాలు
నవ్వెదరు నిన్నుఁజూచుచు ♦ నాతులెల్ల.

సరో-మిత్రమా! నిజముగా నాకుఁ బౌరుషాంకము లేనప్పుడు లేదనిచెప్పుటకు నభిమానము లేదు. స్త్రీలందరు నవ్వినను సరే యానందించినను సరే. మీతమ్మునితో నేనిట్లభినయించితినని గట్టిగాఁ జెప్పుము.

కల-ఇదియభినయముగాదే. నీవుమనఃపూర్వకముగా మూర్ఛిల్లినట్లేయున్నదే.

సరో-ఇదియభినయమే. నమ్ముము.

కల-ఆయభినయమింక ననవసరముగనుకఁ బౌరుషవ్యాపార మభినయింపుము.

సరో-ఇప్పుడునేను బురుష వేషమభినయించుటలేదా? నామనోధైర్యము నుఁబట్టిచూడఁగా నేనునిజముగా స్త్రీయాకృతినే ధరింపవలసియుండెను.

కమ-రాజీవా! నీవు బలహీనుఁడవగుచున్నావు. ఇంటికిఁబోదమురమ్ము. కలహంసుఁడా! మాతోఁగూడరమ్ము.

కల-(మందహాసముతో) నాకు మీతోఁగూడ రావలయుననియేయున్నది కాని ప్రభాకరునికడకు సత్వరముగాఁబోవలసియున్నది. కావున క్షమింపుము. సరోజినీ? ప్రభాకరునితోనేమి చెప్పుమందువు?

సరో-గీ. ప్రాణములులేక చిత్రంబు ♦ పగిదినుండి
యాసరోజినిమూర్ఛిల్లె ♦ ననుచుఁజెపుమ
తడవులేకభవత్పున ♦ ర్దర్శనంబుఁ
గోరెననిపల్కినానమ ♦ స్కారమిడుమ.

ఇఁకనీవుపోయెదవా? మేమిటుపోయెదము.

(అనియందఱు నిష్క్రమించుచున్నారు).

గద్య-ఇది శ్రీమద్రమారమణీరమణ చరణారవిందనిరంతరానూనధ్యానపారీణ బంధురాంధ్రకవితాధురీణ పరస్పరానురాగ సూరమాంబా వేంకటామాత్యపూర్వతపఃఫలరూప శౌనకసగోత్రప్రదీపతురగాన్వవాయాంభోధి సుధానిధాన వేంకటాచలాభిధాన ప్రణీతంబయిన సరోజినీనామ నాటకంబునందుఁ

జతుర్థాంకము.

సరోజినీ నాటకము.

పంచమాంకము.

రంగము 1. అరణ్యభాగము.

(ప్రభాకర కలహంసులు ప్రవేశించుచున్నారు.)

ప్రభా——సోదరా! అనుభవనీయుఁడైన సూక్ష్మబుద్ధిచేఁ బ్రయోగింపఁబడిన యాకుపసరుచే నాగాయ మాశ్చర్యముగా మానిపోయినది.

గీ. సలుపుచుండినగాయంబు ♦ చక్కఁబడియె
నొక్కయాకుపసరుబూయఁ ♦ బెక్కుకష్ట
ములునునిట్టులెమాయవహా ♦ సలలితైక
శుభము ప్రాపింపసంతోష ♦ సుముఖమగుచు.

కల——తమ్ముఁడా! దానికి నేనేసాక్ష్యము. ఒరులనన్యాయముగా బాధించిన యెడలఁ ప్రతిఫలము వెంటనే నరుఁడొందుననుటకుఁ గూడ నేనేసాక్ష్యము.

ప్రభా——ఎట్లు?

కల-చం. నినునటుల ష్టకష్టముల ♦ నెనలయించుటఁజూచి దైవమున
ననుధనవర్మచేతజత ♦ నంబున బాములఁబొందఁజేసె; నా
వెనుకమనంబుపక్వమయి ♦ వీఁటిడి నైవనభూమిఁ జేరఁగా
నినుఁగనుభాగ్యమబ్బెయది ♦ నీఱుగఁజేసెమదీయదుఃఖముల్.

ప్రభా——బాగుగఁజెప్పితివి నిన్ను ధనవర్మయెట్లు బాధించెను? నీవిదివరకుఁ జెప్పినదంత విస్పష్టముగాఁ దెలియలేదు.

కల—అయ్యో! ధనవర్మ మనకొంపఁదీసినాఁడు.

ప్రభా—దహనము చేయించినాఁడా యేమి?

కల—కాదు కాదు. మన సర్వస్వము నన్యాయముగా నాక్రమించుకొన్నాఁడు.

ప్రభా—ఏమి? ధనవర్మ హాతకుఁడింతపని చేసెనుగా! ఓరిమూఢా! ధనవర్మా!

గీ. అగ్నితాఁబుట్టినట్టి గృ ♦ హంబెకాక
యిరుగు పొరుగిండ్లుగూడఁద ♦ హించునట్లె
యనుజరాజ్యాపహృతిచేత ♦ నాసతీర
కకట! మాస్వాస్థ్యమునుఁగూడ ♦ నాక్రమింతె?

సోదరా? ఏమి కారణము?

కల—మల్లయుద్ధమైన పిదప నీవట్లు సారంగునితో నీవనములఁ జేరిన తరువాత నాధనవర్మ సరోజినిపై రాజ్యద్రోహురాలుగా నను మానపడి యామెను దేశబహిష్కారమునర్చె.

ప్రభా—అయ్యో! ఎంతపనిజరిగెను? ఓరీధనవర్మా! నీవెంతకిరాతకుఁడవురా! నిన్నేమి చేసినను పాపములేదు. (తలపంకించుచు)

చం. జననిభరింపగోముగనుఁ ♦ జక్కఁగఁబెద్దదు చిల్కబల్మిమె
గొని గృహపంజరంబునను ♦ గూర్చి పదంపడి సేవగించిదా
నినివిడనాడునట్టియతి ♦ నిర్దయుభంగి సరోజినిన్ గృహం
బునఁజెలఁబెట్టిమూఢ! పుర ♦ మున్ విడనాఁడఁగఁజేసితేతుదిఁ.

అక్కటా! ఆమె యెందువ్రాయెనోగదా!

గీ. తన్నుఁగామించి మోహించు ♦ నన్నువీడి
చిన్నతనమునఁ బెంచిన ♦ పితనువీడి
యాసరోజిని యెచటికో ♦ యరిగెనకట
తరుణి బ్రదుకింకఁజూడ వ్య ♦ ర్థంబుగాదె?

ఆమెజీవించియుండెనో, లేక గతించెనో.

గీ. ఒక తెఱఁగుతిలేక విలపించి ♦ చకితహృదయ
యగుచు వనములఁ బోవంగ ♦ మృగములరసి
తినెనో? శోషించెనో దాహ ♦ తీవ్రమునను?
దాన ప్రాణంబు దొఱఁగెనో ♦ దైవవిధికి?

కల — సోదరా! నీవు తుదిని వచించినది మాత్రము కాలేదని యనుకొందును.

ప్రభా — ఎందుచేత? నేనుఁ బ్రేమించితినని యట్లనుచుంటివా యేమి?

కల — కాదు. ఆమెను బహిష్కరణము చేసినపిదప ధనవర్మ కూతురు కమలిని సరోజినీపక్షమునఁ జాలవరకుఁ బ్రార్థించెను. చివరకు వీతాశయై సరోజినిని వీడలేక యిరువురునుఁ గలిసి యారాత్రియే యంతిపురి వీడిరి.

ప్రభా — మేలు కమలినీ! మేలు నెయ్యమన్న నీయదియే గదా! తరువాత.

కల — తరువాత వారిరువురు మారువేషములతో నీయరణ్యముఁ జేరిరని యేకింవదంతి.

ప్రభా — (తటాలున లేచి) ఈయరణ్యమున నేనా? నాకెందును గనఁబడ లేదే

కల — నీవు సరోజినియని పిలుచు నాతని ముఖముఁ జూడఁగా స్త్రీముఖ లక్షణములు నాకుఁ గనఁబడినవి. అతనితో నుండు స్త్రీరత్నమునుఁ జూడఁగాఁ గమలిని యనుకొంటిని.

ప్రభా — సోదరా! అట్టులైనచో నన్నిన్నాళ్లు పీడింతురా! ఆతఁడు సరోజినియే యైన రహస్యములోనైనఁ దనసంగతి వాక్రువ్వదా? నాకేమియు ననుమానము లేదే. నీవు భ్రాంతిపడుచుంటివి.

గీ. ఒకనిఁ బోలెడు మనుజుఁడొం ♦ కొకఁడు జగతిఁ
గనఁబడుచునుండు దూరానఁ ♦ గాంచునపుడు
కడకు సత్యంబుఁ దెలియుడ ♦ గ్గఱకుఁ బోవఁ
బటికయునుఁ బటికబెల్లంబు ♦ పగిదిరుచిని.

ఆ సంగతి యటుండనిమ్ము. తరువాత.

కల — ఆ తరువాతఁ దనపుత్రికయు సరోజినియు హఠాత్తుగా మటుమా

యమైరనియు వారిరువురును నిన్నుఁగూర్చి యంతకుతుటుం దొకనాడు ముచ్చటించుకొనుచుండిరనియు విని ధనవర్మకోపాగ్నిఁ బ్రజ్వరిల్లుచు నిన్నుఁబట్టి తెప్పింపుమని మంత్రికినాజ్ఞాపించె.

ప్రభా—ఔరా! ధనవర్మా! నేనచట నిజముగానుండిన నీపాట్లుకనఁబడి యుండునురా. తరువాత.

కల—తరువాత నీవు పురమునలేవని తెలిసికొని నన్నుఁబట్టి తెప్పించుకొనియె.

ప్రభా—నహో! ఇదిమఱియు బాగున్నది.

గీ. తప్పుచేసినవానిచే ♦ తంబుమిగులఁ
బాడుచుచుండునుసూదియు ♦ వ్రాలెనెపుడు
దానవిభ్రాంతిలేకయు ♦ ధర్మమూని
పరులఁబీడించునతఁడు పా ♦ పంబునాక.

తరువాత,

కల—తరువాత నేనతని యెదుటఁజేతులు జోడించినిలువఁబడ "ఓరిద్రోహీ! నీతమ్ముని దక్షిణమప్పగింపవేని నీస్వార్థ్యమునంతయు నాక్రమించుకొనెదము" అనిపల్కెను.

ప్రభా...ఓరిమూఢా! ధనవర్మ! నీకు న్యాయాన్యాయవిచక్షణ యించుకయైన లేదురా! సోదరా! తరువాత,

కల...తరువాత నేనుభయమున గజగజవడఁకుచు "దేవా! మల్లయుద్ధమైనపిదప నాతమ్ముని నేనుఁజూడలేదు" అని యెన్నిసార్లు నొక్కిచెప్పినను వినక మనస్వార్థ్యమునంతయు నాక్రమింప సేనానికి నాజ్ఞయిచ్చి నన్నూరిబైటకుఁ దరిమించెను.

ప్రభా—మన సర్వస్వము నాక్రమించుటకామూఢుఁడిదియొకమిషపన్నినాఁడు. వానిని సంహరించుటకుఁగూడ నాకీమిష యేచాలును తరువాత,

కల—తరువాత నేను నీవచటనుండినచో నింతయుపాయమువాటిల్లకుండునుగదాయని నాబుద్ధిజాడ్యమునకు విచారించుచు నిన్నుఁ గను

నభిలాషతో నీ వనములంబడివచ్చుచు శరీరప్రయాసమున నా మఱ్ఱిచెట్టుక్రిందఁబన్నుంటిని. నీవప్పుడటు రాకున్న నాప్రాణము లుపోయియే యుండునుగదా. తక్కిన కథ నీకుఁదెలిసినదే.

ప్రభా—సర్వమును దెలిసినది. ఇదిగో శపథము.

కం. ధనవర్మఁజంపినైనను
మనస్వాస్థ్యము మనకుఁదెచ్చి ♦ మనజనకునిదౌ
ఘనకీర్తి నిలుపువాఁడనుఁ
గనుమాంహా బాహుబలము ♦ కనువిందొనరన్.

కల—సోదరా? తలఁచికొనిన నీవంతటివాఁడవేయగుదువు. నాకుఁగల యీకొక చిన్నకోరిక నీతోఁజెప్పుటకు సిగ్గుపడుచున్నాను.

ప్రభా—అగ్రజా! సిగ్గుపడవలదు నాచేతనైనఁ దీర్చెదను.

కల-కం నీకుసరోజినిపైబలె
నాకాపుష్కరిణిపై మ ♦ నంబురహించెన్
ఆకాంతయునను వలచెనుఁ
బ్రాకటముగ మమ్ముఁగూర్చ ♦ వలయునుఁగూర్మిన్.

మఱియు,

చం. అడవిని మృత్యుగర్భగతుఁ ♦ డైనసహోదరునన్నుఁబ్రోవఁగాఁ
గడుఘనమానె? మోహపృథు ♦ కాననమందుమనోజలుబ్ధకుం
డడరుచుఁబన్నినట్టివల ♦ యందునఁ జిక్కినపిట్టనైతిని
య్యెడననుఁగాచిప్రోచుటయ ♦ సీనయశస్కర కృత్యమాఁజుమీ.

ప్రభా—(నవ్వుచు) ఇదియెంత చిత్రము! సోదరా?

ఉ. కాంచుటయే సుందరినిఁ ♦ గన్నులవిందుగ? నామెనీవుమో
హించుటయేది? నిన్నువల ♦ పించుటయేదియునంగుఁ; డద్దిరా
పంచశరప్రబోధముల ♦ పారరహస్యములద్భుతక్రియో
దంచితదిగ్జయాఢ్యముల ♦ నర్గళతీక్ష్ణతరాజ్ఞలుంగదా.

కల—క్షణమాత్రములో మాకిరువురకుఁ బరస్పరానురాగ మెట్లుగలి గినదనియానీసందేహము. కోపపడకుము.

గీ. నీవు మోహింపలేదొక్క ♦ నిమిషమునను
నాసరోజిని పద్మాయ ♦ తాక్షినాజి
నట్టిమోహంబులేచాల ♦ గట్టివాచు
జగతినాచంద్రతారకం ♦ బగుచునిలుచు.

ప్రభా—(సంతోషముతో) నీవన్నది నిజమే. అందుచేతనే మన్మథాజ్ఞలు నిరంకుశమైనవని చెప్పుచుంటిని. గాని,

గీ. కులమున్వచుఁజూడనాకాంత ♦ గొల్లపడఁతి
భాగ్యముగణింపఁబూజ్యంబు ♦ పరువునున్న
గుణములప్రాహ్యములునింత ♦ కునుదలంప
నట్టిదియామెనుఁజేపట్ట ♦ నగునెమనకు.

నన్నంటివానసరోజిని రాజపుత్రికయనియు భాగ్యవతియనియు నెఱుంగుదు. లక్షణవతియని వింటిని. అందుచే మోహాంకురమును రక్షణచేసి పెంచితిని. ఇది యుట్టిదికాదే?

కల—కాకున్ననునరే! పరస్పరము ప్రేమించితిరంతియేచాలు.

గీ. పడఁతితోఁగూడనేగొల్ల ♦ వాఁడనగుచు
నిచటనివసింతుమేకల ♦ నెంచుకొనుచుఁ
దండ్రిస్వాస్థ్యంబురాఁబట్టి ♦ తమ్ముఁగుఱ్ఱ!
యనుభవింపుముపట్టణం ♦ బందునీవు

ప్రభా—నీ మాటలు హృదయంగమముగానున్నవి. సంతోషముతో నడిగెదనుఁజెప్పుము మీకిరువురకు మోహమెట్లుకలిగె ?

కల—నీ సందేశమునుఁగొని సరోజినికడకునేఁబోయినప్పుడా పుష్పిణిని నచటఁజూచితిని. అంతలో మారుఁడు దండెత్తెను.

గీ. కనులుమన్మథదూతలై ♦ కథనునడపె
మందహాసాంకురంబుల ♦ మందమోహ
పూరమునువెలికిఁజిమ్మెన ♦ పారముగను
శిరములంగీకృతంబునూ ♦ చించెఁబిదప.

ప్రభా—సోదరా! బాగుగఁజెప్పితివి. అట్లయైన నాకునునమ్మతమే. కీర్తి

నర్మమహారాజసముఖమున నెల్లి నీ వివాహలగ్నము జరగించె దను. నీవు సంతోషమునసుండుము. (ముఖమెత్తి) అదిగో నాస రోజిని నన్నుఁజూచుటకుఁ గాఁబోలు నిటువచ్చుచున్నది.

(అంతసరోజిని ప్రవేశించుచున్నది).

సరో — కలహంసుఁడా! నీకు శుభమగుఁగాక.

కల — మిత్రమా! నీ దయయున్నచో నేలకాకుండును? కార్యాంతరము నఁబోవలసియున్నది. పోయివచ్చెదను. (అనిపోవుచున్నాఁడు.)

సరో — ప్రభాకరా! సింహముతోఁ బోరాడునప్పుడు నీహృదయమునకు గాయములు తగిలెననుకొంటివి. అన్నా! నీయన్నకొరకై యెంత కష్టపడితివో! నా నోములు ఫలించుటచే నీవు పునర్జీవితుఁడ వైతివి.

ప్రభా — సరోజినీ! నీవన్నట్లు నాహృదయమునకు గాయములు తగిలెనుఁ గాని యవి సింహము మూలమునఁ గాదు.

సరో — మరిదేనివలన,

కల — సీ. సింహనఖములగాయంబుఁ ♦ జెందలేదు
నాదుహృదయంబుమఱిఁజెందె ♦ నవసుమాస్త్రు
రూక్షబాణాభములునాస ♦ రోజినీక
టాక్షపఙ్క్తులచేతఁ బ్ర ♦ త్యక్షముగను

సరో — మహాశూరుఁడు మఱియొకలాగునఁ జెప్పునా? అవునుగాని నీ యాపత్తువినినప్పుడు నేనొనర్చిన మూర్ఛాభినయచమత్కార మును మీయన్న నీకువివరించెనా?

ప్రభా — (మందహాసముతో) దానినేకాదు. ఆ చమత్కృతి కన్నమిన్న యగు నింకొకటిఁగూడవివరించెను.

సరో — (నవ్వుఁచు) నీవూహించునది నాకు మనోగోచరమయ్యె అది నిశ్చయమే. అంతసద్యఃఫలితమై పరమాద్భుతము పుట్టించిన మోహవిషయము నేనెప్పుడుఁగనలేదువినలేదు.

గీ. మారుఁడప్పుడుక్రొవ్వాడి ♦ నారసముల
నూరిజోడించిగుప్పించె ♦ సారసాంగి
పుష్కరిణిపైనినంతనీ ♦ పూర్వజన్మ
పైనివారిద్దరునుఁగూడ ♦ వశముగాఁగ.

ప్రభా—పరమాద్భుతమే. అదియంతయు మన్మథవిలాసము.

సరో-(చిఱునగవుతో) సత్యమే.

గీ. ఒకరొకరిఁగల్సుకొనుటయే ♦ యొండొరులనుఁ
గాంచుటయ్యెనునదియెమో ♦ హించుటయ్యె
నదియస్మరతాపకారణ ♦ మయ్యెనంత
నేమిచెప్పుదుమదనుని ♦ సాములపుడు.

చివరకు వారిరువురు మనోనిశ్చయములఁదేలి వివాహాభిముఖులై యున్నారు.

ప్రభా—ఇది శుభసూచకమేగదా! మాయన్న కలహంసుఁడు నాతోఁ దనకోరిక వెల్లడించినాఁడు. రేపే వివాహలగ్నము కీర్తివర్మ మహారాజ సమక్షమునజరుగును. (గాంభీర్యముతో) అన్నా! విధిచిత్రములు,

గీ. నాసరోజినితోఁబెండ్లి ♦ యూసతీర
నొవరునికనంచునువ్విళు ♦ లూరుచుండ
జరుగుమాయన్నపెండ్లి ముం ♦ దరనెరేపె
తానొకటికోరదైవంబు ♦ తలఁచునొకటి.

అయినను నాకుఁబరమసంతోషమే న్యాయశాస్త్రప్రకారము ముందు మాయన్నకుఁ గావలసినదేగదా.

సరో-(నవ్వుచు) పాపమునీకుఁగూడ సరోజినినిఁ దక్షణమే పెండ్లిచేసుకొనవలయునసియున్నది కాఁబోలు. మీయన్న పెండ్లిసమయమునందు నీకువిచారముగానేయుండును.

గీ. గాఢమోహంబుచేతవి ♦ కారహృదయుఁ
డైననీవెట్లుచేసెద ♦ వన్నపెండ్లి

వారలిరువురు జేరి వి । వాహ వేది
మీదఁగూర్చుండఁడేనీకు స । మ్మోదమగునె?

ప్రభా- నాకసూయ యనుకొంటివా యేమి?

సరో- కాదు కాదు. నీకుఁ బెండ్లికా లేదనువిచారము.

ప్రభా- ఇప్పుడు దానికివిచారించి యేమి సేయను?

సరో- నన్నుఁ బెండ్లియాడుము. నేను సరోజినినేగదా.

ప్రభా- (తనలో) అన్నా! ఈపురుషుని సరోజినియనిపిల్చుట కంగీకరించుటవలన నిప్పుడుకష్టము సంభవించినదే. (ప్రకాశముగా) అలీకసరోజినీ! నీవుచెప్పినమాట బాగున్నదా?

చ. పురుషునినిన్నుఁ జూపియిది । ముద్దియ, నేనువరించితిఁ వధూ
వరులము మేముగూడనువి । వాహముఁ గాంగఁదలంతుమంచు నే
వరుసవచించువాఁడను స । భాసదులందఱు కేళి సేయరో!
విరసుఁడగాగణింపరొకో! । వెంగలినంచుఁదలంపరో నను౯.

సరో- (గంభీరముగా) ప్రభాకరా? గట్టివాఁడవే! మసిపూసిమారెడుకాయ చేసితివే! నన్నిదివరకే గాంధర్వవిధిగాఁ బెండ్లియాడ లేదా? నీయుంగరము నాయొద్ద లేదా? ఇప్పుడుపదిమందిలో నన్ను భార్యయని చెప్పుటకుఁ గష్టముతోఁ చెనా యేమి?

ప్రభా- నామాటయెట్లున్నను బురుషుఁడవైన నీవింకొక పురుషుని నన్ను భర్తయనిచెప్పుటకు సభాస్థలమున నీకుసిగ్గుగాదా ? ఇంతమాత్రమాలోచింప వేమి? అనుకొనినంతమాత్రమున మనమిరువురము భార్యాభర్తలమగుదుమా?

గీ. తిండిలేదనకుండమనసులోఁ । దింటిననుచుఁ
దలఁచియెన్నాళ్ళు జీవింపఁ । గలఁడుమనుజుఁ
డట్లెనినునాసరోజిని । యంచు నేత
కాలమిట్టులనోర్వంగఁ । గలనుఁజెపుము.

సరో- (తనలో) నాకును నీరహస్యవృత్తికష్టముగానేయున్నది. నేనును రేపేబయలుపడెదను. (ప్రకాశముగా) ప్రభాకరా? నీవన్నదియా

లోచించుకొనఁగా సత్యముగా నెతోఁచినది. ఇంక నేను నిన్ను వృథాసంభాషణముల నాయాసపెట్టఁదలఁచుకొనలేదు.

గీ. ఎఱుఁగుదును నిన్ను సద్గుణా ♦ కరుఁడవనుచు
శ్రమము నేనికఁ గూర్పంగఁ ♦ జాలనీకు
నీదు ప్రాణేశ్వరి సరోజి ♦ నీలతాంగిఁ
దెచ్చి పెండ్లియొనర్తు నే సం ♦ తృప్తినెల్లి.

ప్రభా-(హర్షముతో) మిత్రమా! ఆమె యెక్కడనున్నదో నీకుఁదెలియునా? నీవామెను రేపటికిఁ దీసుకొని రాఁగలవా? ఏమి నీసాహసము?

సరో-రేపుమాతువు గాక.

గీ. చిన్నతనమున శుశ్రూషఁ ♦ జేసియొక్క
గురునిఁబడసితినతఁడిచ్చె ♦ వరములెన్నొ
కానఁగాలత్రయస్థితి ♦ కనులఁగట్టి
నట్లెయుండును నాకున ♦ త్యంబుజూవె

అదియునుగాక నాపినతండ్రియు మంత్రశాస్త్రవేత్త. ఆయనయుఁగొన్ని రహస్యంబులు నాకుపదేశించె. కావున నీసరోజిని యెక్కడనున్నదో యేమిచేయుచున్నదో యిప్పుడు నేనుజూచుచున్నాను. అదృశ్యాకారమునఁబోయి హనుమంతుఁడు సంజీవినిబలె నీప్రదేశమునకు నిరపాయముగా నీసరోజినిని దెల్లవారువరకుఁ దెచ్చియుంచెదను. నీవునునీయన్నతోఁగూడఁ బెండ్లిప్రయత్నమున నుండుము.

ప్రభా-మిత్రమా! నేను నిన్నుఁ బెండ్లియాడననంటినని యిట్లు పరిహాసము చేయుచుంటివా? లేక నీవన్నది సత్యముగా జరగునా? నాకంతగా నమ్మకము లేదు.

సరో-ఉండని మాట సత్యమే. అమానుషములును నదృశ్యములును నశ్రుతములును నీకాలమున నెవ్వరు విశ్వసింతురు? నీవుమాత్ర మీవిషయమున సందేహింపకుము.

ప్రభా-(తనలో) ఇది సత్యమేయయిన యెడల నీతఁడు నాపాలిటి దైవముగా

ని స్నేహితమాత్రుఁడా? నాపుణ్యమెట్లుండునో చూచెదను. (ప్రకాశముగా) సందేహింపను. నీప్రసాదమునకయి నిరీక్షించుచుందును.

[అంతట సానందతో నానందుఁడు ప్రవేశించుచున్నాఁడు]-

సరో-ఆనందా? నిన్ను సానందవలచినదా?

ఆనం-ఓయయ్యా! ఇటునటు చెప్పక నన్ను బాధించుచున్నది. కట్టువిఱుగదు- పాముచావదు.

సరో-ఇఁక ముందేమి సేయుదువు?

ఆనం-ఇదివర కెట్లో యట్లే.

గీ. భాండములునిండెనాదుఃఖ బాష్పములకుఁ
గా లెనిండులునిట్టూర్పు గములచేత
నిదియెనే నేర్చుకొన్నట్టి చదువు మోహ
పాఠశాలనుగడకేమి ఫలమొ గాని.

సరో-సానందా? నిన్ను మోహించియున్నాళ్ళాశ్రయించిన యానందుని కిదియేనాఫలితము ? ఇంతకన్న గొప్పవాని నెవరినయినవరించితివా యేమి?

సానం-ఇంకెవరిని- మిమ్ములనే?

సరో-నన్ను వరించితివా?

సానం-అవును.

సరో-నేనునిన్నుఁగోరలేదే? నాకెందుకు?

సానం-ఇప్పుడుకోరవచ్చును. కాలదోషముపట్టలేదు.

సరో-ఏకారణముచేతనైన నేను నిన్నుఁబెండ్లియాడుటకు వీలులేకున్నచో నానందుని పెండ్లియాడెదవా?

సానం-అంతవీలులేకున్న నట్టులే చేసెదను. కారణము చెప్పుఁడు.

ఆనం-పరమసంతోషము. ఓయయ్యా! త్వరఁగాఁజెప్పుఁడు.

సరో-సానందా! నీకారణముతృప్తిగానున్న నంగీకరింతువుగాని దానిని

రేపుచెప్పెదను. నీవన్న మాటకు బద్ధురాలవుకమ్ము రేపునీపెండ్లి కూడనిచట నేజరుగును.

సానం-నాపెండ్లికిప్పుడింతతొందరయేమి?

సరో-రేపుమంచిముహూర్తము. మన ప్రభాకరసరోజినులకును గమలినీ కలహంసులకునుగూడ గీతివర్మమహారాజుగారి సముఖమునఁ బెండ్లిజరుగును. కావున నీవుసిద్ధముగానుండుము.

సానం-మంచిదియట్టులే.

సరో-(రహస్యముగా నానందునితో) రేపుపెండ్లికొడుకువై సిద్ధముగా నుండుము. (ప్రకాశముగా) ఇఁకమీరుబోవచ్చును.

సానం-
ఆనం- } చిత్తము (అని పోవుచున్నారు).

సరో-ప్రభాకరా! మనమునుఁబోవుదము రమ్ము.

(అని ప్రభాకరునితోనిష్క్రమించుచున్నది).

రంగము 2 - అరణ్యాంతరలి సరోజినీగృహము.

(కమలిని ప్రవేశించుచున్నది).

కమ.(తనలో) అన్నా! మన్మథమాయ! మేమిరువురమును నీవనముఁజేరి నది వివాహములనిమిత్తమా! దైవికముగా నేనాకలహంసునిఁ గాంచినప్పటినుండియు నాకాతనిపైమోహమంకురించి మనన్సు నకువికారము కలిగించెను. మా చెల్లెలుసరోజిని ప్రభాకరునిమో హించినట్లెనేనుఁగలహంసుని మోహించితిని. ఆతఁడును ప్రభాకరు నితోఁబాటు భాగ్యవంతుఁడేగదా! వెనుకటివలెగాక యిప్పుడు సజ్జనుఁడయ్యెనుగదా! శౌర్యమునకా చూచుకొందము. రూప మునఁజక్కనివాఁడే. మఱియు,

గీ. అక్కచెల్లెండ్రమిరువుర ♦ మొక్కమొగిని
నన్నదమ్ములఁబెండ్లాడ ♦ నబ్బెమాకుఁ
బరమసంతోషమయ్యె నే ♦ ర్పాటువలనఁ
గలిసియుందుము పెండ్లైన ♦ గానిమేము.

(అంతసరోజిని ప్రవేశించుచున్నది).

సరో-అక్కా! కమలినీ! నీముఖమిప్పుడు మిక్కిలి వికాసముగనున్న దే?

కమ-(నవ్వుచు) అట్టులా! నీదిలేదో? ఎక్కడకుఁబోయితివి? ఏమివిశే షములు?

సరో.(సంతోషముతో) శుభములపయి శుభములు దొరలుచున్నవి.

కమ-ఎట్లు ?

సరో-నీకుఁదెలియదా? మనకిరువురకును రేపె ప్రభాకరకలహంసులతోఁ బెండ్లిజరుగును.

కమ-(వికాసముతో) రేపేనా?

సరో-రేపే- సర్వమునాయత్తమయిన్నది. నీవుశృంగారించుకొని సిద్ధము గానుండుము.

కమ-(సంతోషముతో) సోదరీ? రేపునీవురుషవేషమువార్చి నాసరో జినివయ్యెదవా?

గీ. ఎంతగ్రంథంబునడపితి ♦ వీయపూర్వ
వేషమువనీవుదీనిని ♦ విడిచియింక
నైజకాంతాకృతినినాస ♦ రోజినివిగ
మాతెదవుగాదె రేపుక ♦ న్పండువుగను.

సరో-నీకుసంతోషమయిననాకుఁజాలును. ఇంతవరకును నేనుప్రభాకరుని కి మగవానినను నమ్మకముకలిగించితిని. మఱియునేనుమాంత్రికుఁ డననియు నామంత్రబలముచేత సరోజినిని రేపటియుదయమునకుఁ దీసుకొనివచ్చెదననియు నమ్మించివచ్చితిని.

కమ-నీవెంతకయినఁదగుదువు.

సరో-రేపుమనతోఁగూడ నానందసానందలకుఁగూడఁబెండ్లి.

కమ.పోనీపాపము-చాలసంతోషము.

సరో-అన్నిటికన్న సంతోషమిా పెండ్లిండ్లుమూఁడును మాతండ్రిగారి సమ క్షమునజరగును. హాతండ్రీ!

గీ. నిన్నుఁ జూచునదృష్టంబు నేటికబ్బె
దైవకృపచేతఁ; బండెమా తపములన్ని
వనమునందున్నఁగాని భవత్సమక్ష
మందె శుభములు జరగు భాగ్యంబు కలిగె.

కమ-సోదరీ! నిజమే. రేపు మనకు మహాభ్యుదయము సుమా. కాని నాన్న నుఁజూచిన మనకు సిగ్గగునేమో.

సరో-నీవన్నది నిజమే. అయిన నేమి చేయవచ్చును. తరువాత నాయనకుఁ గూడ సంతోషము తప్పక కలుగునుఁగద. ఇఁక మనము చేయవలసిన పనులు చాలనున్నవి. పోదము రమ్ము.

(అని కమలినితో నిష్క్రమించుచున్నది).

రంగము 3 - ఇంకొక యరణ్యభాగము.

[కీర్తివర్మ, సూక్ష్మబుద్ధి సులోచనుఁడు మొదలగు వారును ప్రభాకరకలహంసులును ప్రవేశించుచున్నారు].

కీర్తి-ప్రభాకరా!

చ. పురుషుఁ డెవండొ నాదుహిత ముద్దులగుమ్మ సరోజినిన్ శుభ
త్వరముగ నేఁడె చేయునని పల్కితివానుడు లెల్ల నాకున
చ్చెరువు ఘటింపఁ జేసెనది చెల్లునె సత్యమె యంచు నో ప్రభా
కర! మఱి నాకు సందియము గల్గె సరోజిని యెట్లు వచ్చెడిన్?

ప్రభా—దేవా!

గీ. అతని యుక్తుల కేనెదు రాడలేమి
నమ్మె నప్పటికిని నామనంబు గూడఁ
బిదప సందేహభయములు వెనుకొనంగ
నిప్పుడు నిరాశఁ బొందు నా హృదయమరయ.

సూక్ష్మ-ప్రభో! నిజముగా నాతఁడు మంత్రవేత్తయే యయినఁ దప్పక సరోజినిని దెచ్చును.

కీర్తి-అన్నా! సరోజిని యేమి! వచ్చుటయేమి? అంత భాగ్యమీ కన్నులకేనా?

గీ. స్వప్నమున నిన్న నా ముద్దు ♦ పట్టిఁ జూచి
సంతసించితి నంతయే ♦ సంతసంబు
నా భవంబున కింక న ♦ న్యాయముగను
నిట్టి పేరాసఁ బొందంగ ♦ నేలమనకు!

ప్రభా-దేవా! కొంచెము నిదానింతము. ఆతఁడు తీసుకొని రాకున్నచో మీపుత్రిక యీభూలోకమున జీవించియుండిన,

క. వనజాక్షుఫాలనేత్రులు
పెనురోషతనద్దమైన ♦ విజయుం బోలెన్
ఘనబాహుబలము నెరపుచుఁ
గొని తెత్తును మీ యనుంగుఁ ♦ గూతును చటులున్.

కీర్తి-సంతోషము.

(అంతఁ బురుషవేషముతో సరోజినియు నానంద సానందలునుఁ ప్రవేశించుచున్నారు).

సరో-చ. చనిచని మంత్రపాటవవ ♦ శంబున సూక్ష్మశరీర భారినై
యనిలజుఁడా మహీజనటు ♦ లారసి కానలనో ప్రభాకరా!
యనిపలవించు దానిజన ♦ కా! నను బ్రోవ నె కీర్తివర్మ! యం
చును విలపించు దానినటుఁ ♦ జూచి సరోజినిఁ దెచ్చితింగదా!

(అని కీర్తివర్మ దగ్గఱకుఁ బోయి) మహారాజా! నమస్కారము. (అని మ్రొక్కుచున్నాఁడు).

కీర్తి-చిరాయురస్తు- ప్రభాకరా? ఈతఁడేనా నీవు చెప్పిన పురుషుఁడు. సరోజినినిఁ దెచ్చితిననుచున్నాఁడే.

గీ. కర్ణపర్వంబు నర్చసం ♦ పూర్ణ దక్షుఁ
డీ మహామాంత్రికుఁడు వంద ♦ నీయుఁ డయ్యె
యేమొ యనుకొంటినేఁ దొల్త ♦ నెట్టి పుట్టు
నేమి పాము న్నదో మన ♦ కెట్లు తెలియు.

ఓయయ్యా? విశ్రమింపుఁడు. నాసరోజిని యెక్కడనున్నది. నామనస్సున సంతోషము పొంగుచున్నది.

సరో-దేవా ? ఇచ్చటసమీపముననేయున్నది .ఇట్టిసమయమున మీకు
సంతోషముపొంగుటంత యాశ్చర్యముకాదు.

గీ. ఆమెఁజూడంగమీకెంత ♦ హర్షదంబొ
యంతకినుమడిగల్గెను ♦ నాకొకచట
నావృతనదూడఁజూడంగ ♦ నాత్రపడెడు
కరణినదితల్లిఁజేరంగ ♦ గంతులిడదె?

కీర్తి-సత్యమువచించినావు.

సరో-మన్నింతురేని నాదొక్కమనవిగలదు.

కీర్తి-సెలవిమ్ము.

సరో-గీ. ఆసరోజినిఁదెచ్చిమీ ♦ కప్పగింప
భార్యగానిత్తురేయాప్ర ♦ భాకరునకు?

కీర్తి-ఆమెఁగనుపుణ్యమాతృల ♦ కబ్బునేని
నేనుఁద్రికరణశుద్ధిగా ♦ నిచ్చువాఁడ.

సరో-దీనికిఁదప్పఁగూడదు. ఓప్రభాకరా?

గీ. ఆసరోజినిఁదెచ్చినీ ♦ కప్పగింపఁ
బ్రాణములతోడుగాఁగఁజే ♦ పట్టఁగలవె?

ప్రభా- అంతభాగ్యంబునాకిఁట ♦ నమరునేనిఁ
దరుణినాప్రాణమంచునీ ♦ వెలుఁగవ్రుక్క.

సరో-మంచిది. సానందా!

గీ. నాకునిష్టంబుగల్గిన ♦ నన్నుఁబెండ్లి
యాడెదవుగాదె సంతోష ♦ మలవడంగ

సానం-నిశ్చయముగా.

సరో- కాకయుండిననానందుఁ ♦ జేకొనంగ
సంతసముగాదెనీకుని ♦ స్సంశయముగ.

సానం-ఇంక వేఱుగతియేమి?

సరో-మంచిది. ఆనందా? నీకామెనుఁ బెండ్లియాడుటకిష్టమేగదా?

ఆనం-సరిసరి. ఒకవేళమృత్యుదేవతనాకొఱకయి వేచియున్నను నీమెను బెండ్లాడి మరి పోవలయుననియున్నది.

సరో-సంతోషము. ఓమహానుభావులారా! సానందా? మీరందరు మీ రన్నమాటలఁ బ్రమాణవచనంబులుగా భావించిసిద్ధముగానుండుఁడు. మీసందేహములన్నియుఁ దీర్చుటకయి నేనిదెపోవుచున్నాను. (అనిపోవుచున్నది).

కీర్తి-ప్రభాకరా? ఏమియీపురుషునిమహిమానుభావములు? అయినను.

గీ. ఆతనినిఁగాంచినప్పుడా ♦ స్యంబునందు
నాసరోజినిముఖలక్ష ♦ ణములఁగంటి
నేమిచిత్రంబొగానిమ ♦ దీయహృదయ
భూమియీపిన్నసఖిఁ ♦ బొదలుచుండె.

ప్రభా—దేవా?

ఉ. ఈలలితాస్యనిన్ దొలుత ♦ నేనడవిన్ గనినప్డెమోమునన్
గ్రాలెడులక్షణంబులను ♦ గాంచిసరోజినియన్న యంచుధీ
శాలియటంచునెంచితిని ♦ జంబుగ; దా, వనవాసినంచునీ
బాలుఁడునొక్కపల్కుఁగన ♦ బద్ధముకాదని నమ్మితిన్ మదిన్.

అంతియగాక తనపినతండ్రి గొప్పమాంత్రికుఁడనియు దాను దనయక్కతో బహుకాలమునుండి యీవనమందు వసించుచుంటిననియుఁ జెప్పుటచే నమ్మితిని.

కల-తమ్ముఁడా? వారిరువురు కమలినీ సరోజినులవలెనున్నారని నేనుఁ జెప్పియుండలేదా? కమలిని గొల్లపడఁతియంటివే.

ప్రభా-ఆపురుషవేషధారినన్నట్లు నమ్మించినాఁడు

(అంతసరోజినీకమలినులు తమనిజాకృతులతోఁ బ్రవేశించుచున్నారు).

కీర్తి-(ఆశ్చర్యముతోఁ దనయాసనమునుండిలేచి) ఆహా? యేమి యీ మాయాప్రపంచము. అదిగో నాపుణ్యధనము. సరోజినియదిగో? కమలినియదిగో? నేఁడుగదా నాకుసుదినము.

సీ. ప్రాగ్జన్మకృతకర్మ ♦ పరిపాకపుణ్యాసు
ధాంబుధిజనితక ♦ ల్పాగమనఁగ
సత్కులీనసుధాబ్ధి ♦ జనితసంపత్కళా
లాలిత శ్రీమహా ♦ లక్ష్మియనఁగ
నలఘుతరాభీల ♦ యాతనాగాఢాంధ
కారహరణదీప ♦ కళికయనఁగ
వనవాసకృతమహా ♦ ఘనమామకవినీత
పరమేశనుతితపః ♦ ఫలమనంగ

గీ. నంబుదోద్గతశంపాస ♦ రంబనంగఁ
గట్టెదుటఁ గాలుచున్నది ♦ కలితచలిత
నలలితామోదవిశదభా ♦ స్వరసురూప
వైఖరిని నా సరోజినీ ♦ భాగ్యమిచట.

(అనిసరోజినిఁజేరి) మద్వంశాబ్ధిరత్నమా! సరోజనీ! హా నాతల్లీ? యె న్నాళ్ళకుఁగనఁబడితివి? నేనునీకుజ్ఞాపకముంటినా? అమ్మా? నిన్నొక్క సారి స్పృశింపనిమ్ము (అని తనదక్షిణహస్తముతో నామెవీపు నిమురుచు).

గీ. నీతనుస్పర్శనసుఖమున ♦ నెమ్మినాదు
హృదయదుఃఖాగ్ని చల్లారె ♦ నింతవరకు
మరలఁగాంచితిమత్పుణ్య ♦ మహిమవలన
నిన్ను మృతజీవతుల్యగా ♦ నెన్ను దాని.

సరో-(పాదములకు మొక్కుచు) మీయుత్సంగతలము వీడినదనుకఁ బె
క్కుకష్టములఁబడితిని.

గీ. నన్ను మీకెడఁబాపుచు ♦ నాపితృవ్యుఁ
డవలఁ జెఱసాలఁ బెట్టినాఁ ♦ డకట; కుంద
కుజమునజనించుసుమమునుఁ ♦ గోసియవల
వేనలినిఁ గుచ్చియాలయించు ♦ చానవ్రాలె.

ఆవలనన్ను రాజద్రోహురాలగాభావించి దేశబహిష్కరణమొన
ర్చె. నాప్రాణమగు నీకమలిని నన్నువీడలేక తోడునీడయయ్యె. తరువా
తసంగతి నెమ్మదిమీాద మనవిచేసెదను.

కీర్తి-కల్యాణమస్తు. కమలినీ? నాకన్నకూతుసరోజినికంటె నీవేమెక్కు-డుదానవుసుమా. (అనిచేరఁదీసి).

గీ. తోడునీడగనీవునుఁ ♦ గూడనుంట
బొందిలోనిల్చెజీవమీ ♦ సుందరికినిఁ
గాకయుండిననేనెట్లు ♦ గాంతునీమెఁ
గానీవెక్కుడాత్మజ ♦ కన్న నాకు.

కమ-(వందనముఁజేయుచు) తండ్రీ? యిందులో నెక్కువతక్కువలేమియు న్నవి. మేమిద్దరమునుమీకుఁ బుత్రికలమే.

కీర్తి-కల్యాణమస్తు- సరోజినీ నిన్నుఁగొనివచ్చినయామహాపురుషుఁడెట నున్నాఁడు. ఆతఁడురాలేదే?

సరో-(శిరమువంచుచున్నది).

కీర్తి-(సంశయముతో) అదియేమి?

కమ-నాయనా? క్షమింతురేని మనవిచేసెద.

కీర్తి-అమ్మలారా? క్షమించుటకు మీరొనరించినయపరాధమేమి?

కమ-చ. అమలయశఃప్రకాశ! వినుఁ ♦ డయ్య! సరోజినిదేశకాలపా
త్రముగఁబురంబువీడుతరిఁ ♦ దాల్చెనుఁబూరుషవేషమట్టులన్
గమలినిపేరుమానియిటుఁ ♦ గాంచితిఁబుష్కరిణీసమాఖ్యనే
నిమ్మముఁగనట్టిమావయిన ♦ నేరములన్ క్షమియించికావరే?

కీర్తి-(సంతోషముతో) ఆహా ! సరోజినీ ! యెంతశ్లాఘ్యమయినపని చేసితివి.

మ. అనుమానించితినిన్నుఁజూడఁగనెక ♦ న్యారత్నమా?ముందెవ్యా
వనమందున్నికటంబునన్ మెలఁగుని ♦ ర్భాగ్యుండునీతండ్రినిన్
గనులారంగనసిగ్గుచెందితె?మహా ♦ కష్టంబులంబొందితో
యనుగుంగూతుర!నిన్నుఁగూర్చియిఁకనే ♦ మందున్ విధిన్నిర్దయున్.

ప్రభా-(తనలో) ఆహా? సరోజిని నన్ను మోసపుచ్చెనే ? ఈమెయెంత చమత్కారిణి? మాయన్నవచించినదిసత్యమే. మోహాంధతచేఁగని పెట్టలేకపోయితిని.

చ. పురుషుఁడటంచు నమ్మితిని ♦ బుద్ధి చలించె సరోజినీసతీ
గురుతరయుక్తివాక్యముల ♦ కుఁ బదులాడఁగ లేమి నక్కటా
పరువము వీడి బేలనయి ♦ పల్కినపల్కులకింక మీఁద సుం
దరి యొకసక్కముల్ నెఱప ♦ నాకుదిచిన్నతనంబుఁ బొందదే?

సరో-(సిగ్గుతో) నేనుఁ జేసిన యపరాధముల కన్నింటికి నేని దే యొక్క మ్రొ
క్కుగా మ్రొక్కుచున్న దాన.

కీర్తి-నీవు చేసిన యపరాధమేమియును లేదు. అంతియగాక యీ పురుష
వేషమున నిష్కల్మషముగా నీసతీత్వము కాపాడుకొంటివి.

(అంతఁ దెరలోఁ బలుఁగలకలము)·

చ. సురుచిరమూర్తి? శుభ్రగుణ ♦ శోభిత? యోఘనకీర్తివర్త? యిం
దిరలు సరోజినీకమలి ♦ నీతరుణీమణులారయఁ బ్రభా
కరకలహంసులాహారిని ♦ కాశులు వారికి వారి నిచ్చి సు
స్థిరతర రాజ్యసంపదలఁ ♦ జెందెద వింద్రదక్కృపాకటాక్షతన్.

మేము శ్వేనీదేవతలము· మమ్ము దేవేంద్రుఁడు పనుపఁగా నిఁటవచ్చినార
ము. నీకు శుభమగుఁగాక. మేము పోవుచున్నాము.

కీర్తి-ఓహో? మహేంద్రుఁడు నన్ననుగ్రహించినాఁడా? వారి ప్రసాదమ
లంఘ్యనీయమై లభించును· ఓయశ్వేనీదేవతలారా? నమస్కార
ము. దేవేంద్రాజ్ఞా ప్రకారమీకన్యామణులకు వివాహము చేసె
దను· సరోజినీకమలినులారా? మిమ్మిరువురను నా ప్రభాకరకల
హంసులకు వరుసగా నిచ్చి యిఁటవివాహ మొనర్చెద.

సరో,
కమ, } మీ యనుగ్రహమే మా ప్రసాదము.

కీర్తి--సానందా! ఇఁక నీవు తప్పక యానందునిఁ బెండ్లియాడవలసినదే.

సానం—చిత్తము.

కీర్తి—అట్లయిన సరియే. మీ రిఁక జాగు చేయక మీ కేర్పఱుపఁబడిన వివా
హ వేదికలపై గూర్చుండుఁడు· ప్రభాకర కలహంసులారా! మీరు
గూడ నట్లు సేయుఁడు·

(వధూవరులందఱు నట్లు జేయుచున్నారు).

కీర్తి—(తనలోవిచారముతో)

చం. ఘనతరరాజ్యసంపదలఁ ♦ గ్రాలి మహోన్నతవృత్తినుండు నే
ననుఁగుఁగుమారికిన్ గడకు ♦ నందముచందము లేక బీదయౌ
జనునిబలెన్ మహోత్సవము ♦ సర్వముశూన్యము సేసియక్కటా!
వనమునమాఱుమూలనువి ♦ వాహముఁజేసెదఁగాలవక్రతన్.

ఇఁకవగచిన ఫలమేమి? వధూవరులు గాఢానురాగబద్ధులై సంతోషముఖులై విలసిల్లుచున్నారుగదా. మనము విచారింపఁగూడదు. (ప్రకాశముగా) సూక్ష్మబుద్ధీ! నీవునాతో వెనుక సామగానము వచ్చునంటివి గదా? ఇఁట నీవే వృద్ధబ్రాహ్మణుఁడవు వేదికలకడకుఁబోయి వైదిక కర్మము నెఱపుము.

సూక్ష్మ—చిత్తము (అనిపోయి యట్టులనేచేసి) దేవా! సర్వముసంపూర్తి యయినది. ఇఁకవారు తలఁబ్రాలు పోసుకొనవచ్చును. మీ రాశీర్వదింపవచ్చును.

కీర్తి—సంతోషము. రాజచిహ్నములేవియు లేకపోయిననుఁదండులాభావమైన యీఘోరారణ్యమునందుఁ దలఁబ్రాలుగా మంచిముత్యములు మాత్రములభించినవి. మీరాముక్తాఫలములఁ దలఁబ్రాలుగాఁ జేసికొనుఁడు. (అట్లుచేయఁగాఁ జూచియానందించి) నేనిప్పుడపారానంద పారావారనిర్మగ్నుఁడనైతిని.

గీ. వధువుమీకీర్తియిట్టులె ♦ పరిఢవిల్లు
ననెడుగతివరుపైని ము ♦ త్యములఁబోయు
వరుఁడునీవిట్టిసుతులనుఁ ♦ బడసెదంచుఁ
బలుకుగతిము త్తెపున్ సేసఁ ♦ బ్రాలుజల్లు.

ఇఁకఁజాలును. వధూవరులందఱు మాకందఱకు వేర్వేఱుగ నమస్కరింపుఁడు. (వధూవరు లట్లుజేయుచున్నారు.)

కీర్తి—(దంపతులను స్పృశించుచు.)

కం. చిరకాలమిట్టులవధూ
వరులయి శాశ్వతసుకీర్తి ♦ వరలుచు శోభా
కరులయి సంతానంబునఁ
గరమరుదుగఁగాంచుఁడీ సు ♦ ఖంబున మనుఁడీ!

(అని సరోజినీ ప్రభాకరులను గమలినీ కలహంసులను దీవించి) సానందానందులుగూడఁ జిరకాలముజీవించి పుత్రపౌత్రాభివృద్ధి గనెదరుగాక (యని యాశీర్వదించుచున్నాఁడు.)

సూత్ర—(నమస్కారములనందుకొని)

గీ. పెద్దకాలంబుజీవించి ♦ పిన్నపెద్ద
తనములారసియనురాగ ♦ వనధిమునిఁగి
కలిసిమెలఁగుచుసంతాన ♦ ఫలములంది
మమ్ముబోటులదయఁబ్రోచి ♦ మనెడుఁగాత.

(అనియాశీర్వదించుచున్నాఁడు.)

సులో—(వందనములఁగొని) శశ్వత్సౌభాగ్యమస్తు సుపుత్రావాప్తిరస్తు.
(అనిదీవించుచున్నాఁడు.)

కీర్తి—కమలినీ సరోజినులారా! మీకిట్లు ఘోరారణ్యమున వివాహము జేయవలసి వచ్చినందులకు నేనే పరితపించుచున్నాను. మనదినములు బాగుండిన స్వల్పకాలములోనే సౌఖ్యములనుభవింతురుగాక.

(అంతఁగళానిధి ప్రవేశించుచున్నాఁడు).

కళా—కీర్తివర్మ మహారాజా! నమస్కారము.

కీర్తి—(సంభ్రమముతో) అయ్యా! మీరెవరు.

కళా—దేవా!

గీ. కీలి తేజంబుచేనొప్పి ♦ కీర్తిశేషుఁ
డైనధృతకీర్తిపుత్రుఁడ ♦ నయ్య నేను
నాదుపేరుకళానిధి ♦ మోదమయ్యె
నేభవద్దర్శనఫలంబు ♦ నిపుడుగనుట.

కీర్తి—ఓహో! నీవుధృతకీర్తిద్వితీయపుత్రుఁడవా! నీకుస్వాగతము. నాయనా! మంచిసమయమునకు వచ్చితివి. (అనిప్రభాకర కలహంసులనుజూపి) వీరి నిర్వురనెఱుఁగుదువా?

కళా—(పరికించిచూచి సంతోషముతో అయ్యా యిప్పుడుగుఱుతు పట్టుచున్నాను.

గీ. అతఁడు నాయన్న కలహంసుఁ ♦ డతఁడునాదు
తమ్ముఁడు ప్రభాకరాభిఖ్యుఁ ♦ దనరువాఁడు
భవముపావనమయ్యెనీ ♦ వనమునందు
నన్నదమ్ములఁజూచు భా ♦ గ్యంబువలన.

(అనిసోదరుల నాలింగనము చేసుకొనుచున్నాఁడు.)

కీర్తి—నీభాగ్యమంతయేకాదు. నాముద్దుకూతు సరోజినిని మీతమ్ముఁడు ప్రభాకరునికిని ధనవర్మకూతురు కమలినిని మీయన్న కలహంసునికినిచ్చి యిప్పుడే వివాహము చేసితిని. అట్టిశుభ సమయమున నీవు రాఁదటస్థించినది.

కళా— పరమసంతోషము. (నవ్వుచు) మేమిప్పుడు రాజబంధువులమైతిమి

ప్రభా—అన్నయ్యా! కళానిధీ! నీక్షేమముదెలియక పెక్కుసంవత్సరములు విచారించితిని. ఇన్నాళ్లకు నీదర్శనమిచ్చి యానందాబ్ధిలో నోలలాడించితివి.

కళా—విద్యా వ్యాసంగమున వారణాసిలో నివసించుచుంటిని. ఈ నాటికి మనమొండొరులఁ జూడవలసియున్నది.

కల—కళానిధీ! నీక్షేమవార్త తెలియక చాలమనస్తాపముఁ జెందితిని. నేటికి నిన్నుఁ గన్నులారఁజూచి యానందించుచున్నాను.

కళా—అగ్రజా! మిమ్ముఁజూడ నాకుసంతోషముగానున్నది.

కీర్తి—కళానిధీ! యిప్పుడిట కేలవచ్చితివి?

కళా—దేవరతో నొకశుభవార్తని వేదింపవచ్చితిని.

కీర్తి—నాతోడనా? ఏమిదో చెప్పుము.

కళా...దేవా! తమదర్శనముగోరి ధనవర్మప్రభుని వనమునకు వచ్చి యున్నాఁడు.

కీర్తి...(ఉలికిపడి) ఏమీ! ధనవర్మా! ఇక్కడకా! నన్నుఁజూచుటకా! పొరపడుచున్నావు. చూచుటకుఁగాదు చంపుటకుఁగాఁబోలు.

కళా.-హరిహరీ అట్టితంత్రమునకు నేనుఁబూనుకొనుదునా?

కీర్తి-నీవుపూనుకొనెదవని నాయుద్దేశము కాదు.

గీ. వల్కలాజినములఁ దాల్చి • వనమునందుఁ
గందమూలఫలంబులె • విందుగాఁగ
నెనఁగునేనేడ! దర్శనం • బేడ! తనకుఁ
బ్రాభవప్రాపేతునకుధన • వర్మకిచట.

దీనిలో నేదియోమాయయున్నది ఆతనిమాటలు విశ్వాసార్హము లుగావు.

కళా-పితృసమానా! కాదు. ఆతనికిఁ బశ్చాత్తాపమంకురించివచ్చినాఁడు. నామనవి వినుఁడు.

కీర్తి-పోనీ! చెప్పుము. వినుటవలనఁదప్పేమి?

కళా-మహాశూరులును సజ్జనులును దినదినమును నీమహారణ్యమునకు భవద్దర్శనార్థము వచ్చుటవినుచున్నాఁడు.

కీర్తి-అయిననేమి? దానివలన నాతని కేమిభయము?

కళా-ఏలభయని దానముకాదు? వారందఱుమీతోఁగలసి యెక్కుడ్మడిగ దండెత్తుదురని భయముతోఁచినట్లున్నది. పిదపఁ బౌరులందఱు గూడ నాతనిచే రాజద్రోహులనిపించుకొనిరి.

కీర్తి-వానిపైదండెత్తుట కావంతయైన నాకభిప్రాయము లేదు. నీవా మాటగట్టిగాఁ జెప్పవచ్చును. పౌరులందఱు రాజద్రోహులు లేనా? అయ్యో! యెంతమాటవింటిని?

గీ. ద్రోహిరాజౌచుఁబ్రబలంగ • దొడ్డప్రజలు
వానికిని ద్రోహులట్లుగ • నప్పటకుండ్రె?

తి_క్తమయిజిహ్వాయుండంగఁదీయఫలము
లునురుచికిఁడి_క్తమయిదాని ♦ కొనరలేదె?

కళా-మఱియు నాతనికుమాతెఱ కమలిని వెడలిపోయినందుకుఁగూడ
నాతఁడు చాలఖిన్నుఁడయియున్నాఁడు.

కీర్తి-అదినిజమే కావచ్చునుగాని యామెయిచట సురక్షితముగా ను
న్నదనియు వివాహముగూడ నయ్యెననియు నీవుచెప్పవచ్చును.
నాపరోజినిని వెడలఁగొట్టినందుల కాతనికేమియు విచారములే
దుగద?

కళా-అదియును బెద్దవిచారము కలిగించినది. ఇపుడున్నియు నాలోచిం
చుకొనియే మీరాజ్యము మీకొసంగి మీచాటుననిఁక జీవింపఁ
దలఁచుకొనియె. యీసందేశమెవ్వరిచేఁ బంపినను దాము విశ్వ
సింపరని క్రొత్తవాఁడనగు నన్నుఁబిలిపించి నాతోఁగూడవచ్చి
తమముఖారవిందముఁజూడలేక యిచ్చటి కనతిదూరంబుననేయు
న్నాఁడు. సెలవయినఁగొనివచ్చెదను.

కీర్తి-(తనలో) అశ్వినీదేవతలు నారాజ్యము నాకులభించునని యింత
కుఁబూర్వమే యశరీరవాణులయి ప్రసాదించిరిగదా! వారివా
గ్దానప్రకారమాధనవర్మనుఁ బ్రేరేపించి పశ్చాత్తాపము గలిగిం
చియుందురు. అట్లుగాక ధనవర్మయొకవేళ కృత్రిమబుద్ధితో వ
చ్చినను భయములేదు. నాకుఁదోడు ప్రభాకరుఁడున్నాఁడుగదా.
(ప్రకాశముగా) కళానిధీ!

గీ. పరమశాత్రవుఁడయినను ♦ శరణమడుగ
దొరకినాఁడని బాధింప ♦ దొడ్డగుణమె?
మంచిమాటలఁబంపన ♦ మ్మతముగాని
కానమాట్లాడెడను దెమ్ము ♦ వానినిటకు.

కళా-చిత్తము సత్పురుషులకు మరియొకలాగెలతోఁచును యిదెపోయి
కొనివచ్చెద. (అనిపోవుచున్నాఁడు).

కీర్తి-ప్రభాకరా! వింటివా యీయాశ్చర్యము. ధనవర్మకు మనఃపూ
ర్వకముగాఁగలిగెనో లేక మాయోపేతమయినచర్యయో.

ప్రభా-రెండవదియేయని సందేహము.

కీర్తి-ఎందులకయినమంచిది. ఆతఁడువచ్చు నీలోపల నీకృపాణమును నొఱసిదీయుంచుకొని నాప్రక్కను నిలువఁబడియుండుము అమ్మలారా! మీరిరువురా చెట్లచాటునకుఁబొండు. అవసరమయిన చోఁ బిలిపించెదను.

ప్రభా-చిత్తము.

సరో-చిత్తము.

కమ-అట్లుచేసెదను. (తనలో) అయ్యో? మాతండ్రిధనవర్మ దయ్యమువలె వనములకుఁగూడవచ్చి వెంబడించుచున్నాఁడే. (అని తెల్లబోవుచున్నది).

(అంతట ధనవర్మతోఁగళానిధి ప్రవేశించుచున్నాఁడు).

ధన-(మేలిమునుఁగుతోఁదలవాల్చి) భాతృవరా? కీర్తివర్మప్రభో? నేను జేసిన మహాపాతకములన్నింటిని క్షమించి నన్నాదరింపఁగోరి నేనిదెయొక్కమ్రొక్కుగా మ్రొక్కుచున్నాఁడను. క్షమించితివనువరకు మీపాదపద్మములువదలను.

(అనిపాదద్వయముపైఁబడి పట్టుకొనుచున్నాఁడు).

కీర్తి-(ధనవర్మనుస్పృశించి) తమ్ముడా? లెమ్ము.

ఉ. తప్పొటుచేసినాఁడవు వృ ♦ థా వెతఁగుందఁగ నేలతమ్ముఁడా?
యుప్పగిదిన్ ధరాతలము ♦ నంతయునీవుగొనంగ శ్రేయమే
యిప్పుడు నాకుఁగల్గెఁగను ♦ మీవనమందుననిష్టదైవమున్
ముప్పొఁదొలంగఁ జేయుఁదప ♦ మున్ బొనరించుచుహాయినుండెదన్.

ధన-పితృసమానా? నేను జేసిననేరము లినుకపాతరలు. సజ్జనులు మరియొకలాగున నెట్లుపలుకుదురు?

కీర్తి-అయిన నన్నిపుడేమిచేయుమందువు? లెమ్ము.

ధన-(లేవకయే) చిత్తగింపుఁడు.

చ. పరమకిరాతకుండబహు ♦ పాపిఁగృతఘ్నుఁడ మూఢుఁడన్ సహో
దరవనపావకుండనతి ♦ దారుణకర్ముఁడనయిననేనుఁగా

వరమునఁ జేసినట్టిపలు ♦ పాపములన్ క్షమియించి రాజ్యపం
జరమును మీభుజంబులనుఁ ♦ జయ్యన దాల్చియనుగ్రహింపరే.

కీర్తి-(నవ్వుచు) తమ్ముఁడా! నాకా రాజ్యము? బాగున్నది.

గీ. వయసు ముదిరెను; రాజ్యంబు ♦ వదలి పోఁడఁ
దమ్మునకు నీకు; హాయిగాఁ ♦ దపము సలుపు
వాంఛ మయి యున్నవాఁడ నీ ♦ వనము నందు
నేల రాజ్యంబు ధనమదం ♦ బేల నాకు?

ధన-అట్టులయిన మీపాదములు వదలను.

గీ. రాజు నని పిల్చుకొనుట ధ ♦ ర్మంబుగాదు
ప్రజలు రంజింపరేనియు ♦ భ్రాతృవర్య
మీరు ప్రభువౌచు నటనుండఁ ♦ గోరి ప్రజలు
తల్లడిల్లుచున్నారు ♦ తథ్యమింత.

కీర్తి-(తనలో) ఇఁక నేనేమి చేయుదును. యెంతచెప్పినను లేవకున్నాఁడు ప్రజలందఱు కోరుచుండఁగా నేనేల పోఁగూడదు. (ప్రకాశముగా) నీకోరిక తీర్చుటయే నాకు శ్రేయము. అప్పుడు పొమ్మంటివి పోయితిని. ఇప్పుడు రమ్మనుచున్నావు. వచ్చెదను. ఇఁక లెమ్ము.

ధన-ధన్యోస్మి (అని లేచుచున్నాఁడు).

కీర్తి-ధనవర్మా! కాలవశముచేతను కర్మవశముచేతనుఁ బ్రాణులు సుఖదుఃఖములకుఁ బాత్రులగుదురు. గాని ప్రజలు పాదానకారణులగుచుందురు. నావిషయమున నీవును నంతయే. ఎందఱు మహారాజులకిట్లు వనవాసము ప్రాపించె? తిరిగి వారు సుఖింపలేదా?

ఇదియంతయుఁ గాలమహిమ భ్రాతృపరస్పరానురాగమింకఁ బడయఁగలము. దుఃఖింపకుము. అనవరతము మనము దుఃఖములనే పొందుచుందుమా. భగవంతుఁడు లేఁడా చూడుము.

ఉత్పలమాలిక.

శ్రీలలనామనోహరుఁడ ♦ శేషవిశేషకృపాంతరంగుఁడు
ద్వేలమహాశ్రితావనుఁడ ♦ భీష్టముతీర్పకయున్నె భక్తజీ

వాళికి నెన్ని యేండ్లుగడు ♦ నాతిఁ నిఁగూల్చి తపింపఁ జేసినన్
గాలము రాక యున్న మన ♦ కార్యము లెట్లు ఫలీకృతంబులౌ
హాళి మెయిన్ మనోహరమ ♦ హావిభవాంచిత పుణ్యమూర్తిఁ ధీ
శాలినలావనీపతి, త్రి ♦ శంకసుతుండు రఘూద్వహుండు నే
వేళను దారపుత్రపితృ ♦ వీరులవీడక యుండియక్కటా
కాలవశంబు చేదమ సు ♦ ఖంబులఁ గోల్పడి కానకొక్కరై
యాలుబిడ్డలన్ బితల ♦ నాప్తుల నాశ్రితులన్ ద్యజించి పా
ల్గాలక సంచరింపరె? హ ♦ ళాహళిఁ గుందరె? యెట్టకేలకున్
గోళులమాన్పివారలనుఁ ♦ గూర్పఁడె చక్రధరుండు భక్తగో
పాలకుఁడాదిమూర్తిఁ దమ ♦ భార్యలతో హితబంధు పాళితోఁ
గాలము మంచిదై చనఁగఁ ♦ గల్గునయోచిత కార్యసిద్ధి; యా
లీలను నేటికబ్బెనవ ♦ లీలఁగ నీసుదినఁబు తమ్ముఁడా!
పోలినయట్టులున్నె మన ♦ బుద్ధులు? తమ్ముఁడు నన్నయట్టులే
వేళను వీడకుండదమవి ♦ వెఱ్ఱితలంపులఁబూని స్నేహక
ల్లోలతరంగ సంచయవి ♦ లోలమహాప్రమదాబ్ధి మున్గుచున్
దేలుచునున్న నీకటులు ♦ నీరసబుద్ధిజనింపఁ జేసెగా
కాలము; దానిమూలమునఁ ♦ గాదె ఘటించె బహుప్రయాసముల్
వ్యాళము వ్రాలెనన్గజచెఁ; బాపముపండె; మదీయసౌఖ్యముల్
దూరలె; నశించె రాజ్యగతి; ♦ తోడనె గల్గెవనప్రవాసమున్
జాలకయిద్దినాదుహిత, ♦ జారుసుమాంగి సరోజినీసతిన్
గూళతనానబందెనిడి ♦ గోడులఁ బెట్టినఁ దృప్తిలేకయా
భీలమృగాలవాలమగు ♦ పేరడవిన్ బడఁ జేసియస్రముల్
నేలఁ స్రవింపనాకమలి ♦ నీతరుణీమణితోడ రాఁగనా
పాలికిఁబంపెఁ; నిట్టిపలు ♦ బాములఁ బెట్టెను నీదుపేరిటన్
గాలము; దాని నేమనము ♦ కల్మషమంచుఁ దలంపఁగావలెన్
జాలుర! కాల! నీమహిమ ♦ చక్షువులం బడకుంటి కానినీ
మేలము సాగునెక్కొ! కడు ♦ మెత్తనికత్తిని నొక్కవ్రేటుమై
కాలునియిల్లు చేర్పనోకో! ♦ గాఢసుహృత్ప్రచలద్వియోగలీ

లాలితాత్మకుండవయి ♦ లబ్ధసుఖంబుల నీవుమాపఁగాఁ
జాలినసిష్టదైవికవ ♦ శంబునఁగంటిమి నేఁటికొండొరుల్
గ్రాలెను నేత్రకంజములు ♦ కర్ణపుటంబులు గ్రోలెమాధురీ
లాలితవాక్యపానకము ♦ లక్షణయుక్తివిమాశరీరముల్
వ్రాలెనునిండుఁగౌఁగిళుల ♦ భ్రాతృపరస్పర రాగ మొప్ప ; నిం
కేలత్వదీయదాష్ట్యము? ల ♦ యింపఁగఁ జేసి శుభంబులీయఁగాఁ
జాలుదు వేనిరమ్మటులఁ ♦ జాలకయుండినఁబొమ్ముమమ్మిటుల్
వైళమవీడుచుఙ్గదలి; ♦ భ్రాత! యమర్షము లేదునీపయిన్
మేలొనగూర్చినాఁడవు సు ♦ మీమమునందడిఁగానకంపుటన్
నీలలితాత్మజన్గమలి ♦ నిన్గలహంసునకున్ సరోజినిన్
ధీలలితప్రభాకరవి ♦ నీతునకున్ రహిం నిచ్చి పెండిలిన్
గేళినినీదినంబున నె ♦ నేనిఁటఁ జేసితి; నీవుహాపఁతన్
గ్రాలెదవంచు నెంచెద; వి ♦ కానమతిన్ గనుమింకవారినిన్
జాలము సేయకింకరభ ♦ సంబున రాజ్యముఁ జేరవచ్చుగో
పాలుఁడు ప్రేమమైమనలఁ ♦ బాలన సేయుత నెల్లకాలమున్.

సూక్ష్మబుద్ధీ? సరోజినీకమలినుల నిటు తెప్పింపుము.
సూక్ష్మ-చిత్తము (అనిపోయిమరలవారితోఁ బ్రవేశించుచున్నాఁడు).
ధన-సోదరవరా?

గీ. అతులహర్షాబ్ధినోలలా ♦ డితిని నేనుఁ
గన్యకలుమంచివరులనుఁ ♦ గాంచుటవిని
కటికివాఁడయినఁ జేయఁడు ♦ కన్నకూఁతు
నకును నేఁ జేసినట్టియ ♦ న్యాయమకట !

(నమస్కరించిన సరోజినీ కమలినులస్పృశించి) సుమంగళీభవ !

చ. కమలిని! యోసరోజిని! మొ ♦ గంబెటులెత్తెదమిమ్ముఁజూడ ? దు
స్సమయవశంబునన్ హృదయ ♦ జాడ్యముచేనలయించితిన్ మిమున్
విమలమతిప్రభావమున ♦ నెమ్మినిమీరువచించినట్టియా (పె)
యమృతవచస్సులన్నియును ♦ నప్పటికిన్ విషమయ్యెనక్కటా. !

గీ. అమ్మలార! మీర ♦ లంతఃపురంబందు
వ్రాసివిడిచినట్టి ♦ పద్యవర్ణ
ములునునొక్కటొక తె ♦ ములకులయి బాధించె
నమ్మనను క్షమింప ♦ రమ్మదయను.

కమ- } తండ్రీ? మాప్రారబ్ధకర్మమే మాకష్టములకుంగారణము. వి
సరో- } రు చింతింపవలదు.

ధన-(ప్రభాకరకలహంసులఁజేరి).

చ. పరుషతమీవచస్సంబులకుఁ ♦ బాటెల జేసినఁగాని యో ప్రభా
కరకలహంసులార? గుణ ♦ కాంతలఁగాంతలమీకుఁగూర్చి నే
నరుసను జెందఁజేసితిఁగ ♦ దా? యెట్లుతైననుమామనయ్యా? మే
దురగురుభావలీలమెయిఁ ♦ దోరపుభక్తినినాదరింపుఁడీ?

కల-చిత్తము. మాగ్రహచారవశంబున మీకట్టిబుద్ధిగలిగెను. మాపై
గృపయుంచుఁడు.

ప్రభా-ఓమామా! ధనవర్మ!

క. పంతంబున మాకనకం
బంతయుఁ జేకొనఁగ మీర ♦ లదిగనిన్యాయ
స్వాంతుఁడు భగవంతుఁడుమీ
కాంతాకనకములనిచ్చి ♦ కాచెనుమమ్ముర్.

మేమల్లురమయితిమి. ఇఁకమీపయిభక్తియుండితీరవలెను.

ధన-మహాశూరుఁడవుగనుక నెత్తిపొడిచితివి. తప్పులేదు. (కీర్తివర్మహి
తులవంకఁజూచి) మీకందఱకు నేనొనరించిన యెగ్గుమఱచి క్ష
మింపుఁడు.

నూత్న-మీరొనరించినవి యెగ్గులగునా? రాజులపరాధములు చేయలేరని
గదా శాస్త్రము.

ధన-మీరందఱుసజ్జనులు. అంతకంటెమీరేమియనఁనోపుదురు. భ్రాతృ
వరా! ఇఁకమనమందరము సురక్షితముగాఁ బట్టణమునకుఁ దర
లుదమా.

కీర్తి-మంచిది. ఆనందసానందలారా? ఇఁకమీరుపోయి సుఖముగా జీవింపుఁడు.

ఆనం- } చిత్తము. వనాటులమయిన మాపైదయయుంచుఁడు.
సానం- } (అనిపోవుచున్నారు).

కీర్తి-హితులారా? నేనీయరణ్యమునకు రాకపూర్వము మీరందరు ననుభవించుచుండిన మీమీస్వాస్థ్యములఁదిరిగి మీకందఱకునిచ్చి వేయుచున్నాను.

సూక్ష్మ-మహాభాగ్యము. దానికెప్పుఁడయిన లోపముజరుగునని మేమనుకొంటిమా?

కీర్తి-ప్రభాకరకలహంసులారా? మీస్వాస్థ్యమునంతయుఁదిరిగి మీకిచ్చి వేయుచున్నాను. సుఖముగా మీభార్యలతో మీరనుభవింపుఁడు. ఒండొరులను బాగముకలిగి యుభయవంశములకుఁ గీర్తిప్రతిష్ఠలఁదెండు. కళానిధీ? నీమాటయేమి?

క. సరసగుణాన్వితయగునొక
తరుణీమణిఁ బెండ్లియాడి ♦ తండ్రియిడిన మే
దురధనభాగముఁగొని మన
పురమునవివసించిసౌఖ్య ♦ భోక్తవుగమ్మా.

ప్రభా- } ప్రభువుసెలవిచ్చినట్లుచేయుము.
కల- }

కళా-దేవా! తాముసెలవిచ్చినసంగతి సంతోషమేగాని నాకిదివరకే పెండ్లియయినదే?

కీర్తి-అట్లులా? యెవరితో? ఆమెయెక్కడనున్నది.

ప్రభా- } భ్రాతృవరా! ఆశ్చర్యము. మాకుఁదెలియనేలేదే.
కల- }

కళా-చ. జననముబొందె దైవకృప ♦ సారతమంబగుజ్ఞానవృద్ధిచే
వనవరతానురాగమున ♦ నాభగవంతునిఁగొల్చునాము, మీ

కనులకదృశ్యమై చెలఁగుఁ ♦ గ్రాలెడునుత్తిరమాభిధానతన్
వినుఁడుమదీయమానసిక ♦ వీధులనెప్డురమించుచుండెడిన్.

సూత్ర-ఆహా! యెంతచక్కఁగావర్ణించినాఁడవు. కళానిధీ? జన్మమన్న నీదియేగదా. తపస్సుచేయఁగా నిన్నాళ్ళకు మంచిస్నేహితుఁడవు దొరకితివి.

కీర్తి-వహ్వా? ఎంతబాగుగఁజెప్పితివి. మంచివయిరాగ్యజ్ఞానమును సంపాదించినాఁడవు నీవుకళానిధివేయగుదువు. అట్టులయిన నీకైహికసౌఖ్యములపై వాంఛ లేదుగదా.

కళా-లేదు. ముమ్మాటికిని లేదు. నాసహోదరులిరువురు వారికళత్రములతోఁ సుఖముండినఁజాలు. నాభాగమునంతయు వారిరువురకు సమానముగా నొసఁగుచున్నాను.

కీర్తి-బహుసంతోషము. మనముముఖ్యబంధువులముగనుక నాయొద్దను నీవుండి నాకుజ్ఞానబోధచేయుమని కోరుచున్నాను.

కళా-పరమసంతోషము.

కీర్తి-ప్రభాకరా! ఇఁకమనమందఱము పోవచ్చునా?

ప్రభా-చిత్తము. (అనిసారంగునిపైఁజేయివైచి) సారంగా? నీమూలమునఁగదా నాకిట్టియమితభాగ్య మహావిభవములులభించె. నిన్నేమనికొనియాడెదను?

గీ. ప్రాణగొడ్డంబునుండిన ♦ న్నట్లుకాచి
నాసరోజినితోఁజేర్చి ♦ నవ్యతరసు
ఖాంబుధినిఁదేల్చినాఁడవు ♦ ప్రాణమిత్ర
యెట్లుదీర్చెదనీఋణ ♦ మింకనేను

(అనికౌఁగలించుకొనుచున్నాఁడు).

సారం-స్వామీ! మీకునేనేమియుపకారముచేసితిని. నావిధులయందు జాగ్రతఁగాగృషిచేసితిని పదపడినామూలమున మీరుచాలఁ గష్టపడితిరి. దానికిక్షమింపఁబ్రార్థించెద.

కల-ఈమహాభాగ్యములకన్నింటికి సారంగుఁడే కారకుఁడు. ఆతఁడునన్ను క్షమింపవలసియున్నది.

ప్రభా-సారంగా? నీమాటలునీవినయమును సూచించుచున్నవి.

క. పెద్దవువయసుననీకనా
యొద్దనెనివసింపుము సుర ♦ లున్నవరకుమా
పెద్దలబలెనినుఁజూతుము
ముద్దియయును నేను సౌఖ్య ♦ ములనీ వెసఁగన్.

ఇవిగో నాకునీవిచ్చిన వేయిరూప్యములనుఁదీసుకొమ్ము.

(అనిసంచినిచ్చుచున్నాఁడు).

సారం-(అందుకొని) స్వామీ? ఈధనమునాకుటుంబమునకిచ్చి నేనుమీ యొద్దనేయుందును.

కీర్తి-ప్రభాకరా! ఇంకమనము పురమేగుట కేమియాలస్యము!

(అంతదేవేంద్రుఁడాకాశమునఁ బ్రత్యక్షమగుచున్నాఁడు).

ఇంద్రుఁడు-కీర్తివర్మా! నీవు సుగుణసంపన్నుఁడవు. నీచరిత్రమునకు దేవతలందరుమెచ్చిరి. నీరాజ్యమునుఁజేరి పెద్దకాలము నీవుసుఖంపగలవు. ఇఁకనేమయిననీకువరములుకావలెనా!

కీర్తి-(తనలో) ఓహో నాయందలి యపూర్వకృపచే మహేంద్రుఁడు దర్శనభాగ్యముదయచేసినాఁడు. ఆసహస్రాక్షునిఁజూడ నాకనులుచాలకున్నవి. (ప్రకాశముగా) అయ్యా! దేవేంద్రా! ఇవిగో నాసాష్టాంగములు. మీరుదర్శనమిచ్చుటచే నాభవముపావనమయ్యె. ఇఁకనాకేమికావలెను.

ఉ. కాంచితినాసరోజినినిఁ ♦ గన్నులవిందుగ; నీప్రభాకరుం
గాంచితిమంచియల్లునిగఁ ♦ గాంచితిఁదమ్మునిసద్గుణాఢ్యుగాఁ
గాంచితిరాజ్యవైభవముఁ ♦ గాంచితిఁబూర్వసుఖంబులన్నియుం
గొంచకయేమికోర్కులికఁ ♦ గోరెదమిమ్ములనోసురాధిపా!

అయినవనిట్లు ప్రసాదింపుఁడు. [illegible]

భరతవాక్యము కవిరాజవిరాజితము.

అనయమునీపఱ్త్యాలమానిసహోదరు ♦ లందఱు ప్రేమఁజరింపవలెన్
ధనమదగర్వవిహీనతఁ గాలుచు ♦ ధార్మికులయి ప్రజలుండవలెన్
ఘనతఁగవీంద్రులు గాలవలెన్ ధర ♦ కమ్మనిసస్యములీయవలెన్
బ్రణుతసువృష్టిసకాలమునందుభ ♦ వద్దయభూమి సవింపవలెన్.

ఇం-నీవుకోరినవన్నియు వరములయి ఫలించుగాక. ఇఁక నేను బోవుచున్నాను.

(అనియదృశ్యుఁడగుచున్నాఁడు)-

కీర్తి-అయ్యా! దేవేంద్రా? నమస్కారము ఇఁకను సుముఖుఁడనయి పట్టణమునకుఁబోవుచున్నాను. అందఱునుగూడరండు. సరోజినీకమలినులారా! నావెంటనుండుఁడు.

అందఱు—చిత్తము-

(అందఱు నిష్క్రమించుచున్నారు).

గద్య-ఇది శ్రీమద్రమారమణీరమణచరణారవింద నిరంతరానూనధ్యానపారీణ బంధురాంధ్రకవితాధురీణ పరస్పరానురాగ సూరమాంబా వేంకటామాత్య పూర్వతపఃఫలరూప శౌనకసగోత్రప్రదీప తురగాన్వవాయాంభోధిసుధానిధాన వేంకటాచలాభిధానప్రణీతంబైన సరోజినీనామ నాటకంబునందు సర్వంబును బంచమాంకము

స్వస్తి.